27-2Pg1exHMNWJQE.qxd:27-2Pg1exHMNWJQE.qxd 1/1/02 6:38 AM Page 1

వనితావాణి
గత వారం దర్జాలపై దేవుళ్ళు

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శ్రీకాకుళం fb.com/vaartha

Published from Srikakulam Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,

27-2-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 26 పేజీలు: 16 వెల: 6.50

'గోల్డ్‌కార్డ్' వీసాతో ఎవరికి లాభం?

5లో

సూడాన్‌లో కుప్పకూలిన విమానం: 40 మంది మృతి

# ఉగాదినాడు 'పి4'కు శ్రీకారం



## ● ప్రతి వ్యక్తికి ఇల్లు, మంచినీరు, మరుగుదొడ్లు, సోలార్ పవర్, కరెంటు, గ్యాస్, ఇంటర్నెట్ సౌకర్యం ● 'విద్యామిత్ర' కింద స్కూల్‌కిట్స్ అందిస్తున్నాం ● బిసిలకు స్వర్ణకారుల కార్పొరేషన్ ఏర్పాటు చేశాం ● పోలవరం ఎపి జీవనాడి: సిఎం చంద్రబాబు

**విజయవాడ.ఫిబ్రవరి26,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సామాన్యుల ఆర్థిక స్థితిగతులు వృద్ధి చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు. రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఆర్థిక పరిస్థితుల్లో మెరుగుదలకు క్రియాశీలక కార్యాచరణ చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధికి చేపట్టిన కార్యక్రమాలపై చంద్రబాబు కీలకంగా రూపొందించిన సమాచార పత్రాన్ని సిఎంవో కార్యాలయం విడుదల చేసింది. ప్రతి వ్యక్తికీ ఇల్లు, మంచినీరు, మరుగుదొడ్లు, సోలార్ పవర్, కరెంటు కనెక్షన్, గ్యాస్ , ఇంటర్నెట్ సౌకర్యాలు కల్పిస్తాం. పేదలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఆర్థిక అసమానతలు తగ్గిస్తామని సిఎం చంద్రబాబు తెలిపారు. ఉగాది రోజున పి4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతున్నట్లు వెల్లడించారు. పి4తో సంపద సృష్టిస్తాం. పేదరికం నిర్మూలిస్తాం. సంపద కొందరికే పరిమితం అవడంతో పేదలకు ఇబ్బందులు తప్పడం లేదు. కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తున్న 73 కార్యక్రమాలు రూ. 10 వేల కోట్లతో జరుగుతున్నాయి. డొక్కా సీతమ్మ పేరుతో మధ్యాహ్న భోజనం కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన మంత్రులు పవన్ కళ్యాణ్, లోకేష్‌ను అభినందిస్తున్నాను. సర్వేపల్లి రాధాకృష్ణ పేరుతో విద్యామిత్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టి స్కూల్ కిట్స్ అందిస్తున్నారు. ప్రజలకు, జాతికి సేవ చేసిన వారి పేర్లను పథకాలను పెడుతున్నాం. మెగా టీచర్లు పేరెంట్స్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. ఎన్టీఆర్ వైద్యసేవకు రూ. 1770 కోట్లు కేటాయించాం. ఇంకా ఇవ్వాల్సి ఉంది. డిజిటల్ హెల్త్ కార్డులపై వర్క్‌వుట్ చేస్తున్నాం. ఇందులో మనం దేశంలోనే నెంబర్ వన్‌గా ఉన్నాం.

ఎన్టీఆర్ వైద్యసేవ, సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పేదలకు సాయం చేస్తున్నాం. వైద్య ఖర్చుల విషయంలో మధ్యతరగతి వారు ఇబ్బందులు పడుతున్నారు. కనుక రాష్ట్రంలో ఉండే ప్రతి ఒక్కరికి రూ. 2.5 లక్షల నుంచి రూ.25 లక్షల వరకు ఆరోగ్య బీమా కల్పిస్తాం. ప్రీమియం చెల్లించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. పోలవరం ఎపి జీవనాడి. 2014-19 మధ్య మేము 73 శాతం పోలవరం పనులు పూర్తిచేశాం. 2027 డిసెంబర్ నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. గత ప్రభుత్వం ఐదేళ్లలో సాగునీటి రంగానికి ఒక్క పైసా ఖర్చు చేయలేదు. వెలిగొండ ప్రాజెక్టును జాతికి అంకితం చేశారే కానీ పూర్తి చేయలేదు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, పోలవరం రైట్ మెయిన్ కెనాల్ అనకాపల్లి వరకూ పూర్తి చేసి నీరు అందిస్తాం. వంశధార వరకూ పోలవరానికి అనుసంధానం చేస్తాం. పోలవరం

>>2



మహాశివరాత్రి సందర్భంగా శ్రీకాళహస్తిలో వైభవంగా సాగిన ఊరేగింపు దృశ్యం

## శివాలయాల్లో మార్మోగిన 'హరహర మహాదేవ'

### మహాశివరాత్రి వేడుకలకు పోటెత్తిన భక్తులు

**విజయవాడ,ఫిబ్రవరి26,ప్రభాతవార్తప్రతినిధి :** రాష్ట్రంలో మహాశివరాత్రి సందర్భంగా శైవాలయాలకు భక్తులు పోటెత్తారు. ఆలయాలన్నీ అంగరంగ వైభవంగా, సుందరంగా ముస్తాబయ్యాయి. రకరకాల విద్యుత్తు కాంతుల మధ్య ఆలయాలు అద్భుతంగా తయారయ్యాయి. భక్తుల తాకిడికి రద్దీ పెరిగిపోవడంతో లైన్లలో నిల్చుని ఆది దంపతులను దర్శించుకుంటున్నారు. విజయవాడలో కృష్ణానది వివిధ ఘాట్‌లవద్ద భక్తులు పుణ్య స్నానాలు చేసారు. సమీపంలో ఇంద్రకీలాద్రిపై వేంచేసివున్న శ్రీదుర్గామల్లేశ్వరస్వామి ప్రత్యేక పూజలు అభిషేకాలు చేసారు. తెల్లవారుజాము

>>2



బ్యాలెట్ పత్రాలను పరిశీలిస్తున్న ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్

## 'మహాకుంభ్'కు తెర

### 45 రోజుల పాటు సుదీర్ఘంగా సాగిన అతిపెద్ద మేళా

### 65 కోట్ల మంది భక్తుల పుణ్యస్నానాలు: యుపి సర్కార్

**మహాకుంభ్‌నగర్, ఫిబ్రవరి 26:** అంతర్జాతీయంగా అత్యంతప్రాధాన్యతను సంతరించుకుని దేశవిదేశీ భక్తులు లక్షలాదిగా తరలివచ్చిన మహాకుంభమేళా శివరాత్రి పర్వదినంతో ముగిసింది. 45 రోజులపాటు జరిగిన ఈ మహా ఆధ్యాత్మిక వేడుకకు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ పర్యాటక శాఖ, దేవాదాయ శాఖలు విస్తృత ఏర్పాట్లుచేసాయి. 45 రోజులపాటు జరిగిన ఈ భక్తి వేడుకల్లో గంగా, యమున, సరస్వతి నదులు కలిసిన త్రివేణి సంగమంలో 65 కోట్లమంది భక్తులు పుణ్యస్నానాలు చేసారని యూపి

>>2



బుధవారం మహాకుంభ్ చివరి రోజున త్రివేణి సంగమం వద్ద పోటెత్తిన భక్తులు

## పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు నేడే

### 112 పోలింగ్ స్టేషన్లలోను వెబ్ కాస్టింగ్‌కు ఏర్పాట్లు

### కూటమి, పిడిఎఫ్ అభ్యర్థుల మధ్య గట్టి పోటీ

**విజయవాడ,ఫిబ్రవరి26,ప్రభాతవార్తప్రతినిధి:** ఉమ్మడి ఉత్తరాంధ్ర జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గం, ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం, ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ స్థానాలకు రేపు ఎన్నికలు జరగనున్నాయి. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ నియోజకవర్గంలో పది మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. 123 పోలింగ్ స్టేషన్లలో పోలింగ్ జరగనుంది. 22,493 మంది ఓటర్లు ఉన్నారు. 13,503 మంది పురుషులు, 8,985 మంది మహిళలు ఉన్నారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల పరిధిలో ఎన్నిక జరుగుతోంది. యుటీఎఫ్ నుంచి కోరెడ్ల విజయగౌరి, ఏపీటీఎఫ్ తరపున పాకలపాటి రఘువర్మ, పీఆర్‌టీయూ నుంచి గాదె శ్రీనివాసులనాయుడు పోటీ చేస్తున్నారు. ఇక, ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం నుంచి 34 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. టిడిపి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్, పిడిఎఫ్ అభ్యర్థి డివి రాఘవులు మధ్యనే ప్రధానంగా పోటీ

>>2

## విశాఖ సిపి, ప్రకాశం ఎస్పీపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం

### డిజిపి నివేదిక దాఖలు చేయకపోవడంపై కోర్టు అసహనం

**విజయవాడ,ఫిబ్రవరి26,ప్రభాతవార్తప్రతినిధి:** సామాజిక మాధ్యమాల్లో అభ్యంతరకర పోస్టుల విషయంలో విశాఖపట్నం మద్దిలపాలెం నివాసి బోస రమణ అరెస్టు విషయంలో పోలీసుల వైఖరిని హైకోర్టు తీవ్రంగా తప్పుపట్టింది. రమణ అరెస్టు విషయంలో ప్రకాశం జిల్లా ఎస్పీ, విశాఖ పోలీస్ కమిషనర్ అందజేసిన నివేదికలలో తేడాలుండటంపై ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. కేసు సున్నితత్వం దృష్ట్యా నివేదిక కోరామని తెలిపింది. రాతపూర్వక ఉత్తర్వులిస్తేనే నివేదిక ఇస్తామంటే ఆ మేరకు ఉత్తర్వులు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని హైకోర్టు తెలిపింది. సహాయ ప్రభుత్వ న్యాయవాది అభ్యర్థన మేరకు తదుపరి విచారణను మార్చి 11కు వాయిదా వేసింది. హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ఆర్.రఘునందన్‌రావు, జస్టిస్ కుంచం మహేశ్వర రావుతో కూడిన ధర్మాసనం ఈ మేరకు ఉత్తర్వులు ఇచ్చింది. తన భర్త రమణను పోలీసులు అక్రమంగా నిర్బంధించారంటూ బోస లక్ష్మి హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ వేశారు. ఇటీవల ఈ వ్యాజ్యంపై విచారణ జరిపిన ధర్మాసనం విశాఖ పోలీసు కమిషనర్, ప్రకాశం ఎస్పీలను నివేదిక ఇవ్వాలని ఆదేశించింది.

ఈ వ్యవహారంపై డిజిపి దృష్టిపెట్టాలని హైకోర్టు పేర్కొంది. విశాఖ పోలీసు కమిషనర్, ప్రకాశం ఎస్పీ వేర్వేరుగా నివేదికలు వేశారు. వాస్తవాలను దాచేందుకు పోలీసులు మరిన్ని తప్పులు చేస్తున్నారని వ్యాఖ్యానించింది. రమణ అరెస్ట్

>>2

## శివరాత్రి వేడుకల్లో 9 మంది మృతి

### తూ.గో జిల్లా తాళ్లపూడిలో ఐదుగురు, శ్రీశైలంలో ఇద్దరు, ఏలూరులో ఇద్దరు నీటమునిగి మృతి

**అమరావతి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** శివరాత్రి వేడుకల్లోభాగంగా నదులకు పుణ్యస్నానాల కోసంవెళ్లిన 9మంది ప్రమాద వశాత్తు వేర్వేరు ప్రాంతాల్లో నీట మునిగి మృత్యువాత పడ్డారు. తూర్పుగోదావరి జిల్లా తాళ్లపూడిలో 5గురు, శ్రీశైలంలో ఇద్దరు, ఏలూరులో ఇద్దరు నీటమునిగి మృతి చెందారు.

శివరాత్రి సందర్భంగా పుణ్యస్నానాలు ఆచరించడానికి వెళ్లిన ఐదుగురు యువకులు గోదావరి నదిలో మృత్యువాత పడ్డారు. జిల్లాలోని తాళ్లపూడి మండల కేంద్రంలో జరిగిన ఈ ఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది. అయిదుగురు యువకులు మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులు ఘటనా స్థలికి చేరుకుని విలపించడం స్థానికులకు కంటతడి పెట్టించింది. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. తాళ్లపూడికి చెందిన పదకొండు మంది స్నేహితులు శివరాత్రి సంధర్భంగా ఉదయాన్నే గోదావరి గట్టుకు చేరుకున్నారు. వీరంతా చిన్నతనం నుండి కలిసి తిరిగిన స్నేహితులు. వీరిలో పడాల దేవ దత్త సాయి (18), అనిశెట్టి పవన గణేష్ (19), గర్రె ఆకాష్ (18), తిరుమల శెట్టి శ్రీరామ విజయ పవన్ (20), పడాల దుర్గాప్రసాద్ (19), ప్రమాదవశాత్తు ఇసుకగుంటలో చిక్కుకుని అరుపులు కేకలు వేస్తూ గల్లం

>>2

## దేశ పౌరులందరికీ సార్వత్రిక పింఛన్!

### కొత్త పెన్షన్ స్కీం అమలుకు కేంద్రం కసరత్తు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 26:** దేశంలోని అందరు పౌరులకోసం కేంద్రం కొత్తపింఛన్ పథకం ఒకటి తీసుకువస్తోంది. 60 ఏళ్లపైబడిన వారందరికీ సార్వత్రిక పింఛను అందించే ఉద్దేశ్యంతో సార్వత్రిక పింఛన్ పథకంపై కేంద్రం కసరత్తులుచేస్తోంది. ఎలాంటి సామాజికభద్రత పథకానికి నోచుకోని నిర్మాణరంగ కార్మికులు, గిగ్‌వర్కర్లు వంటి వారికి ప్రయోజనం కల్పించే ఉద్దేశ్యంతో ఆదిశగా అడుగులు వేస్తున్నట్లు కార్మికశాఖ ఈదిశగా కార్యాచరణ ప్రారంభించింది. పదవీ విరమణ అనంతరం పింఛన్ అందించేందుకు ఉద్యోగులకు ఉద్యోగభవిష్యనిధి సంస్థ ఉంది. ఏదైనా కంపెనీలో వ్యక్తిపనిచేస్తే ఆతడి వేతనం నుంచి 12శాతంచొప్పున ఆతడి పిఎఫ్ ఖాతాకుజమ అవుతుంది. పనిచేస్తున్న సంస్థ సైతం అంతేమొత్తంలోజమచేస్తుంది. ఇక్కడ ప్రభుత్వం ఎలాంటిజ మలుచేయడంలేదు. దీనితోపాటుసంఘటిత రంగంలో పనిచేసేవారికోసం అటల్‌పెన్షన్‌యోజన వీధివ్యాపారులకోసం ప్రధానమంత్రి శ్రమ్‌యోగి మాన్‌ధన్‌యోజన, రైతులకోసం కిసాన్‌మాన్‌దన్ యోజన వంటి పథకాలున్నాయి. వీటికి కొంతమొత్తం పౌరులు చెల్లిస్తుండగా ఇంకొంతమొత్తం ప్రభుత్వం చెల్లిస్తోంది. ఈక్రమంలో పౌరులందరికీ ఒకే తరహా పింఛన్ తేవాలని కేంద్రం భావిస్తోంది. పొదుపు, పింఛన్ పథకాలను హేతుబద్ధీకరించి కొత్తపథకానికి శ్రీకారంచుట్టే అవకాశం ఉంది. స్వచ్ఛంద ప్రాతిపదికన ఏ పౌరుడు అయినా వీటిని ఎంచుకోవచ్చని అధికారవర్గాలు చెపుతున్నాయి. ప్రస్తుతానికి కొత్త పింఛన్‌స్కీంగా పిలుస్తున్న ఈకొత్తపథకం స్వచ్ఛంద పింఛన్ పథకం అయిన జాతీయ పింఛన్ పథకాన్ని భర్తీచేయడం కాని విలీనం కాని చేయదని కార్మిక అధికారులు చెపుతున్నారు. ఉద్యోగంచేస్తున్న వారి నుంచి ఉద్యోగంలో లేనివారుకూడా ఈస్కీంలో చేరవచ్చు. స్వయం ఉపాధిలో ఉన్నవారు కూడా దీంట్లోచేరే అవకాశం ఉంది.

ఈపథకానికి సంబంధించి విధివిధానాలపై కసరత్తుప్రారంభం అయింది. త్వరలోనే ప్రజాభిప్రాయసేకరణ ఉంటుందని కార్మికశాఖ ఉన్నతాధికారులు చెపుతున్నారు. కాగా నేషనల్ పెన్షన్‌స్కీం యధాతథంగా కొనసాగుతుందని కూడా భరోసా ఇస్తున్నారు. ప్రస్తుతం అసంఘటిత రంగానికి అనేక పింఛన్ పథకాలు నిర్వహిస్తోంది. వాటిలో పెట్టుబడిదారుడికి 60 ఏళ్లునిండిన తర్వాత నెలకు 1000 నుంచి 1500 రాబడిని అందించే అటల్‌పెన్షన్ యోజన వీధివ్యాపారులు, ఇంటిపనికార్మికులకు ప్రయోజనం ఇచ్చే శ్రమయోగి మాంధన్‌యోజన వంటివిఉన్నాయి. రైతులకోసం ప్రధానమంత్రి కిసాన్‌మాన్‌దన్‌యోజనలో సభ్యుడయితే 60 ఏళ్లునిండిన తర్వాత నెలకు 3వేలు రూపాయలు అందిస్తుంది.

## కెఆర్ఎంబికి అప్పగింతపై విచారణ మార్చి 18కి వాయిదా

**విజయవాడ ఫిబ్రవరి 26 ప్రభాతవార్త ప్రతినిధి:** కృష్ణా నది యాజమాన్య మండలి పరిధిని నిర్దేశిస్తూ కేంద్రం ఇచ్చిన గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం శ్రీశైలం నాగార్జునసాగర్ నిర్వహణము మండలికి అప్పగించాలని ఎపి ప్రభుత్వం వేసిన రిట్ పిటిషన్‌పై తదుపరి విచారణను సుప్రీంకోర్టు మార్చి 18వ తేదీకి వాయిదా వేసింది. తమ పిటిషన్‌పై తుది నిర్ణయం వెలవరించేంత వరకు తెలంగాణ ఇచ్చిన జీవో 34ను సస్పెండ్ చేయా లన్న ఎపి విజ్ఞప్తిపై ధర్మాసనం తెలంగాణ ప్రభుత్వ అభిప్రాయం కోరింది. తదుపరి విచారణలోపు దానిపై స్టేట్‌మెంట్ దాఖలు చేయాలని ఆదేశించింది. కృష్ణా నదిపై ఉన్న ఉమ్మడి జలాశయాలు శ్రీశైలం నాగార్జునసాగర్ పులిచింతలతో పాటు వాటి అవుట్‌లెట్లను కెఆర్ఎంబి పరిధిలోకి చేర్చి కృష్ణా ట్రైబ్యునల్-1 అవార్డు ప్రకారం నిర్వహించేలా ఆదేశించాలని ఎపి న్యాయవాది ధర్మాసనానికి విన్నవించారు. అవసరమైతే పోలీసు భద్రత మధ్య ఈ ప్రాజెక్టులను నిర్వహించేలా ఉత్తర్వులివ్వాలని కోరారు. ఈ ప్రాజెక్టులపై ఉన్న విద్యుత్తు ప్రాజెక్టులు పూర్తిస్థాయి ఉత్పత్తి సామర్థ్యంతో పనిచేసేలా నీటిని విడుదల చేయాలని ఆదేశిస్తూ తెలంగాణ విద్యుత్‌శాఖ 2021 జూన్ 28న ఇచ్చిన జీవో 34ను సస్పెండ్ చేయాలని కోరారు. విద్యుదుత్పత్తికి వంద శాతం నీటిని ఉపయోగిస్తే విలువైన జలవనరులు వృథాగా సముద్రంలో కలుస్తాయని పేర్కొన్నారు. దీనిపై తెలంగాణ తరపు న్యాయవాది అభ్యంతరం తెలిపారు. తాము కృష్ణా ట్రైబ్యునల్ -1 తీర్పు ప్రకారమే వెళుతు న్నందున ఆ నీటిని పూర్తిగా వాడుకుంటామన్న వాదనల్లో వాస్తవం లేదని ధర్మాసనం దృష్టికి తెచ్చారు.

ఈ సమయంలో ధర్మాసనం, ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని సెక్షన్ 84,85,85(8)తో పాటు ఇతర విషయాలపైనా పలు అంశాలను వివరంగా తెలపాలని ఆదేశించింది.. ఎపి తరపు న్యాయవాది స్పందిస్తూ ప్రస్తుతం విభజన చట్టంలోని సెక్షన్ 87'1) ప్రకారం ఇంకా కేడబ్ల్యూడీటీ -1 తీర్పే అమల్లో ఉన్నందున శ్రీశైలం నాగార్జునసాగర్ ప్రాజెక్టులను కెఆర్ఎంబీ పరిధిలోకి చేర్చేలా ఆదేశించాలనికోరారు. ఏ నిబంధనల ప్రకారం ఆంధ్రప్రదేశ్ దీన్ని కోరుకుంటోందని న్యాయమూర్తి జస్టిస్ ఏఎస్ ఓక ప్రశ్నించారు. విభజన చట్టంలోని సెక్షన్ 87(1) అని ఏపీ న్యాయవాది జైదీప్‌గుప్త చెప్పగా ఆ అంశాన్ని ఇంకా లోతుగా విచారించాల్సి ఉన్నందున ఇప్పుడే ఉత్తర్వులివ్వలేమని పేర్కొన్నారు. అయితే తెలంగాణ ప్రభుత్వ ఉత్తర్వు 34ను సస్పెండ్ చేయాలన్న ఏపీ వాదనలను పరిగణనలోకి తీసుకొని ఆ జీవో అహేతుకంగా ఉన్నట్లు జస్టిస్ ఒక వ్యాఖ్యానించారు. జస్టిస్ అభయ్ ఎస్.ఓక, జస్టిస్ ఉజ్జల్‌భూయాన్‌లతో కూడిన ధర్మాసనం ముందు జరిగిన వాదనల్లో ఏపీ తరపున సీనియర్ న్యాయవాది జైదీప్‌గుప్త, తెలంగాణ తరపున సీఎస్ వైద్యనాథన్‌లు వాదనలు వినిపించారు.

## పోసాని అరెస్టు

### హైదరాబాద్‌లో అదుపులోకి తీసుకొని ఎపికి తరలింపు



**విజయవాడ ఫిబ్రవరి 26 ప్రభాతవార్త ప్రతినిధి:** సినీ నటుడు పోసాని కృష్ణ మురళిని ఏపీ పోలీసులు అరెస్ట్ చేశారు. హైదరాబాద్‌లోని రాయదుర్గం మైహోం భుజా అపార్ట్‌మెంట్స్‌లో ఉంటున్న ఆయన్ను రాయచోటి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు రాయదుర్గం పోలీసులకు వారు సమాచారం ఇచ్చారు. డిప్యూటీ సిఎం పవన్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలపై ఆయనపై నమోదైనట్లు తెలుస్తోంది. చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ.. పోసానిపై ఎపి వ్యాప్తంగా పలుకేసులు నమోదైన విషయం తెలిసిందే. పోసానిపై 111, 196,353,299, 366(3)(4),341,61(2) బీఎన్ఎస్ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఈ

>>2

## వల్లభనేనిపై మరో ఫిర్యాదు



**విజయవాడ,ఫిబ్రవరి26,ప్రభాతవార్తప్రతినిధి:** గన్నవరం పోలీస్ స్టేషన్‌లో మాజీ ఎమ్మెల్యే వంశీ అతని అనుచరులపై గత రాత్రి పోలీసులకు మరో ఫిర్యాదు అందినట్లు విశ్వసనీయ సమాచారం. కోనాయి చెరువు పైలట్ ప్రాజెక్టుకు అదనంగా మరో రిజర్వాయర్ పేరుతో మాజీ ఎమ్మెల్యే వంశీ అతని అనుచరులు సాధారణ ఎన్నికలకు ఆరు నెలల ముందు మట్టి తవ్వకాలు చేపట్టారు. తొండం గట్టు చెరువులో యథేచ్ఛగా మట్టి తవ్వకాలు చేపట్టి కోట్లు సంపాదించారని మర్లపాలెంకు చెందిన మురళీ అనే రైతు స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఫిర్యాదును పోలీసులు ధ్రువీకరించలేదు. గన్నవరం మండలం కేసరపల్లిలో జరిగిన సిఎం చంద్రబాబు ప్రమాణ స్వీకార మహోత్సవానికి జిల్లా మైనింగ్ అధికారి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు క్వారీ అనుమతితో అన్నే హరికృష్ణ మట్టి తవ్వకాలు చేపట్టారు. ఆ సమయంలో అక్కడికి చేరుకున్న అంపాపురానికి చెందిన కడియాల సతీష్, సీతారామపురానికి చెందిన లింగమనేని కిశోర్‌ల లారీల్లోనూ అన్నే హరికృష్ణ మట్టిని నింపారు. వంశీ ప్రోత్బలంతోనే కడియాల సతీష్, లింగమనేని కిశోర్‌లకు మైనింగ్ జిల్లా అధికారి ప్రతాప్ రెడ్డి తనను మోసగించి బిల్లులు చేశారని హరికృష్ణ ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేశారు.

27-2pg2exHMNWJQE.qxd:27-2pg2exHMNWJQE.qxd 1/1/02 6:30 AM Page 1




మహాశివరాత్రి సందర్భంగా కాశీ విశ్వనాధుని ఆలయం విద్యుత్ దీపాలతో అలంకరించిన దృశ్యం

# 'మహాకుంభ్'కు తెర

>> సర్కారు ప్రకటించింది. ప్రపంచం నలుమూలలనుంచి ప్రయాగరాజ్‌కు రావడం విశేషం. గంగామాతకు ప్రత్యేక పూజలు చేసారు.రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిదులు సినీప్రముఖులు, దిగ్గజ పారిశ్రామికవేత్తలు మొత్తం అందరూ త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు చేసారు. కుంభమేళాతో 2.5 లక్షలకోట్ల ఆదాయవనరులు వస్తుందని యూపి ప్రభుత్వంగతంలోనే ప్రకటించింది. బుధవారం మహాశివరాత్రి సందర్భంగా భక్తులు పుణ్యస్నానాలకు పోటెత్తారు. హర్‌హర్‌మహదేవ్ మంత్రోచ్ఛారణలతో త్రివేణి సంగమంలో పవిత్రస్నానాలు ఆచరించారు. తెల్లవారుజామున రెండుగంటలకే మహాశివరాత్రిరోజున 12 లక్షల మందికిపైగా పుణ్యస్నానాలు చేసారు. ఒక్కరోజే 90 లక్షలమందివరకూ వచ్చినట్లు ప్రభుత్వం ప్రకటించింది. మహకుంభమేళా ముగింపురోజున భారత వైమానిక దళం మహాకుంభమేళా ప్రాంతంలో అద్భుత వైమానిక ప్రదర్శనను నిర్వహించింది. మాఘపౌర్ణమి సందర్భంగా గతనెల 13న మహాకుంభమేళా ప్రారంభం అయింది. ఫిబ్రవరి 26న మహాశివరాత్రితో ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం ముగిసింది. ప్రయాగరాజ్‌తోపాటు బాలరాముని ఆలయం నిర్మించిన అయోధ్య, యూపిలోని హరహరమహాదేవుని దివ్యరూపం ఉన్న వారణాసి దేవాలయాలకు భక్తులు పోటెత్తారు. హనుమాన్ గర్హిని కూడా సందర్శించి హనుమంతుడికి భక్తకోటి ప్రత్యేక పూజలుచేసారు. చివరిరోజు కావడంతో భక్తుల రద్దీ అధికంగా ఉంటుందని భావించిన యూపి పసర్కారు ప్రత్యేక ఏర్పాట్లుచేసింది. మహాకుంభ్‌నగర్ మొత్తం నోవెహికల్‌జోన్‌గా ప్రకటించింది. కుంభమేళాలో పౌష్‌పూర్ణిమ జనవరి 13, మకర సంక్రాంతి జనవరి 14, మౌని అమావాస్య జనవరి 29, వసంతపంచమి ఫిబ్రవరి 3, మాఘపూర్ణిమ ఈనెల 12, మహాశివరాత్రి ఈనెల 26వ తేదీలను ముఖ్యమైన పవిత్ర తేదీలుగా భావించారు. శివరాత్రికిముందురోజు 1.33కోట్లమంది పుణ్యస్నానాలుచేసారని యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం ప్రకటించింది. అలాగే కుంభమేళా ముగియడంతో భక్తులు క్షేమంగా తమ గమ్యస్థానాలకు వెళ్లేందుకు గాను ప్రయాగరాజ్‌నుంచి దేశవ్యాప్తంగా 350కిపైగా రైళ్లను నడుపుతున్నట్లు రైల్వేశాఖప్రకటించింది.

# ఉగాదినాడు 'పి4'కు శ్రీకారం

>> -బనకచర్ల అనుసంధానంతో సీమలో కరువు అనే మాట వినబడదు. నీటి భద్రత లభిస్తుంది. ఇందుకోసం రూ. 80 వేల కోట్లు వ్యయమవుతుంది. కేంద్ర సాయంతో అవసరమైతే ప్రైవేటు భాగస్వామ్యంతో ముందుకెళతాం. గత ఐదేళ్లలో రైతులు ధాన్యం ఇస్తే డబ్బులు ఇవ్వలేదు. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక 24 గంటల్లోనే రైతులకు రూ. 7,522 కోట్లు చెల్లించి, 32 లక్షల టన్నుల ధాన్యం సేకరించాం. ఆక్వా రైతులను ఆదుకుంటాం. మైక్రో ఇరిగేషన్ ఇచ్చి రైతులకు చేయూత అందిస్తాం. ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహిస్తున్నాం. రైతుల పండించే పంటకు గిట్టుబాటు ధరలు అందిస్తున్నాం. సీమలో టమాటా రైతును ఆదుకుంటాం. 3 నెలల్లో రోడ్లు వేశాం. మార్చి లోగా రాష్ట్రంలో గుంతలు లేని రోడ్లు వేస్తాం. జాతీయ రహదారుల కింద రూ. 55 వేల కోట్లు , రైల్వేల కోసం రూ.75 వేల కోట్లు ఖర్చు పెడుతున్నారు. విజయవాడ , విశాఖ మెట్రో డిపిఆర్‌లు తయారయ్యాయి. ఈ రెండూ పూర్తిచేస్తాం. చెప్పిన మాట ప్రకారం కరెంటు చార్జీలు పెంచలేదు. గత ప్రభుత్వంలో 8 సార్లు కరెంటు చార్జీలు పెంచారు. ఒక్క పవర్ సెక్టార్‌లోనే రూ. లక్షా 10 వేల అప్పులు చేశారు. ఒక ప్రణాళిక లేకుండా ఇష్టానుసారంగా చేశారు. క్లీన్, గ్రీన్ ఎనర్జీగా హబ్‌గా ఎపిని తయారుచేస్తాం. పిఎం సూర్యఘర్ ద్వారా ప్రతి ఇంటిపై సోలార్ ప్లానల్స్ అమర్చుతున్నాం. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 20 లక్షల ఉద్యోగాల భర్తీకి కట్టుబడి ఉన్నాం. ఇప్పటికే రూ. 6 లక్షల 50 వేల కోట్ల ఎంవోయూలు చేశాం. దీని ద్వారా 5 లక్షల ఉద్యోగాలు వస్తాయి. ఎన్టీపీసీ, జెన్ కో ఆధ్వర్యంలో రూ. 2లక్షల కోట్ల గ్రీన్ ఎనర్జీ ప్లాంట్ ను ప్రధాని ప్రారంభించారు. రామాయపట్నంలో రూ. 95 వేల కోట్ల వ్యయంతో బిపిసిఎల్ రిఫైనరీ పెడుతున్నారు. నక్కపల్లిలో ఫార్మా, కృష్ణపట్నం, ఓర్వకల్లు, కొప్పర్తి, కడపలో 4 ఇండస్ట్రియల్ పార్క్ మంజూరయ్యాయి. ఎనర్జీ సెక్టార్ లో రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులతో 7 లక్షల 50 వేలమంది ఉద్యోగాలు కల్పిస్తాం. ప్రభుత్వ ఉద్యోగాలు ఎప్పటికప్పుడు భర్తీ చేస్తాం. విశాఖలో గూగుల్ రాబోతోంది. టిసిఎస్ ద్వారా 10 వేల ఉద్యోగాలు వస్తాయి. నిరుద్యోగ యువతకు రూ. 3 వేల భృతి ఇస్తాం. మానవ వనరుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నాం. ఫీజు రియింబర్స్ మెంట్ కింద రూ.788 కోట్లు చెల్లించాం. గంజాయి, డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపుతున్నాం. రాష్ట్రంలో గంజాయి అనే మాట వినడానికి వీల్లేదు. ఆడబిడ్డల జోలికొస్తే అదే వారికి చివరి రోజవుతుంది. సోషల్ మీడియాలో ఇష్టానుసారంగా పోస్టులు పెడితే చూస్తూ ఊరుకోం. ఎక్కడ తప్పు జరిగినా చూస్తూ ఊరుకోం. లా అండ్ ఆర్డర్ కాపాడతాం. ల్యాండ్ రికార్డ్స్ ప్రక్షాళన చేస్తాం. ఇప్పటికే ఇసుక ఉచితంగా ఇస్తున్నాం. క్యూ ఆర్ కోడ్ పెట్టాం. ఎన్ని అడ్డంకులు ఉన్నా రాష్ట్రాన్ని స్వర్ణాంధ్ర దిశగా నడిపుతాం. ఇటీవల బిసిలకు స్వర్ణ కారుల కార్పొరేషన్ ఏర్పాటు చేశాం. రూ. 896 కోట్లు నిధులు విడుదల చేశాం.. మత్స్యకారులను దెబ్బతీసే 217 జీవోను రద్దు చేశాం. జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి కుళాయి ద్వారా మంచి నీరు ఇవ్వాలని, అమృత్ పథకం ద్వారా పట్టణాల్లో ప్రతి ఇంటికి నీరు ఇవ్వాలని ప్రధాని ఆలోచించారు. ఇందుకోసం కేంద్రం నిధులిస్తే వాటినీ ఖర్చు చేయలేదు. జల్ జీవన్ కోసం రూ. 80 వేల కోట్లు కావాల్సి ఉంటే...గత ప్రభుత్వం కేవలం రూ. 20 వేల కోట్లు అడిగింది. ప్రజలు, ప్రభుత్వం, ప్రైవేటు భాగస్వామ్యంతో రాష్ట్ర సుస్థిరాభివృద్ధి సాధ్యం. దేశంలో తలసరి ఆదాయంలో హైదరాబాద్ నెంబర్ వన్‌గా ఉంది. గత ఐదేళ్లలో ఆర్థిక విధ్వంసం గత ఐదేళ్లలో రాష్ట్రాన్ని నాశనం చేశారు. ప్రజలు భరించలేకపోయారు. ఉద్యోగాలు లేవు. ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైంది. అమరావతిని స్మశానం చేశామని ఆనందపడ్డారు. పోలవరం నిర్వీర్యం చేసి డయాఫ్రం వాల్‌ను గోదావరిలో కలిపేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రశ్నార్థకం చేశారు. రైల్వే జోన్ కోసం కనీసం స్థలం కూడా ఇవ్వలేదు. నేను గర్వంగా చెబుతున్నా...8 నెలల్లో అసాధ్యం అనుకున్న ఈ నాలుగు పనులనూ సాధ్యం చేశాము. ఇందుకు ప్రధాని మోడీ సహకారం మరువలేనిది. ప్రధాని మోడీ నాయకత్వంలో ప్రపంచంలోనే 5వ ఆర్థిక వ్యవస్థగా దేశాన్ని తయారుచేశారు. 2028–2029 నాటికి మూడో ఆర్థిక వ్యవస్థగా తయారవుతుంది. 2047 నాటికి మన దేశం ఒకటీ లేదా రెండో స్థానానికి చేరుతుంది. ఈ ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత జీరో పావర్టీ. పేదరికం లేని సమాజమే మా లక్ష్యమని అని సిఎం చంద్రబాబు తెలిపారు.


బుధవారం రాష్ట్రపతి ముర్ము మధ్యప్రదేశ్‌లోని చతర్‌పూర్‌లో సామూహిక వివాహ కార్యక్రమంలో పాల్గొన్న దృశ్యం

# అసిస్టెంట్ కమిషనర్, ముగ్గురు డిసిటిఓలు సస్పెండ్
## త్వరలో మరికొందరిపై వేటు!

**హిందూపురం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ పన్నుల శాఖ హిందూపురం ప్రాంత కార్యాలయంలో పనిచేస్తున్న అసిస్టెంట్ కమిషనర్, ముగ్గురు డిసిటివోలు భారీ అవినీతికి పాల్పడినట్లు ఉన్నతాధికారుల విచారణలో నిగ్గు తేలడంతో వారిని సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి. సస్పెండ్ అయిన వారిలో సహాయ కమిషనర్ కృష్ణవేణి, డీసీటీవోలు ఇంతియాజ్, రాజశేఖర్ రెడ్డి, మధుసూదన్‌లు ఉన్నారు. సిటిఓ స్థాయి అధికారిసహా నలుగురు డిసిటివోలు సస్పెండ్ కావడం రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖలో సంచలనం కలిగిస్తోంది. ఆ శాఖలో ఇదే తొలిసారి అని ఉద్యోగులు పేర్కొంటున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. స్థానిక ధనల రోడ్‌లో ఉన్న రాష్ట్ర పన్నుల శాఖ కార్యాలయంలో అసిస్టెంట్ కమిషనర్(సి.టి.ఓ)గా కొన్ని నెలల కిందట కృష్ణవేణి బదిలీపై వచ్చారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోనే అత్యధిక సంఖ్యలో స్టీల్ ఫ్యాక్టరీలు, ఇతర పరిశ్రమలు హిందూపురం సమీపంలోని తూముకుంట పారిశ్రామిక వాడలోఉన్నాయి. రాయలసీమలో పన్నులద్వారా ప్రభుత్వానికి అత్యధికంగా ఆదాయం వస్తున్నహిందూపురం శాఖ కార్యాలయాన్ని చెప్పవచ్చు. ఇదిలా ఉండగా స్థానిక కార్యాలయంలో ఉద్యోగులు రెండు వర్గాలుగా విడిపోవడం, వారి మధ్య అవినీతి సొమ్ము పంపకాల్లో తీవ్ర భేదాభిప్రాయాలు వచ్చి ఒకరిపై ఒకరు అమరావతిలో సంబంధిత ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసుకున్నట్టు తెలిసింది. దీంతో తిరుపతి నుంచి సంబంధిత శాఖ కమిషనర్ నేతృతంలో ప్రత్యేక విచారణ బృందం ఈనెల 17న ఇక్కడికి వచ్చింది. విచారణ అంశాన్ని కూడా గోప్యంగా ఉంచడం జరిగింది. జీఎస్టీ పన్ను చెల్లింపుదారుల నుంచి పన్ను ఎగ్గొట్టేందుకు సహకరించడం, కర్ణాటక నుంచి స్టీల్ ఫ్యాక్టరీలకు రవాణా ముడి సరుకులు పై ఎలాంటి పనులు లేకుండా జీరో టాక్స్ తో అక్రమరవాణాకు ప్రోత్సహించడం జరిగింది. దీనికి ప్రతిఫలంగా పన్ను ఎగవేతదారుల నుంచి లక్షలాది రూపాయల సొమ్మును అక్రమంగా అర్జించినట్టు విచారణలో నిగ్గు తేలింది.స్థానిక కార్యాలయంలో విచారణ నిర్వహించిన అధికారుల బృందం పన్ను ఎగవేత దారుల వద్దకు కూడా వెళ్లి వివరాలు సేకరించడం జరిగింది. మొత్తం వివరాలను రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కు నివేదిక సమర్పించడంతో భారీ అవినీతిని సీరియస్ గా పరిగణిస్తూ సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేశారు.

# శివాలయాల్లో మార్మోగిన 'హరహర మహదేవ'

>> నుండే ప్రత్యేక అభిషేకాలు, పూజలు.. మారు మోగిన శివనామస్మరణతో శైవ క్షేత్రాలన్నీ సరికొత్త ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. పరమశివుడికి అత్యంత ప్రీతికరమైన శివరాత్రి వేడుకలను భక్తులు పెద్ద ఎత్తున వైభవంగా నిర్వహించుకున్నారు. భక్తకోటి మనసారా ఆరాధించే పరమ పవిత్రమైన పుణ్య దినం మైన బుధవారం శివరాత్రి రోజు తెల్లవారుజాము నుండే భక్తులు పుణ్యస్నానాల కోసం కృష్ణానది పరివాహక ప్రాంతాలకు పెద్ద ఎత్తున చేరుకున్నారు.

ఎన్టీఆర్ జిల్లాలోని ప్రసిద్ధ కూడలి సంగేశ్వరస్వామి ఆలయంలోను, కాసరబాదా, పొక్కునూరు. కొడవటికల్లు, చెవిటికల్లు, ముక్త్యాల ముక్తేశ్వరస్వామి, కోటి లింగాల క్షేత్రాల్లో భక్తజనం పోటెత్తారు. ముక్త్యాలలో ఉత్తరవాహినిగా ప్రవహిస్తున్న కృష్ణానదిలో భక్తులు పుణ్యస్నానాలు చేసారు.కంచికచర్ల శివసాయిక్షేత్రం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా తెల్లవారుజాము నుంచే భక్తులు పుణ్యస్నానాలతో నగరంలోని ఘాట్లన్నీ కిటకిటలాడాయి. ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం ఐతవరంలో ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ నివాసంలో శివరాత్రి వేడుకలు ఘనంగా చేశారు. శివయ్యకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. సత్యసాయి జిల్లా లేపాక్షిలోని వీరభద్ర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవ వేడుకలు వైభవంగా ప్రారంభమయ్యాయి. వేదమంత్రాలతో పార్వతీ పరమేశ్వరులకు కళ్యాణ మహోత్సవం చేశారు. వైఎస్సార్ జిల్లా జమ్మలమడుగు మండలంలోని ప్రముఖ శైవ క్షేత్రమైన కన్యతీర్థానికి భక్తులు పోటెత్తారు. బాలత్రిపుర సుందరి దేవి సమేత సుందరేశ్వర స్వామి దర్శనం కోసం భక్తులు బారులు తీరారు.

కడప జిల్లా పులివెందుల నియోజకవర్గం వేంపల్లిలో పాపాగ్ని నది తీరం పక్కనే వెలిసిన శ్రీ దుర్గా గవి మల్లేశ్వర స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. పరమశివుడు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనం ఇస్తున్నారు. స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు తెల్లవారుజాము నుంచి క్యూ లైన్ లలో వేచి ఉన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని శివాలయాల్లో బుధవారం వేకువ జాము నుండే మహ రుద్రాభిషేకాలు, కుంబాభిషేకాలతో పాటు ప్రత్యేక అర్చనలు నిర్వహించారు.

శ్రీశైలం ఆలయానికి చాలా మంది భక్తులు నల్లమల అడవుల్లో నుంచి కాలి నడకన వస్తున్నారు. వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక సౌకర్యాలు కల్పించారు. అయితే ప్రభుత్వం భక్తుల సౌకర్యార్థం.. ఈ ఏడాది లడ్డూ ప్రసాదం, చిన్న పిల్లలకు పాలు అల్పాహారం, మంచినీరు ఉచితంగా పంపిణీ చేస్తోంది. ఇక ఉదయం భక్తుల పూజా కార్యక్రమాలనంతరం సాయంత్రం 5:30 గం.లకు ప్రభోత్సవం, రాత్రి 7గంటలకు నందివాహన సేవ, రాత్రి 10 గం.లకు లింగోద్భవకాల మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అర్ధరాత్రి పాగాలంకరణ, శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల కళ్యాణోత్సవం జరగనుంది. వివిధ రకాల పూలు, విద్యుద్దీపాల అలంకరణతో ప్రధాన ఆలయం దేదీప్యమానంగా వెలుగుతోంది. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని సాయంత్రం 5:30 గంటలకు ప్రభోత్సవం, రాత్రి 7గంటలకు నందివాహన సేవ, రాత్రి 10 గంటలకు లింగోద్భవకాల మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అర్ధరాత్రి వేళ పాగాలంకరణ, స్వామిఅమ్మవార్లకు కల్యాణమహోత్సవం నిర్వహిస్తారు.

మహాశివరాత్రి సందర్భంగా పల్నాడు జిల్లా నరసరావుపేట మండలంలోని ప్రముఖ శైవక్షేత్రం కోటప్పకొండ త్రికోటేశ్వరస్వామి తిరునాళ్ల బుధవారం కనులపండువగా జరుగుతున్నాయి. దేశ నలుమూలల నుంచి పది లక్షల మందికి పైగా భక్తులు తరలివస్తున్నట్లు అధికారులు తెలిపారు. తిరునాళ్లకు రాష్ట్ర పండుగ హోదా కల్పించిన నేపథ్యంలో ప్రభుత్వం తరపున స్వామికి ప్రభుత్వం పట్టువస్త్రాలను సమర్పిస్తారు.

నరసరావుపేట, చిలకలూరిపేట, వినుకొండ నుంచి ఆర్టీసీ 550 ప్రత్యేక బస్సులను నడపుతోంది. బుధవారం తెల్లవారుజాము 2గంటలకు బిందె తీర్థంతో స్వామికి విశేష అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామి దర్శనానికి భక్తులకు అనుమతిచ్చారు. 19 భారీ విద్యుత్ ప్రభలు తిరునాళ్లలో కాంతులీననున్నాయి. దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన పెదకాకాని మల్లేశ్వరస్వామి దేవస్థానంలో తెల్లవారుజామున 3 గంటల నుంచే దర్శనానికి భక్తులు తరలివచ్చారు. ఉదయం 8 గంటలకు నుంచి అభిషేకాలు నిలిపి వేసి,దర్శనాలు కొనసాగించారు. పంచారామక్షేత్రమైన అమరావతి అమరేశ్వరాలయంలో భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. వంశధార నదీతీరాన వెలిసిన శ్రీముఖలింగం క్షేత్రంలో శివరాత్రి వేడుకకు భారీ భక్తజనం తరలి వచ్చారు. శివుడు ముఖాకృతి రూపంలో భక్తులకు దర్శనమిస్తున్న ఏకైక ఆలయం శ్రీముఖలింగమని చెబుతారు. ఇది శ్రీకాకుళానికి 50 కి.మీ దూరంలో జలుమూరు మండలంలో వెలసింది. కాశీలో లింగం, గంగలో స్నానం, శ్రీశైలంలోశిఖరం, శ్రీముఖలింగంలో ముఖదర్శనం చేస్తే మోక్షం సిద్ధిస్తుందని భక్తులనమ్మకం. రాజమహేంద్రవరంలో భక్తులు శివరాత్రిసందర్భంగా గోదావరిలో పుణ్యస్నానాలు చేసారు.పితురుల తర్పణాలు విడిచారు.అనంతరం నదీ తీరంలోని శివాలయాల్లో పూజలు చేసారు.ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలం తాడువాయి గ్రామంలో కొలువైన స్వయంభు శ్రీ భద్రకాళి సమేత వీరేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులు పోటెత్తారు. వరాహ లక్ష్మీ నృసింహస్వామి వారి దేవస్థానం సింహాచలం స్వామివారి ఉపాలయం శివరాత్రి మహోత్సవం సందర్భంగా శ్రీ త్రిపురాంతక స్వామి ఆలయంలో మరియు కాశి విశ్వేశ్వర స్వామి ఆలయంలో విశేష పూజలు అభిషేకాలు ఘనంగా నిర్వహించారు.నెల్లూరు జిల్లాలో శైవ క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. నగరంలో ప్రసిద్ధి చెందిన మూలాపేట మూలస్థానేశ్వర స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు.

# పోసాని అరెస్టు

>> అరెస్టుకు సంబందించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఆయనను ఏపీకి తీసుకుని వస్తున్నారు.పోసాని ఇంట్లో మఫ్టీలో ఉండగా పోలీసులు ఆకస్మికంగా ఇంట్లో ప్రవేశించి,అరెస్ట్ నోటీసులు ఇచ్చి అదుపులోకి తీసుకున్నట్లు చెబుతున్నారు. గత ప్రభుత్వ హయంలో పోసాని ఏపీ చలనచిత్ర,నాటక,బుల్లి తెర అభివృద్ధి సంస్థ ఛైర్మన్ వ్యవహరించారు.విపక్షాలపైన కీలకం ఇప్పటి సిఎం, డిప్యూటీ సిఎంలపై అసాధారణ బాష.పదజాలంతో ఆరోపణ చేసారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఇకపై తాను రాజకీయ విమర్శలు చేయనని ప్రకటించారు.ఈ నేపథ్యంలో ఆయనను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# హైకోర్టు తీవ్ర ఆగ్రహం

>> విషయంలో డిజిపి నివేదిక దాఖలు చేయకపోవడంపై తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. డిజిపి పదవిపై ఉన్న గౌరవంతో తమ ముందు హాజరుకావాలని ఆదేశించకుండా నియంత్రించుకుంటున్నామని వ్యాఖ్యానించింది. రమణను పోదిలి పోలీసులు విశాఖలోని ఇంటివద్ద అరెస్ట్ చేశారని విశాఖ పోలీసు కమిషనర్ నివేదిక ఇచ్చారని, ఇంక రమణకు నోటీసులు ఇవ్వడానికి ఇంటికెళితే రమణ బంధువులు విధులకు ఆటంకం కలిగించి గొడవ చేశారని దీంతో విశాఖలోని ఎంవీపీ పోలీసు స్టేషన్‌కు తరలించి అక్కడ అరెస్ట్ చేసినట్లు ప్రకాశం ఎస్పీ నివేదిక ఇచ్చినట్లు ధర్మాసనం గుర్తు చేసింది. భిన్న వివరాలు పేర్కొనడంపై అసంతృప్తి వ్యక్తం చేసింది. తన భర్త రమణను పోలీసులు అక్రమంగా నిర్బంధించారంటూ బోస లక్ష్మి హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ వేశారు. ఇటీవల ఈ వ్యాజ్యంపై విచారణ జరిపిన ధర్మాసనం విశాఖ పోలీసు కమిషనర్, ప్రకాశం ఎస్పీలను నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. ఈ వ్యవహారంపై డీజీపీ దృష్టిపెట్టాలని హైకోర్టు పేర్కొంది. విశాఖ పోలీసు కమిషనర్, ప్రకాశం ఎస్పీ వేర్వేరుగా నివేదికలు వేశారు.

# రాష్ట్రానికి ప్రత్యేక మూలధన సాయం రూ.397 కోట్లు

**విజయవాడ,ఫిబ్రవరి 26,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రత్యేక మూలధన సాయం క్రింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి రూ.397 కోటుల కేటాయించేందుకు కేంద్రం సంసిద్ధత వ్యక్తం చేసింది. ఈ పథకం క్రింద అన్ని రాష్ట్రాలకు కలిపి రూ.2,530 కోట్లను ఇస్తామని కేంద్రం ప్రకటించింది. ఇందులో తొలి విడతగా రూ.615 కోట్లను మధ్యప్రదేశ్, గోవా, అస్సాం, కేరళ, హిమాచలప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు కలిపి కేంద్రం కేటాయించింది. వాటిలో రూ.397 కోట్లు (64.55%) ఒక్క ఆంధ్ర ప్రదేశ్‌కే కేటాయిస్తామని కేంద్రం తెలిపింది. ఈ మొత్తాన్ని ఆయా శాఖల అవసరాలకు తగ్గట్టు నిర్మాణాలను చేపట్టేందుకు ఉపయోగించుకోవచ్చు. రెవిన్యూ శాఖ తరపున శిధిలావస్థకు చేరిన తహసీల్దార్ కార్యాలయ భవనాలు,సర్వే శిక్షణ అకాడమీ భవనాల నిర్మాణాలు చేపట్టేందుకు వీలుంది.

# శివరాత్రి వేడుకల్లో 9 మంది మృతి


శ్రీశైలంలో నీటముగిని మరణించి తండ్రికొడుకులు

>> తయ్యారు. దీంతో మిగిలిన వాళ్లు భయంతో గోదావరి గట్టుకు వచ్చి గ్రామస్తులకు సమాచారం చెప్పారు. హుటాహుటిన పోలీస్ అధికారులు, రెవెన్యూ సిబ్బంది, అగ్నిప్రమాదళం సిబ్బంది ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలు సంఘటన ప్రాంతానికి చేరుకుని గోదావరిలో గాలింపు చర్యలు చేపట్టారు. సుమారు ఏడు గంటలు గాలింపు చర్యలు తర్వాత మధ్యాహ్నం 12 గంటల30 నిముషాలుకు దత్త సాయి, గణేష్, ఆకాష్, విజయ పవన్, దుర్గా ప్రసాద్ మృతదేహాలను వెతికి బయటకు తీశారు. జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, కొవ్వూరు ఆర్డీవో సుస్మిత, నియోజకవర్గం శాసన సభ్యుడు ముప్పిడి వెంకటేశ్వరరావు, ఇన్ చార్జి తహశీల్దార్ భారతి ప్రమాదం జరిగిన గోదావరి గట్టు దగ్గరకు చేరుకుని కారణాలు అడిగి తెలుసుకుని గాలింపు చర్యలు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ ప్రమాదం చాలా దురదృష్టకరమైన సంఘటన అన్నారు. యువకులు గోదావరిలోకి స్నానాలు దిగిన ప్రదేశం స్నాన ఘాట్ కాదన్నారు. నిర్దేశించిన ఘాట్లో పుణ్యస్నానాలు చేయాలని కోరారు. దీనిపై ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మృతులకు సంతాపం తెలిపి ప్రభుత్వం సాయం అందిస్తామని తెలిపారు. ఏలూరు నగరంలో మహాశివరాత్రి పండుగ రోజు మరో విషాదం చోటుచేసుకుంది. ఇద్దరు యువకులు తమ్మిలేరులో గల్లంతు అయ్యారు. పెదవేగి మండలం నడిపల్లి గ్రామ శివారులోని మునిపల్లి వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది. వట్లూరు గ్రామానికి చెందిన జుజ్జువరపు వెంకటేశ్వరరావు జుజ్జువరపు కోటేశ్వరరావులు చెరువులో స్నానానికి దిగి ఒకరు కాపాడబోయి మరొకరు ఊబిలో ఇరుక్కుని మృతి చెందారు. ఏలూరు డిఎస్పి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో రెస్క్యూ టీం ఫైర్ సిబ్బంది మూడో పట్టణ పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. శ్రీశైలం పుణ్యక్షేత్రంలో ఆకాశగంగలో స్నానానికి వెళ్లిన తండ్రి కుమారుడు నీటమునిగి మృతి చెందారు.

## వారం - వర్జ్యం

తేది : 27-02-2025, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
పుష్యమాసం, ఉత్తరాయణం,
హేమంత ఋతువు, కృష్ణపక్షం,
చతుర్దశి ఉ.8.55
ధనిష్ఠ మ.3.43
వర్జ్యం రా.10.18-11.46
దు.ఉ.10.31-11.18,
2) మ.3.13-4.00
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం:** మంచితనంతో అందర్నీ ఆకట్టుకొని ముందుకు సాగుతారు.వస్తు, వస్త్రాలాభాలు పొందుతారు.

**వృషభం:**బంధువులతో ఏర్పడిన తగాదాలు పరిష్కరించుకొంటారు. దైవదర్శనాలు చేసుకొంటారు.

**మిథునం:** ప్రయాణాలలో తొందర పాటు వద్దు. ఖర్చులు పెరిగి చికాకులు పెడతాయి.జాగ్రత్త అవసరం.

**కర్కాటకం :** కుటుంబంలో తగాదాలు ఏర్పడిన పరిష్కరించు కొంటారు. ఆరోగ్యంపట్ల మెలకువ అవసరం.

**సింహం:** పనులలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. రుణబాధలు ఎక్కువై అయిన నిదానంగా తీరుస్తారు.

**కన్య :** ముఖ్యమైన కార్యక్రమాలలో ఆటంకాలు ఎదురైన పట్టుదలతో ముందుకు సాగుతారు.

**తుల :**వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు. కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**వృశ్చికం:** జీవిత భాగస్వామి సలహాలతో ముందుకు సాగుతారు. తీర్థయాత్రలు చేస్తారు.

**ధనుస్సు:** ఆర్థిక వ్యవహారాలు లాభసాటిగా సాగుతాయి. రుణాలు తీరి ఊరట చెందుతారు.

**మకరం:** కొత్తమిత్రులు పరిచయమై నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**కుంభం:** పనులు సకాలంలో పూర్తి చేస్తారు. దూరప్రాంతాల నుండి ఆహ్వానాలు ఆశ్చర్య పరుస్తుంది.

**మీనం:** మిత్రులతో ఏర్పడిన విరోధాలు తీరి ఊరట చెందుతారు. వస్తు సేకరణ.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు నేడే

>> ఉంటుంది. మొత్తం 3,14,984 ఓట్లు ఉంటే.. 1,83,347 మంది పురుషులు, 1,31,618 మంది మహిళలు ఉన్నారు. 19 మంది ట్రాన్స్ జండర్స్ కూడా ఉన్నారు. మొత్తం 456 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మరోవైపు.. ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గంలో 30 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. టిడిపి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్, పిడిఎఫ్ అభ్యర్థి కేఎస్ లక్ష్మణరావు మధ్య ప్రధానంగా పోటీ ఉంటుంది. మొత్తం 3,46,529 ఓట్లు ఉన్నాయి. మొత్తం 416 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.

**ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అధికారులు చర్యలు**

కృష్ణా, గుంటూరు గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో సిట్టింగ్, పిడిఎఫ్ అభ్యర్థి కె.ఎస్.లక్ష్మణరావు బలమైన ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ఆయనపై టిడిపి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ పోటీ చేస్తున్నారు. ఇదేవిధంగా గోదావరి జిల్లాల్లో కూటమి అభ్యర్థి పి.రాజశేఖర్‌పై పిడిఎఫ్ అభ్యర్థి వీర రాఘవులు తలపడుతున్నారు. ఉత్తరాంధ్ర టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పరిస్థితి విభిన్నంగా ఉంది. ఈ ప్రాంతంలో త్రిముఖ పోరు నెలకొంది. పిడిఎఫ్, పిఆర్‌టియు, ఎపిటిఎఫ్ అభ్యర్థులు పోటీపడుతున్నారు. కూటమి ఎపిటిఎఫ్ అభ్యర్థి రఘువర్మకు మద్దతు నివ్వగా, పిడిఎఫ్ అభ్యర్థిగా విజయగౌరీ పోటీపడుతున్నారు. రఘువర్మ, విజయగౌరీల మధ్య బలమైన పోటీ నెలకొన్నట్లు విశ్లేషకులు పేర్కొంటున్నారు. అధికారంలో ఉన్నా, కూటమి బలపరిచినప్పటికీ పాలక అభ్యర్థులకు ఈ ఎన్నికల్లో విజయావకాశాలు తక్కువేనని భావిస్తున్నారు.

గ్రాడ్యుయేట్ ఓటర్లు పిడిఎఫ్ అభ్యర్థులు ప్రజలకోసం పనిచేస్తారని గ్రాడ్యుయేట్ ఓటర్లు బలంగా విశ్వసిస్తుండటం, వారిపై ఆరోపణలు లేకపోవడం. ఇతర పార్టీలతో పోలిస్తే.. వామపక్షాలు బలపరిచిన పిడిఎఫ్ అభ్యర్థులకు క్షేత్రస్థాయిలో మంచి రికార్డు ఉంది. మరోవైపు గ్రాడ్యుయేట్ ఓటర్లు అభ్యర్థులకు ఉన్న ఇమేజ్‌ను విశ్వసిస్తారు తప్పితే.. అధికారం, డబ్బు బలానికి ప్రభావితమయ్యే అవకాశాలు తక్కువ. టిడిపి బలపరిచిన అభ్యర్థుల ప్రచారాన్ని గమనిస్తే.. రౌడీ షీటర్స్,. అవినీతి పరులు, ధనవంతులు. ఓటర్లు వారిని విశ్వసించే అవకాశం లేదు.ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొన్ని నెలలే అయినప్పటికీ.. ఇసుక, మట్టి, లిక్కర్ వ్యాపారాలు, అవినీతి బాగోతాలతో ఎమ్మెల్యేలపై ప్రజల్లో తీవ్ర అయిష్టత, వ్యతిరేకత నెలకొన్నాయి. లా అండ్ ఆర్డర్ వైఫల్యం, లాబీయింగ్‌లతో కూటమి ప్రభుత్వం అప్రతిష్టను మూటగట్టుకుంది.

**జనసేన, టిడిపిల మధ్య పెరిగిన గ్యాప్**

జనసేన, టిడిపిల మధ్య పెరిగిన అనిశ్చితి కీలకంగా మారనుంది. కొన్ని ప్రాంతాల్లో జనసేన కార్యకర్తలు టిడిపి అభ్యర్థుల తరపున ప్రచారం చేసేందుకు అయిష్టత కనబరుస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వ గెలుపు కోసం కలిసికట్టుగా పనిచేయడం చూశాం. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితి మారింది. టిడిపి ఎమ్మెల్యేలు, నేతలు తమ పట్ల వివక్ష చూపుతున్నారని జనసేన కార్యకర్తలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. టిడిపి ఎమ్మెల్యేలు తమను మోసం చేశారని భావిస్తున్నారని విశ్లేషకులు పేర్కొంటున్నారు. దీంతో టిడిపి అభ్యర్థులకు మద్దతు ప్రకటించేందుకు అయిష్టత చూపుతున్నారు.

**పిడిఎఫ్‌కి వైఎస్‌ఆర్ పార్టీ మద్దతు**

వైఎస్‌ఆర్ పార్టీ ఓటింగ్ కూడా కీలకంగా మారనుంది. ప్రస్తుతం పార్టీ బలహీనంగా మారినప్పటికీ, అభ్యర్థులు పోటీలో లేకపోయినప్పటికీ వారి ఓటింగ్ వారికే ఉంది. వైఎస్‌ఆర్ పార్టీ పరోక్షంగా పిడిఎఫ్ అభ్యర్థులకు మద్దతు ఇస్తున్నప్పటికీ.. క్షేత్రస్థాయిలో పిడిఎఫ్ అభ్యర్థులకు ప్రత్యక్షంగా పనిచేస్తోంది.ఇక గురువారం ఎన్నికల నేపథ్యం అన్ని చోట్ల గట్టి భద్రతను ఏర్పాటు చేసారు.కృష్ణాగుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఎన్నికల పోలింగ్‌ను ప్రశాంత, స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలను తావులేకుండా, పారదర్శకంగా విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.

# వర్క్ ఫ్రమ్ హోంపై సర్వే
## ఎపి ప్రభుత్వం కీలక నిర్ణయం

**విజయవాడ ఫిబ్రవరి 26 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వర్క్ ఫ్రమ్ హోంపై మరో కీలక నిర్ణయం తీసుకుంది. వర్క్ ఫ్రమ్ హోం( ఇంటి నుంచే విధి నిర్వాహణ)పైన కూడా సర్వే నిర్వహించాలనే నిర్ణయానికి వచ్చింది. వర్క్ ఫ్రమ్ హోమ్‌కు సంబంధించి ప్రభుత్వం సర్వే నిర్వహించనుంది. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులతో ఈ సర్వే నిర్వహించనున్నారు.ప్రతి ఇంట్లో 18 నుంచి 50 ఏళ్లలోపు ఉన్నవారి వివరాలను ఈ సర్వే ద్వారా సేకరిస్తారు. రాష్ట్రవ్యాప్తంగా టెక్నికల్ స్కిల్ విద్యార్హతలు ప్రస్తుతం చేస్తున్న పనికి సంబంధించి వివరాలు సేకరిస్తారు. మార్చి 10వ వరకు సర్వే నిర్వహించనుంది ఏపీ ప్రభుత్వం అయితే వర్క్ ఫ్రమ్ హోమ్ కల్చర్ మరింత అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించింది. ప్రస్తుం చేస్తున్న వర్క్‌తోపాటు మెరుగైన అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది. సర్వే తర్వాత వర్క్ ఫ్రమ్ హోమ్‌కు ఎక్కువ మంది ఆసక్తి చూపితే ప్రత్యేక సెంటర్లను కూడా ఏర్పాటు దిశగా ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. బ్రాండ్ బ్యాండ్ కనెక్టవిటీ స్పీడ్ ఇంటర్‌నెట్ తగిన వసతి కల్పనపై ప్రభుతవం దృష్టి పెట్టనుంది. కాగా ప్రపంచాన్ని కుదిపేసిన కరోనా మహమ్మారి తర్వాత దిగ్గజ కంపెనీలు సైతం వర్క్ ఫ్రమ్ హోమ్ మెడ్‌లోకి వెళ్లాయి. ఇప్పటికే పలు కంపెనీల్లో ఇది కొనసాగుతున్నాయి. అయితే ఉద్యోగ కల్పనపై దృష్టిసారించిన ఏపీలోని కూటమి ప్రభుత్వం ఇప్పటికే రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా పలు సంస్థలను ఆహ్వానించింది. ఇదే సమయంలో వర్క్ ఫ్రమ్ హోమ్‌కు మొగ్గుచూపే వారికి సైతం ప్రత్యేక ఉపాధి కల్పనపై ఫోకస్ పెట్టినట్టుగా తెలుస్తోంది. అందులో భాగంగానే వర్క్ ఫ్రమ్ హోమ్‌పై సర్వేకు సిద్ధమవుతోంది.

27-02Pg3exHMNWJQE.qxd:27-02Pg3exHMNWJQE.qxd 1/1/02 5:47 AM Page 1





## వసతి గృహాల్లో విద్యార్థులతో పని చేయిస్తే కఠిన చర్యలు

### రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు

**విజయవాడ,ఫిబ్రవరి26,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో వసతి గృహంలో ఉండి విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులుతో సిబ్బంది ఏ రకమైన పనులు చేయించినా వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ సంబంధిత అధికారులు కు ఆదేశాలు జారీ చేశారు. ఇటీవల కాలంలో గురుకులాల్లో, బీసీ,సాంఘిక సంక్షేమ శాఖ, మోడల్ స్కూల్స్ మొదలగు వసతి గృహాల్లో విద్యార్థులుతో సిబ్బంది చేయాల్సిన వంటపనులు,వసతి గృహ పరిశుభ్రత పనులు, టాయిలెట్స్ క్లీనింగ్, నీళ్ళు సేకరణ మొదలగు కార్యక్రమాలకు విద్యార్థుల్ని ఉపయోగించడం బాలల హక్కుల కమిషన్ దృష్టికి వచ్చిందని , ఈ నేపథ్యంలో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా తక్షణమే ఆదేశాలు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. నిరుపేద ,బడుగు బలహనవర్గాలకు చెందిన విద్యార్థులు మాత్రమే వసతి గృహంలో ఉంది విద్యను అభ్యశిస్తారని,వారిని చదువుకు దూరం చేసి సిబ్బంది వివిధ రకాలుగా విద్యార్థులచే అన్ని రకాలుగా చేయకూడని పనులు చేయించడం వలన వసతి గృహంలో కి పిల్లల్ని చదివించేందుకు తల్లిదండ్రులు,కుటుంబ సభ్యులు ముందుకు రారని ,ఇప్పటికే రాష్ట్రంలో చాలావరకు వసతి గృహాల్లు మూతపడ్డాయి అని వసతి గృహాలపై సమాజానికి ఒక నమ్మకం కుదిరెలగా సిబ్బంది అంకిత భావంతో పనిచేయాలని అప్పారావు తెలిపారు. మరికొద్ది రోజుల్లో ఇంటర్ మరియు పదవ తరగతి ముఖ్యమైన తుది పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో వారిపై ప్రత్యేకంగా ఆరోగ్యం, ఆహారం మరియు చదువు విషయాల్లో దృష్టి సారించాలని సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. వారిపై ఏటువంటి శారీరక మరియు మానసిక ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు కు సిద్ధం చేయాలని సూచించారు. సిబ్బంది కొరత మరియు వసతి గృహాలు మరమ్మతులు,నూతన గదులు నిర్మాణం మరియు నిధులు మంజూరు గురుంచి ప్రభుత్వం ,సంబంధిత ఉన్నత అధికారులు దృష్టికి తీసుకొని వెళ్తామని చెప్పారు.

## వర్క్ ఫ్రమ్ హోంపై సర్వేకు ప్రభుత్వం నిర్ణయం

**విజయవాడ ఫిబ్రవరి 26 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వర్క్ ఫ్రమ్ హోంపై మరో కీలక నిర్ణయం తీసుకుంది. వర్క్ ఫ్రమ్ హోం( ఇంటి నుంచే విధి నిర్వాహణ)పైన కూడా సర్వే నిర్వహించాలనే నిర్ణయానికి వచ్చింది. వర్క్ ఫ్రమ్ హోమ్‌కు సంబంధించి ప్రభుత్వం సర్వే నిర్వహించనుంది. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులతో ఈ సర్వే నిర్వహించనున్నారు.ప్రతి ఇంట్లో 18 నుంచి 50 ఏళ్లలోపు ఉన్నవారి వివరాలను ఈ సర్వే ద్వారా సేకరిస్తారు. రాష్ట్రవ్యాప్తంగా టెక్నీకల్ స్కిల్ విద్యార్హతలు ప్రస్తుతం చేస్తున్న పనికి సంబంధించి వివరాలు సేకరిస్తారు. మార్చి 10వ వరకు సర్వే నిర్వహించనుంది ఏపీ ప్రభుత్వం అయితే వర్క్ ఫ్రమ్ హోమ్ కల్చర్ మరింత అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించింది. ప్రస్తుం చేస్తున్న వర్క్‌తో పాటు మెరుగైన అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది. సర్వే తర్వాత వర్క్ ఫ్రమ్ హోమ్‌కు ఎక్కువ మంది ఆసక్తి చూపితే ప్రత్యేక సెంటర్లను కూడా ఏర్పాటు దిశగా ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. బ్రాండ్ బ్యాండ్ కనెక్టవిటీ స్పీడ్ ఇంటర్‌నెట్ తగిన వసతి కల్పనపై ప్రభుతవం దృష్టి పెట్టనుంది. కాగా ప్రపంచాన్ని కుదిపేసిన కరోనా మహమ్మారి తర్వాత దిగ్గజ కంపెనీలు సైతం వర్క్ ఫ్రమ్ హోమ్ మెడ్‌లోకి వెళ్లియి. ఇప్పటికే పలు కంపెనీల్లో ఇది కొనసాగుతున్నాయి. ఇంకా కొన్ని సంస్థల్లో వారానికి ఒకటి రెండు సార్లు వర్క్‌ప్లేస్‌కు వస్తే సరిపోతుంది. మిగతా రోజుల్లో ఇంటి నుంచే పనిచేసుకునే వెసులుబాటు కూడా కల్పించాయి. అయితే ఉద్యోగ కల్పనపై దృష్టిసారించిన ఏపీలోని కూటమి ప్రభుత్వం ఇప్పటికే రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాల్సింది దిగా పలు సంస్థలను ఆహ్వానించింది. ఇదే సమయంలో వర్క్ ఫ్రమ్ హోమ్‌కు మొగు చూపే వారికి సైతం ప్రత్యేక ఉపాధి కల్పనపై ఫోకస్ పెట్టినట్టుగా తెలుస్తోంది.

## ఎస్వీప్రాణదానట్రస్ట్‌కు రూ.81లక్షలు విరాళం

**తిరుమల,ఫిబ్రవరి 26ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి నిర్వహిస్తున్న ట్రస్ట్‌లు,పథకాలలో ఎస్వీప్రాణ దానట్రస్ట్‌కు దాత విరాళాలందించారు. ఎస్వీ ప్రాణదానట్రస్ట్‌కు బుధవారం సాయంత్రం చెన్నైకి చెందని యాక్సిస్ హెల్త్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ 70లక్షలు రూపాయలు, వరప్యూచర్స్ ఎల్ఎల్పీ సంస్థ 11లక్షలు రూపాయలు విరళాల డిడిలను టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి అందజేశారు. దాతలను ఈ సందర్భంగా ఆయన అభినందించారు.

# ఓంకార నాదంతో ప్రతిధ్వనించిన దక్షిణకైలాసం

**(శ్రీకాళహస్తి - ప్రభాతవార్త)** మోక్ష ప్రదాత..మూగజీవాలకు ముక్తి అనుగ్రహించిన పరమేశ్వరుడు, స్వయంభువు శ్రీకాళహస్తీశ్వరుడు కొలువుదీరిన దక్షిణకైలాసం హార హార మహాదేవ.. శంభోశంకర.కైలాసనాధా కరుణించవయ్యా, నీ దర్శన భాగ్యంతో మము పునీతులు చేసి మోక్ష ప్రాప్తి కల్పించవయ్యా అంటూ భక్తుల శివనామస్మరణలతో మారుమ్రోగింది. ఓవైపు భక్తజనాల శివనామస్మరణలు, మరోవైపు శివయ్య పరమ భక్తులు ఓంకార శంఖారావనాదాలు, ఇంకోవైపు డమరుక నాధాలుతో దక్షిణకైలాసం శివోహం అంటూ భక్తిపారవశ్యంతో పులకించింది. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని కైలాసగిరి పంక్తుల్లో కొండాకోనల్లో వెలసిన శివాలయాలు భక్తజన సంద్రంలా మారి ఆధ్యాత్మిక శోభతో అలరించాయి. స్వయంభువు యుగయుగాల నుంచి శ్రీకాళహస్తి కొలువుదీరి భక్తజన కొంగుబంగారంగా భాసిల్లుతూ భక్తిభావంతో మారేడుదళం సమర్పించినా మోక్షమిస్తూ తన ర్ర్యశోకితే చాలు మోక్షాన్ని అనుగ్రహిస్తాను అన్నట్లు శ్రీకాళహస్తిలో పాదం మోపితే చాలు మోక్షాన్ని అనుగ్రహిస్తున్న పరమేశ్వరుని కృపాకటాక్షాలు అందుకోవడానికి భక్తజనం తెల్లవారుజామునుంచే శివయ్య జాగారానికి బారులుతీరారు. చంటిబిడ్డలు, వయోవృద్ధులు, ముసలిముతక, తెల్లవారుజాము నుంచే శివశివా అంటూ ఆయా ప్రాంతాల్లో ఉన్న శివాలయాలకు తరలివెళ్లారు. మహిళలు ఉపవాసదీక్షలతో మొక్కులుకట్టి సంతానంకోసం ముతైదు తనంకోసం దేవేరి జ్ఞానాంబకు ముడుపులు కట్టారు. శ్రీకాళహస్తీశ్వరాలయం మహాశివరాత్రి పర్వన సందర్భంగా పుష్పాలంకరణలు విద్యుత్ దీపాల అలంకరణలతో శోభాయమానంగా కనువిందుచేసింది. అటు సుగంధం వెదజల్లే పుష్పాలు, మరోవైపు పచ్చటి అరటిమామిడితోరణాలతో శోభితం మారగా విద్యుత్ దీప కాంతులతో ధగధగా మెరిసింది. అంతేకాక స్వర్ణశోభిత ఆలయంకు పచ్చటితోరణం తోడై భక్తులకు మనో వికాసం కలిగించింది. చూడడానికి కళ్లు చాలవన్నట్లు భక్తులు ఆధ్యాత్మిక ఆనందంతో సంబరపడ్డారు. కాగా వాయులింగేశ్వరుని దర్శనానికి సుదూర ప్రాంతాలనుంచి మరియు స్థానిక చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు తెల్లవారుజామునుంచే ఆలయానికి తరలివచ్చారు. ఉదయం రెండుగంటలకు ఇఓ టి.బాపిరెడ్డి గోపూజలను జరిపి భక్తులకు సర్వదర్శనానికి అనుమతించడంతో ఆయా క్యూలైన్లలో రద్దీలేకుండా వచ్చిన జనం వచ్చినట్లే సుదర్శనం చేసుకుని వెళ్లిపోయారు. గతంలోలా ఎక్కడా రద్దీ లేకుండా సాఫీగా దర్శనం సాగింది. ఉదయం 12గంటల వరకు క్యూలైన్లలో భక్తులుతో ఉండగా సాయంత్రానికి క్యూలైన్లు భక్తుల రద్దీతో నిండిపోయింది. సుమారు లక్ష మందిశివయ్యను దర్శించుకున్నట్లు అంచనా. ఈసారి కూటమి పాలకులు శివాలయాల్లో దర్శనాలకు అత్యధిక ప్రాధాన్యత కల్పించారు. ఒక నెలలో మూడు సార్లు మంత్రులు జిల్లా అధికారులకు సమీక్షించారు. శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి అయితే నెలరోజుల పాటు శివరాత్రిపైనే దృష్టి సారించారు. అధికారులు శివయ్య దర్శనానికి భక్తజనాలు అధికంగా తరలివస్తారని, గతంలోలా పొరపాట్లుకు తావులేకుండా నాలుగు రకాల దర్శనాలు ఏర్పాటుచేసి వచ్చిన వారికి వచ్చినట్లు సుదర్శనం కల్పించారు. పోలీసులు జిల్లా ఎస్పి హర్షవర్ధనరాజు పర్యవేక్షణలో బందోబస్తు ఏర్పాటు చేసి భక్తులకు చేశారు. పోలీసు సహాయక బృందాలు సమన్వయంతో భక్తులకు సేవలందించారు. ఎ ఎస్పి రవిమనోహరాచారి ప్రత్యేకంగా పర్య వేక్షించగా డిఎస్పి నరసింహామూర్తి గురుదక్షిణా మూర్తి ఆలయం వద్దనే తిష్టవేసి పర్యవేక్షించారు ,సిఐ డి.గోపి పర్యవేక్షణలో స్థానిక సిఐలు, ఎస్ఐలు, పోలీసులు అడిషనల్ ఎస్పి భక్త జనాలకు ఇబ్బందులు రాకుండా బందోబస్తు నిర్వహించారు.



క్యూలైన్లలో శివయ్య దర్శనం కోసం నిరీక్షిస్తున్న భక్తజనం

# నిర్లక్ష్యమే తిరుపతిలో తొక్కిసలాటకు కారణం!

### - టిటిడి, పోలీసు అధికారుల నామమాత్రపు చర్యలు
### - విచారణ కమిషన్ జస్టిస్ సత్యనారాయణమూర్తికి బాధితుల మొర

**తిరుపతి,ఫిబ్రవరి 26ప్రభాతవార్తప్రతినిధి:** మోక్ష మార్గం వైకుంతద్వారదర్శనాలకు తిరుమలకు రమ్మని పిలిచి,తిరుపతిలో ఆఫ్‌లైన్‌లో టోకెన్లు జారీకి ముందు తగిన జాగ్రత్తలు, ఏర్పాట్లు, సౌకర్యాలు కల్పించలేకపోవడమే తొక్కిసలాటకు కారణమని పలువురు బాధితులు విచారణ కమిషన్ విశ్రాంత న్యాయమూర్తి జస్టీస్ సత్య నారాయణమూర్తికి వివరించారు. ఆరోజు టిటిడి, పోలీసు అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఈ ఘటన జరిగిందని, ఆరుగురు మృతి చెందారని బాధిత కుటుంబాలకు చెందిన ప్రత్యక్షసాక్షులు కమిషన్‌కు వివరించారు.

ఈ కేసులో కీలక విషయాలు వెలుగులోకి తీసుకురావడానికి, బాధ్యులైన వారిపై చర్యలకు విశ్రాంత న్యాయ మూర్తి జస్టీస్ సత్యనారాయణమూర్తిని ప్రభుత్వం నియమించింది. ఆయన నేతృత్వంలో వైకుంత ద్వార దర్శనాలకు ముందే తొక్కిసలాట జరగడం, ఆరుగురు ప్రాణాలు కోల్పోవడం, 50మందివరకు తీవ్ర క్షతగాత్రులవడం విదితమే. ఇప్పటికే తొలివిడత విచారణ పూర్తిచేసిన న్యాయమూర్తి ప్రస్తుతం వర్చువల్‌గా బాధిత కుటుంబాల్లో ప్రత్యక్షసాక్షులుగా ఉన్నవారిని పలకరించి వారినుండి కీలక విషయాలు సేకరిస్తున్నారు. విజయవాడనుండి బాధితులను వర్చువల్‌గా జడ్జి విచారణ చేయడంతో బాధితులు దీనివెనుక అధికారుల నిర్లక్ష్యమే కారణమని తేల్చారు. అక్కడ పోలీసులు సరిగా పట్టించుకుని భద్రత కల్పించలేకపోవడంతో విశాఖకు చెందిన శాంతి మృతి చెందిందని వెంకటేశ్ కమిషన్ దృష్టికి తీసుకువెళ్ళారు. పాలకొల్లుకు చెందిన ధనకుమార్ అనే ప్రత్యక్షసాక్షి తిరుపతి ఘటనపై కొన్ని విషయాలు వెల్లడించారు. పూర్తిగా పోలీసులు, విజిలెన్స్ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా తొక్కిసలాట, ఆరుగురు ప్రాణీలు తీసిందనేది బాధితుల ఆరోపణలు. జనవరి 10నుండి మొదలైన వైకుంతద్వార దర్శనాలకు జనవరి 8నే తిరుపతికి భక్తులు రమ్మని పిలవడం, భారీగా వచ్చిన భక్తులకు భద్రత కల్పించలేకపోవడం ఏమిటనే అంశంపై కమిషన్ నివేదిక ఇవ్వనుంది. ఈ నివేదిక ఆధారంగా కొందరు సిఐలు, ఎస్ఐలపై చర్యలు తీసుకునే అవకాశం ఉందనేది సంచలనంగా మారింది. బైరాగిపట్టెడ పద్మావతి ఉద్యానవనంలో, విష్ణునివాసంలో గత జనవరి 8వతేదీ రాత్రి తమిళనాడు, కర్నాటక, కేరళ తెలుగురాష్ట్రాల నుండి వచ్చిన భక్తులకు సదుపాయాలు కల్పించలేకపోగా వారిని కట్టడిచేయడంలో విఫలం అయ్యారనే కోణంలో జడ్జి విచారణ చేసి పలు కీలక విషయాలు రాబట్టారు. ఆ రోజు విధుల్లో ఉన్న పోలీసులు, విజిలెన్స్, బందోబస్తుల్లో నిమగ్నమైన వారికి నోటీసులు జారీచేసే అవకాశం కూడా ఉందనేది తెలుస్తోంది.

భక్తుల భద్రతలో, రద్దీని నియంత్రించడంలో టిటిడి అధికారులు, బందోబస్తుకు వచ్చిన పోలీసులు, రెవెన్యూ విభాగం కూడా పూర్తిగా విఫలమైందనేది ప్రధాన ఆరోపణ, ఈ కారణంతోనే 50మందివరకు భక్తులు తీవ్రంగా గాయపడటం, ఆరుగురు ప్రాణాలు కోల్పోవడం జరిగిందనేది సిఎం చంద్రబాబుకు, డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్‌కు బాధితుల వాదన వినిపించారు.

## భవిష్యత్ సవాళ్లను ఎదుర్కొనేలా విద్యార్థులను సిద్ధం చేయాలి

### - పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయ్ రామరాజు

**విజయవాడ, ఫిబ్రవరి26, ప్రభాతవార్తప్రతినిధి:** భవిష్యత్తు సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనేలా విద్యార్థులను సిద్ధం చేయడం మన బాధ్యత అని పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ విజయ్ రామరాజు. అన్నారు. పాఠశాల విద్యా శాఖ, ప్రభుత్వ పరీక్షల విభాగం సహకారంతో పరఖ్ () ఆధ్వర్యంలో హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులు (హెచ్‌పీఎస్), ప్రామాణిక ప్రశ్నాపత్రాల నమూనాలు సిద్ధం చేయడానికి విజయవాడలో వర్క్ షాప్ ప్రారంభించారు. ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ డా. కె.వి. శ్రీనివాసులు రెడ్డి అధ్యక్షతన పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ విజయ్ రామరాజు , ముఖ్య అతిథిగా, సమగ్ర శిక్ష రాష్ట్ర పథక సంచాలకులు బి. శ్రీనివాసరావు, విశిష్ఠ అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్‌విజయ్ రామరాజు వి మాట్లాడుతూ ప్రపంచం వేగంగా మారిపోతున్న నేపథ్యంలో విద్యా విధానాలు కూడా నవీకరించాల్సిన అవసరం ఉందని, ప్రశ్నాపత్రాలు విద్యార్థుల్లో విశ్లేషణాత్మక ఆలోచన, సమస్యల పరిష్కార నైపుణ్యాలను పెంపొందించేలా ఉండాలని పేర్కొన్నారు. అనంతరం సమగ్ర శిక్షా రాష్ట్ర పథక సంచాలకులు బి. శ్రీనివాసరావు, మాట్లాడుతూ, నూతన విద్య విధానం) లక్ష్యాలకు అనుగుణంగా విద్యా వ్యవస్థలో కీలకమైన సంస్కరణ హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డుల అమలు అని అన్నారు.

ఉపాధ్యాయులే విద్యా మార్పునకు కీలకమైన శక్తి. వారి చొరవ, అంకితభావమే విద్యా పరంగా గణనీయమైన అభివృద్ధికి దారితీస్తుందన్నారు. కార్యక్రమంలో ఎస్సీ ఈఆర్టీ డైరెక్టర్ ఎం.వి.కృష్ణారెడ్డి, ఫరఖ్ ఎస్సీ ఈఆర్టీ ప్రతినిధులు, ప్రభుత్వ పరీక్షల విభాగం సిబ్బంది, విద్యావేత్తలు, ఉపాధ్యా యులు, విద్యాశాఖ అధికారులు, ఆన్ లైన్ ద్వారా ఎన్‌సీఈఆర్టీ లో పరఖ్ సీఈవో డాక్టర్ ఇంద్రాణి భాదురి పాల్గొన్నారు.

## సీమాంధ్ర మీదుగా వేసవి ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే,ఫిబ్రవరి 26,ప్రభాతవార్త** రానున్న వేసవి సీజన్‌లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రైల్వే శాఖ సీమాంధ్ర మీదుగా భువనేశ్వర్-యశ్వంత్‌పూర్‌ల మధ్య వేసవి ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. భువనేశ్వర్ నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 02811ఏసీ వేసవి ప్రత్యేక రైలు మార్చి 1,8,15,22,29,ఏప్రిల్ 5,12,19వ తేదీల్లో ప్రతి శనివారాల్లో సాయంత్రం 7-15గంటలకు భువనేశ్వర్ నుంచి బయలుదేరి,ఖుర్ధారోడ్ 7-45/50,బరంపురం రాత్రి 9-05/10,పలస 10-33/35,శ్రీకాకుళం 11-28/30,విజయనగరం అర్ధరాత్రి 12-30/40,కొత్త వలస 1-05/07,దువ్వాడ 1-53/55,సామర్లకోట తెల్లవారుజామున 3-35/37, రాజమండ్రి 5-03/05,విజయవాడ ఉదయం 7-25/35,గుంటూరు 8-35/40,నరసరావుపేట 9-20/21,మార్కాపురం 11-20/21, గిద్దలూరు మధ్యాహ్నం 12-20/21,నంద్యాల 2-00/05,డోన్ 3-30/32,ధర్మవరం 8-55/9-00,(శ్రీ సత్యసాయి ప్రవాంతి నిలయం పుట్టపర్తి) 9-40/42,యశ్వంతపూర్‌కు అర్థరాత్రి 12-15గంటలకు చేరుకుంటుంది.

# మార్చి 19న భక్తకన్నప్ప విడుదల :మంచు విష్ణు

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరునికి మూఢ భక్తితో తన కన్నులను సమర్పించిన తిన్నడు భక్త కన్నప్ప సినిమాను మార్చి 19న తన తండ్రి జన్మదిన సందర్భంగా విడుదలకు సన్నాహాలు చేస్తున్నట్లు బుధవారం ఆలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కన్నప్ప పాత్రధారి మంచు విష్ణు వివరించారు. ఆలయంలోని గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద కంప్యూటర్లో పలు సన్నివేశాలను చూపారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిర్మాత మంచు మోహన్‌బాబు మాట్లాడుతూ సినిమా గురించి తాను ఇప్పుడే మాట్లాడనని సినిమా విడుదల అయిన తరువాత మాట్లాడుతాను.ఈ సమావేశంలో కొరియో గ్రాఫర్ ప్రభుదేవా మాట్లాడుతూ ఈ సినిమాలో కొరియో గ్రఫీ గతం కన్నా భిన్నంగా ఉంటుందని వివరించారు. తాము శ్రీకాళహస్తీశ్వరుని ఆశీస్సుల కోసం వచ్చామన్నారు. ప్రేక్షకుల ఆశీస్సులతో పాటు భగవంతుని ఆశీస్సులు కావాలని వేడుకున్నామన్నారు.ఈ సందర్భంగా మంచు విష్ణు మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వర మహత్యంకు అనుగుణంగా భక్తకన్నప్ప సినిమాను రూపొందించామన్నారు. ఈ సినిమాలో ఓ పాటకు సుద్దాల ఆశోక్ తేజ,రామజోగయ్యలు రాసారన్నారు. మార్చి 19 తన తండ్రి మోహన్‌బాబు జన్మదినం సందర్భంగా 'భక్తకన్నప్ప' సినిమాను విడుదల చేయాలనే లక్ష్యంతో ప్రణాళిక రూపొందించామన్నారు. ఈసమావేశంలో స్థానిక శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి, బిజెపి రాష్ట్రకార్యదర్శి కోలా ఆనంద్‌కుమార్, సినిమా యూనిట్ అంతా పాల్గొన్నారు.



భక్తకన్నప్ప చిత్రం గురించి వివరిస్తున్న మంచు విష్ణు,మోహన్‌బాబు, ప్రభుదేవ

# తిరుమల సమాచారం

## క్షేత్రపాలకుడు రుద్రుడికి విశేష అభిషేకాలు

**తిరుమల,ఫిబ్రవరి 26ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంకొండల్లో కలియుగవైకుంఠం తిరుమలక్షేత్ర పాలకుడుగా రుద్రుడు కొలువై పూజలందుకుంటున్నాడు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా బుధవారం ఉదయం తిరుమల క్షేత్ర పాలకుడు గోగర్భం సమీపంలో ఉన్న రుద్రుడికి విశేష అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ప్రతి ఏటా పర్వదినాన ప్రత్యేక అభిషేకం నిర్వహించడం ఆనవాయితీ. శ్రీవారి ఆలయం నుండి ఆలయ మర్యాదలతో అధికారులు, అర్చకులు కాలినడకన క్షేత్రపాలక శిల వద్దకు చేరుకున్నారు.. పాలు, పెరుగు, చందనం,పన్నీరు. కొబ్బరినీళ్ళు తదితర సుగంధ ద్రవ్యాలతో అభిషేకం చేశారు. ఆ తరువాత నైవేద్యం సమర్పించారు. భక్తులకు ప్రసాదాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయం పారుపత్తేదార్ హిమ్మత్‌గిరి, ఆర్జితం ఇన్‌స్పెక్టర్ పార్థసారధి, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.



## కపిలేశ్వరుని ఆలయంలో మహాశివరాత్రి వేడుకలు

**తిరుమల, ఫిబ్రవరి 26ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలోని ప్రసిద్ధ శైవాలయం కపిలేశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి పర్వదినాన బుధవారం ఆలయం హరహరమహాదేవ శంభోశంకర, నమ:శ్శివాయ నామంతో మిన్నంటింది. మహాశివరాత్రి వేడుకలు కపిలేశ్వరుని ఆలయంలో అత్యంత కన్నులపండువగా జరిపించారు. బ్రహ్మోత్సవాల్లో ఉదయం వాహనసేవలో కపిలేశ్వరస్వామి,కామాక్షి అమ్మవారు నిత్య కైంకర్యాలు ముగించుకుని ఆలయంలోపల భోగితేరును అధిరోహించారు. ఆలయ అర్చకులు వేదమంత్రాల నడుమ స్వామిఅమ్మవార్లకు కర్పూర హారతులిచ్చారు. భోగితేరు ఆలయ పురవీదుల్లో భక్తుల ఓంనమ:శ్శివాయ నామస్మరణలతో కదిలింది. భజనమండళ్ళ కోలాటలు, భజనలు, మంగళవాయిద్యాల నడుమ కోలాహలంగా సాగింది. ఆత్మ రధికుడు, శరీరరమే రధం. బుద్ధి సారధి, మనస్సు పగ్గం. ఇంద్రియాలే గుర్రాలు. విషయాలే వీధులు. అనంతరం ఉదయం 11గంటల నుండి స్వామిఅమ్మవార్లకు వేడుకగా స్నపనతిరుమంజనం నిర్వహించారు. ఉపచారాలు జరిపించారు. రాత్రి అధికార నందివాహనంపై సోమస్కంధమూర్తి అధిరోహించి భక్తులను కటాక్షించారు. నంది స్వామివారికి వాహనం. ఆ వాహనంపై మహాశివరాత్రి పర్వదినాన కపిలేశ్వరుడు పురవీదుల్లో భక్తుల నుండి కర్పూర హారతులందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ దేవేంద్రబాబు, ఎఇఒ సుబ్బరాజు, సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు. కపిలేశ్వర ఆలయంలో మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని స్వామిఅమ్మవార్లకు గురువారం సాయంత్రం కల్యాణోత్సవం జరిపిస్తారు.సాయంత్రం 6గంటల నుండి 7గంటల మధ్య వేదోక్తంగా కపిలేశ్వరుని కల్యాణోత్సవం మహాశివరాత్రి పర్వదినం మరుసటిరోజు జరిపిస్తారు. బుధవారం ఆలయంలో స్వామివారి దర్శనానికి చలువపందిళ్ళు, చక్కటి క్యూలైన్లు, నిరంతరాయంగా అన్నప్రసాదాలు భక్తులకు పంపిణీచేశారు.



## అందరిపై శ్రీవారి ఆశీస్సులుండాలి: ప్రముఖులు



**తిరుమల,ఫిబ్రవరి 26ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి కరుణాకటాక్షాలు ఉండాలని, ప్రజలకు శుభాలు కలగాలని స్వామివారిని ప్రార్థించినట్లు ప్రముఖులు తెలిపారు. బుధవారం ఉదయం సినీసింగర్ స్మిత, పోలీసు ఐజి రాహుల్‌దేవశర్మ, మాజీమంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ కుటుంబంతో కలసి వేర్వేరుగా తిరుమలకు చేరుకుని విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో వెంకన్నను దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. మహాశివరాత్రిపర్వదినాన వెంకటేశ్వరస్వామిని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు.

## శ్రీవారి ఆలయంపై మళ్లీ విమానం!

### - ఆగమానికి విరుద్ధమంటున్న అర్చకులు

**తిరుమల,ఫిబ్రవరి 26ప్రభాతవార్తప్రతినిధి:** సాక్షాత్తు కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంపై విమానం ప్రయాణించడం ఆగమానికి విరుద్ధమని అర్చకులు ఆందోళన చెందుతున్నారు. తిరుమల ఆలయ భద్రతలో భాగంగా తిరుమలపై విమానాలు, హెలికాప్టర్లు,డ్రోన్లు ఎలాంటివి ఎగురరాదు.పైగా అంతర్జాతీయంగా టిటిడి ఆలయం పవిత్రమైనది కావడం, స్వయంగా శ్రీవారు విమాన వేంకటేశ్వరుడు కావడంతో విమానాలు వెళ్ళరాదు. అయితే నిబంధనలు పాటించకుండా డిజిసిఎ ఇలా విమానాలనూ తిరుమలపై వెళ్ళేలా ఆదేశాలిస్తుండటం ఎంతవకు మంచిదనే ఆందోళన వ్యక్తమవుతోంది. బుధవారం ఉదయం ఓ విమానం ఏకంగా ఆలయానికి సమీపంలోనే వెళ్ళడం మంచిదికాదని ఆలయ వర్గాలు కూడా ఒకింత అసహనం చెందాయి.



## కొత్త జిల్లా కేంద్రాల్లో ఎరువుల సరఫరా కేంద్రాలు

### అసాధారణంగా పెరిగిన బిపి, షుగర్ మందుల ధరలు!
### కేంద్ర స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఎంపి మేడా రఘునాధ రెడ్డి

**రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జిల్లాల విభజన తర్వాత కూడ కొత్త జిల్లా కేంద్రాల్లో రైతుల కోసం ఎరువుల సరఫరా కేంద్రాలు ఏర్పాటుచేయలేదని వైసీపీ రాజ్యసభ సభ్యులు మేడా రఘునాధ రెడ్డి పేర్కొన్నారు. గత కొంతకాలంగా ప్రజలు ఎక్కువగా వాడుతున్న బీపీ, షుగర్ మందులు కూడ అసాధారణంగా పెరిగాయని ఆందోళణ వ్యక్తం చేశారు. ఢిల్లీలో రెండు రోజుల పాటు కెమికల్స్ అండ్ ఫెర్టిలైజర్స్, ఫార్మా సూటికల్స్ స్టాండింగ్ కమిటీ సమావేశం చైర్మెన్ కీర్తి ఆజాద్ అధ్యక్షతన జరిగిందన్నారు. ఈ సమావేశంలో కేంద్ర ప్రభుత్వం విధాన నిర్ణయం వల్ల ఇంకా పాత జిల్లా కేంద్రాల నుంచే ఎరువుల సరఫరా జరుగుతోందన్నారు. రాష్ట్రంలో గతంలో 13జిల్లాలు ఉన్నాయని తాజాగా 26ఉన్నాయని స్టాండింగ్ కమిటి దృష్టికి తీసుకువచ్చారు. కొత్త జిల్లా కేంద్రాల్లో కూడ ఎరువుల సరఫరా కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఎన్డీఏ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని సామాన్యులకు కూడ మందులు చౌకగా అందించే ఉద్దేశంతో దేశావ్యాప్తంగా జన ఔశధి కేంద్రాలు ఏర్పాటుచేసిందని ఇంకా 10నుంచి 20వేల కేంద్రాలు ఏర్పాటుచేయాలనే ఉద్దేశం ఉందని దాని కంటే ప్రతి మెడికల్ షాప్‌లోనూ 20శాతం జనరిక్ మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటే ప్రజలకు ప్రయోజనకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ఎరువుల సరఫరా కూడ ప్రస్తుత కేటాయింపుల కంటే కనీసం 10శాతం పెంచాలని తద్వారా రైతులకు ఎరువుల కొరత లేకుండా పోతుందని కోరారు.



27-2Pg6exHMNWJQE.qxd OK:27-2Pg6exHMNWJQE.qxd 1/1/02 7:08 AM Page 1



# ఇంద్రవిమానంపై శ్రీకాళహస్తీశ్వరుడు



(శ్రీకాళహస్తి ప్రభాతవార్త) మహాశివరాత్రి పర్వదినాన విశిష్ట వాహనమైన ఇంద్రవిమానంపై శ్రీకాళహస్తీశ్వరుడు భక్తజనానికి దర్శనం ఇచ్చారు. బుధవారం ఉదయం భక్తజనకోటిని అనుగ్రహిస్తూ ఇంద్రవిమానంపై సర్వేశ్వరుడు విహరించారు. మహాశివరాత్రి పర్వదినాన్నిపురస్కరించుకుని దేవతల రాజు ఇంద్రుడు సకలలోకానికి రక్షకుడైన పరమేశ్వరుని సేవకు వాహనుడుగా మారి ఇంద్రవిమానంలో సర్వ లోకాలను విహరింప జేసి నట్లు పురాణాలు పేర్కొంటు న్నాయి. ఇంద్రవిమానంపై మహాశివరాత్రి నాడు సర్వేశ్వరుని దర్శించుకుంటే కోటి జన్మల పుణ్యఫలమని ఇతిహాసాలు చెబుతున్నాయి. ఈనేపథ్యంలో ఇంద్ర విమానంపై శ్రీకాళ హస్తీశ్వరున్ని అంగరంగ వైభవంగా ఊరేగింపు నిర్వహించారు. బుదవారం ఉదయం స్వామిఅమ్మవార్లను అలంకారమండపంలో విశిష్ట అలంకారం చేసి మంగళవాయిద్యాలు, మేళతాళాల మద్య తీసుకువచ్చిస్వామివారిని ఇంద్రవిమానంపై, అమ్మవారిని సప్పరంపై కొలువుదీర్చి పట్టణపురవీధుల్లో అంగరంగవైభవంగా గ్రామోత్సవాన్ని కన్నులపండువగా నిర్వహించారు. మోక్ష ప్రధాత విశిష్టమైన ఇంద్రవిమానంపై విహరిస్తూ భక్తజనానికి తన కరుణాకటాక్షాలను అనుగ్రహించారు. ఇంద్రవిమానంపై శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకుని తమ జన్మధన్యమైందని భక్తజనాలు కర్పూరహారతులిచ్చి మొక్కులు తీర్చుకున్నారు. భక్తజన శివనామస్మరణలతో నాలుగుమాడా వీధులు మారుమ్రోగాయి. ఉత్సవం కోలాటాలు, చెక్కభజనలు, లంబాడీ నృత్యాలు, కేరళ పంచవాయిద్యాలు, బెంగుళూరు కళాకారుల డ్రమ్స్, గెరిగెనృత్యాలు, పెంటయ్యబ్యాండు మేళాలు, నవదుర్గావిన్యాసాలు అలరించాయి. కార్యక్రమంలో ఆలయాధికారులు లోకేష్‌రెడ్డి, హరియాదవ్ పాల్గొన్నారు.

# కళ్యాణ వెంకన్న బ్రహ్మోత్సవాలలో 'చక్రస్నానం'

## అంగరంగ వైభవంగా 'స్నపన తిరుమంజనం'



**చంద్రగిరి, ఫిబ్రవరి 26 పభాతవార్త:** కల్యాణ వెంకన్న బ్రహ్మోత్సవాలలో అంతిమఘట్టం చక్రస్నానం వైభవోపేతంగా జరిగింది. శ్రీనివాస మంగాపురంలో వెలసియున్న శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలలో చివరి రోజున చక్రస్నానంలో ఎంఎల్ఏ పులివర్తి నాని, పులివర్తి సుధారెడ్డి దంపతులు పాల్గొని, పుష్కర స్నానంతో స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు. ఇందులో భాగంగా బుధవారం ఉదయం 7 గంటల నుండి 8 గంటల వరకు శ్రీదేవీ భూదేవీ సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి వార్లకు, సుదర్శన చక్రత్తాళ్వార్లకు స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో భాగంగా విష్వక్సేన ఆరాధన, పుణ్యాహావచనం, ముఖ ప్రక్షాళన, దూపదీప నైవేద్యం, ఛత్రఛామర వ్యజన దర్పణాది నైవేద్యం, రాజోపచారం నిర్వహించారు. అర్ఘ్యపాద నివేదనలో భాగంగా పాలు, తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు, గంధంతో స్నపన తిరుమంజనం నిర్వహించారు. అనంతరం అర్చకులు సుదర్శన చక్రాన్ని పవిత్ర పుష్కరిణీజలాల్లో ముంచి స్నానం చేయించారు. ఆ దివ్యాయుధ స్పర్శ వలన పుష్కరిణి జలానికి మరింత పవిత్రత లభిస్తుంది. అట్టి పుష్కరిణీలో భక్తజనం స్నానమాచరించడం వలన బ్రహ్మోత్సవ యజ్ఞఫలం లభిస్తుందని భక్తుల విశ్వాసం. తదుపరి సాయంత్రం 7 గంటల నుండి 8 గంటల మధ్యన ఆలయ ఆవరణలో ధ్వజా అవరోహణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఈఓ వరలక్ష్మి, ఏఈఓ ఎం.గోపినాథ్, ఆలయ ప్రధాన అర్చకుడు బాలాజీ రంగాచార్యులు, పార్థసారధి, అర్చకులు నారాయణాచార్యులు, సూపరింటెండెంట్లు వలిశెట్టి రమేష్‌బాబు, రాజ్‌కుమార్, పి.మునిబాలకుమార్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ ద్వారక మునికుమార్, ఆర్జితం ఇన్‌స్పెక్టర్ అనుంబట్టు ధనశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# టిఎస్సార్ ఆధ్వర్యంలో వైభవంగా 40 వ మహా కుంభాభిషేకం

**విశాఖపట్నం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త** కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ టి. సుబ్బరామిరెడ్డి ఆధ్వర్యంలో విశాఖపట్నం ఆర్.కే.బీచ్ వద్ద మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని 40 వ మహా కుంభాభిషేకాన్ని వైభవంగా నిర్వహించారు. సాగరతీరాన బుధవారం ఉదయం 9.30 గంటల నుండి కోటి 8 లక్షల శివలింగాలకు మహా కుంభాభిషేకాన్ని నిర్వహించారు. పంచామృతం, సుగంధ ద్రవ్యాలు, పళ్ళరసాలతో భక్తులచే స్వయంగా టిఎస్సార్ అభిషేకం చేయించారు. భక్తులకు రుద్రాక్షలు, పసుపు తాళ్ళు అందజేశారు. మధ్యాహ్నం స్వామి వారి కళ్యాణం, అనంతరం హోమం జరిగింది. ఈ సందర్భంగా టి. సుబ్బరామిరెడ్డి ప్రసంగిస్తూ లోక కళ్యాణార్థం ప్రతి ఏటా మహా శివరాత్రి నాడు మహా కుంభాభిషేకం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సామాజిక సేవలు అందించడం పుణ్య కార్యంగా భావించి విశాఖలో అనేక కార్యక్రమాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. మహా కుంభాభి షేకం సందర్భంగా ఆర్.కే.బీచ్ తీరానికి పెద్దసంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఈ నేపథ్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమానికి నగర ప్రముఖులు హాజరయ్యారు.

# రాష్ట్రంలో ఏదైనా జిల్లాకు దామోదరం సంజీవయ్య పేరు పెట్టాలి

## సిఎం చంద్రబాబు, డిప్యూటి సిఎం పవన్ కల్యాణ్‌ను కలిసిన కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు

**విజయవాడ,ఫిబ్రవరి 26,ప్రభాతవార్త ప్రతినిధి:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా పని చేసిన దామోదరం సంజీవయ్య పేరును ఏపీ లోని ఏదైనా ఒక జిల్లాకు పెట్టాలని, ఆయన పేరుతో స్మృతివనం అభివృద్ధి చేయాలని సిఎం చంద్రబాబుకు మాజీ ఎంపీ,కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు(విహెచ్) విజ్ఞప్తి చేశారు. ఏపీ సీఎం చంద్రబాబును ఆయన వ్యక్తిగత కార్యాలయంలో హనుమంతురావు కలుసుకున్న సందర్భంలో ఇరువురి నడుమ పలు విషయాలు ప్రస్తావనకు వచ్చాయి. చంద్రబాబు నిబద్ధత్తో పనిచేస్తున్న తీరును అభినందించారు ముఖ్య మంత్రినితో విహెచ్ అత్యంత నిజాయితీపరుడైన సంజీవయ్య ఉమ్మడి రాష్ట్రానికి చేసిన సేవలను గుర్తు చేశారు. అందుకు సముఖతను వ్యక్తం చేసారు. తన విజ్ఞప్తిపై చంద్రబాబు సానుకూలంగా స్పందించారని అనంతరం మీడియాకు విహెచ్ తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, కేంద్రమంత్రిగా సేవలందించిన దామోదరం సంజీవయ్య పేరును ఓ జిల్లాకు పెట్టాలని మాజీ ఎంపీ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వి.హనుమంతరావు అన్నారు. ఇందుకు సీఎం స్పందన రావడం సంతోషంగా ఉందన్నారు. దామోదర సంజీవయ్య దార్శినీకుడని,ఆయన నేటి తరానికి స్ఫూర్తని హనుమంతరావు వ్యాఖ్యానించారు. మంగళగిరి లోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌ను వి.హనుమంతరావు కలిసారు.



సిఎం చంద్రబాబుతో వి.హనుమంతురావు

దామోదరం సంజీవయ్య ఇంటిని ఒక స్మారక కేంద్రంగా సందర్శనీయ ప్రదేశంగా తీర్చిదిద్దాలని హనుమంతురావు పవన్‌కు విజ్ఞప్తి చేశారు. గతంలో ఈ విషయంలో పవన్ స్పందించి విషయాన్ని గుర్తించారు. వ్యక్తిగతంగా పవన్‌ను చూస్తుంటే గర్వంగా ఉందని విహెచ్ వ్యాఖ్యానించారు. రాజకీయాల్లో పట్టుదల, ప్రజలకు నిబద్ధత్తో సేవనందించాలనే లక్ష్యం ముఖ్యమని వ్యాఖ్యానించారు. దామోదరం సంజీవయ్య రాష్ట్రం సముచిత గుర్తింపును ఇవ్వాలని కోరారు. వి.హనుమంతురావును డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఘనంగా సత్కరించి. జ్ఞాపికను అందించారు.

# హంద్రీనీవా కాలువలో అర్థడుగు కాంక్రీట్ లైన్ వేస్తే చుక్క నీరైనా భూమిలో ఇంకుతుందా?

## - వైఎస్సార్సీ నేత తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ధ్వజం

**అనంతపురం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త బ్యూరో** రాష్ట్ర ఆర్థిక మంత్రిగా ఉన్న పయ్యావుల కేశవ్ చొరవ తీసుకుని పిఎబిఆర్ డ్యాం భూ సేకరణకు డబ్బులు ఇప్పించాలని ఆ డ్యాంలో 11 టీఎంసీల నీరు నిల్వ ఉంచడానికి తగిన పనులు వెంటనే ప్రారంభించాలని వైసిపి నేత, రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి డిమాండ్ చేశారు. పయ్యావుల కేశవ్ మంత్రిగా ఉన్న సమయంలోనే ఈ పని చేయించలేకపోతే రాజకీయాలకు ఆయన స్వస్తి పలకడమే మేలని ప్రకాష్‌రెడ్డి అల్టీమేటం ఇచ్చారు. బుధవారం అనంతపురం వైసిపి కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ.. హంద్రీనీవా కాలువలో హుటాహుటిన లైనింగ్ పనులను ప్రభుత్వం చేపట్టడంలో ఆంతర్యం ఏమిటో అన్నది అర్థం కావడం లేదన్నారు. హుటాహుటిన ఈ ఏడాదిలోనే జీడిపల్లి నుంచి పట్నం వరకు హంద్రీనీవా కాలువలో అర్థడుగు మందంతో కాంక్రీట్ లైన్ వేస్తే చుక్క నీరైనా భూమిలోకి ఇంకుతుందా అని ఆయన ప్రశ్నించారు. ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజల అభ్యర్థనలు, రైతుల ప్రయోజనాలు పట్టవా అని ఆయన కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గాలేరు నగరి పథకంలో భాగంగా 56వ కిలోమీటర్ల నుంచి మొలకల చెరువు వద్ద పుంగనూరు బ్రాంచ్ కాలువను 79 కిలోమీటర్ల వరకు కాలవ నిర్మాణాన్ని 1500 కోట్లు ఖర్చు చేసి చిత్తూరు జిల్లాకు 20 టీఎంసీల నీరు తీసుకుపోయే అవకాశం ఉందని ఆయన సూచనలు చేశారు. ప్రస్తుతం 2,700 కోట్లు ఖర్చు చేసి కనీసం 4 టీఎంసీల నీటిని కూడా తీసుకెళ్లలేని ప్రయత్నం హంద్రీనీవా లైనింగ్ పనుల ద్వారా ఎందుకు చేస్తున్నారు. నీరు పారించాలనుకుంటున్నావా, నిధులు పారించాలనుకుంటున్నావా అని మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే అనంతపురం జిల్లాలోని జీడిపల్లి-అప్పర్ పెన్నార్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం, జీడిపల్లి-బిటిపి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంను పూర్తి చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

# పెన్షన్ స్కీంలో పెట్టుబడిపై ఉద్యోగులదే నిర్ణయం

**విజయవాడ,ఫిబ్రవరి 26,ప్రభాతవార్త ప్రతినిధి:** జాతీయ పెన్షన్ స్కీం క్రింద ఉద్యోగులు ఫండ్ మేనేజర్లను ఎంచుకోవడంతో పాటు,వారి పెన్షన్ సొమ్ములు ఎక్కడ పెట్టుబడి పెట్టాలో ఎంచుకునే అవకాశం కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. ఆర్థిక శాఖ కార్యదర్శి జానకి ఈ మేరకు ఆదేశాలిచ్చారు. 2004 తర్వాత ప్రభుత్వ ఉద్యోగంలో చేరిన వారికి జాతీయ పెన్షన్ పథకం వర్తిస్తుంది. 2012లో ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం సిసిఎస్‌లో ఉన్న ఉద్యోగుల జీతాల నుండి మినహాయించిన సొమ్ములు పెట్టుబడి పెట్టేందుకు ఎస్‌బిఐ,ఎల్ఐసి,యూటీఐలను ఫండ్ మేనేజర్లుగా నిర్ణయించారు. ఉద్యోగులకు అప్పట్లో ఫండ్ మేనేజర్లను,పెట్టుబడి పెట్టే విధానాలను ఉద్యోగులే నిర్ణయించుకునేలా తాజా ఉత్తర్వులు వెలువడ్డాయి. ఉద్యోగులు ప్రైవేట్ సెక్టార్ పెన్షన్ ఫండ్‌తో పాటు ఏ పెన్షన్ ఫండ్‌లో అయిన పెట్టుబడి పెట్టే అవకాశం ఎంచుకోవచ్చు. ప్రభుత్వం ఏడాదికి ఒకసారి ఉద్యోగికి ఈ అవకాశం ఇస్తుంది. ఎక్కడ పెట్టుబడి పెట్టాలి,ఎంత రిస్కు భరించేందుకు సిద్ధమో కూడ ఉద్యోగులే నిర్ణయించుకోవచ్చు. యూటిఐ,ఎల్ఐసి,ఎస్‌బిఐ పెన్షన్ ఫండ్‌లో పెట్టుబడి కొనసాగించవచ్చు, లేదా తక్కువ రిస్క్ ఉన్న ప్రభుత్వ సెక్యూరిటీల్లో పెట్టుబడి పెట్టుకోవచ్చు. ఏడాదిలో రెండు సార్లు ఉద్యోగులు ఈ పెట్టుబడి మార్గాలను మార్చుకోవచ్చని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# కాణిపాకంలో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

**కాణిపాకం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీమరగధాంబిగా సమేత మణికంఠేశ్వరాలయంలో బుధవారం మహా శివరాత్రి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈవేడుకల్లో పూతలపట్టు ఎమ్మెల్యే కె.మురళీమోహన్ ముఖ్య అతిథిగా విచ్చేసి ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్, ఉభయదారులతో కలసి స్వామి,అమ్మవార్లకు దేవస్థానం తరపున ప్రధాన ఆలయం నుండి పట్టువస్త్రాలను ఊరేగింపుగా తీసుకువెళ్ళి సమర్పించారు. వాటిని ఆలయ అర్చకులు స్వామి, అమ్మవార్లకు అలంకరించి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఇదిలా వుండగా ఆలయంలో స్వామి అమ్మవార్ల మూలవిరాట్‌లకు ఉదయం ఆలయ అర్చకులు సంప్రదాయం ప్రకారం శాస్త్రోక్తంగా మహాన్యాసపూర్వక రుద్రాభిషేకాలను, పూజలను నిర్వహించి ధూపదీప నైవేద్యాలను సమర్పించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. మహాశివరాత్రి పండుగరోజున స్వామి అమ్మవార్ల దర్శనార్థం భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. దీనితో ఉదయం నుండి రాత్రి వరకు మణికంఠేశ్వరాలయం భక్తుల రద్దీతో



మణికంఠేశ్వరాయంలో స్వామి, అమ్మవార్లకు పట్టువస్త్రసాలను ఊరేగింపుగా తీసుకువెళుతున్న ఎమ్మెల్యే మురళీమోహన్, ఈఓ పెంచల కిషోర్ తదితరులు.

కిటకిటలాడింది. ఇదిలా వుండగా స్వామివారికి రాత్రి గ్రామోత్సవంను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్వామివారికి అత్యంత ప్రీతిపాత్రమైన నందివాహనంపై స్వామి, అమ్మవార్లను వుంచి మంగళవాయిద్యాల నడుమ ఘనంగా ఊరేగించారు. ఈకార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు వివిధ ప్రాంతాలనుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు. ఇదిలా వుండగా మహాశిరాత్రి వేడుకల్లో పాల్గొనేందుకు కాణిపాకం విచ్చేసిన ఎమ్మెల్యే మురళీమోహన్‌కు అర్చకులు ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆయన ఆలయంలో స్వామివారి సేవలో పాల్గొన్నారు. ఆయనకు వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థ,ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, ఆలయ మాజీ మణినాయుడు,జడ్పీటీసీ సుచిత్ర, స్థానిక నాయకులు పూర్ణచంద్రరావు,హేమాద్రినాయుడు తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా మల్లన్న పాగాలంకరణ

## కమనీయం స్వామి, అమ్మవార్ల ప్రభోత్సవం

**శ్రీశైలంప్రాజెక్టు,ఫిబ్రవరి26,ప్రభాతవార్త** శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంలో మహాశివరాత్రిని పురస్కరించుకోని నవాహ్నిక దీక్షతో పదకోండు రోజులపాటు నిర్వహింపబడే మహాశివరాత్రి బ్రహ్మోత్సవ ల ఏనిమిదవ రోజైన బుదవారంనాడు శ్రీస్వామి అమ్మవార్లకు విశేషపూజలు జరిపించబడ్డాయి. తరువాత యాగశాల యందు శ్రీచండీశ్వరస్వామికి ప్రత్యేక పూజాదికాలు జరిపించబడ్డాయి. అనంతరం లోక కల్యాణం కోసం జపాలు,పారయణలు చేయబడ్డాయి. అనంతరం మండపారాధనలు,పంచావరణార్చనలు,జపానుష్టానాలు,నిత్యహవనాలు,రుద్రహోమం,చండీహోమం, కార్యక్రమాలు ఆగమశాస్త్రం ప్రకారంగా జరిపించబడ్డాయి. అదే విధంగా ఈ సాయంకాలం ప్రదోష కాలపూజలు,జపానుష్టానాలు, రుద్రపారాయణలు హోమాలు జరిపించబడ్డాయి.

కమనీయం మల్లన్న ప్రభోత్సవం:-మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో బాగంగా సాయంకాలం శ్రీస్వామిఅమ్మవార్ల ప్రభోత్సవం అంగరంగ వైభంగా నిర్వహించడం జరిగింది. రథోత్సవంలో రధనికి చేసినట్లుగానే ప్రభోత్సవంలో కూడా ప్రభకు పలు రకాల పుష్పాలతో పుష్పాలంకరణ చేయడం జరిగింది. అదే విధంగా ప్రభోత్సవంలో నాదస్వరం,నాధస్వరం,కోలాటం,చెక్కభజన,రాజు భటులవేషాలు,కేరళ చండీమేళం,కొమ్ముకొయ్య నృత్యం,ముంభాయ్ డోల్ ధాషా,మహిళ వీరగాసి కన్నడ జానపద కళా ప్రదర్శన,పురుషులు వీరగాసి కన్నడ కళా ప్రదర్శన,కాళికా నృత్యం, జాంజ్ పథక్, జానపద పగటి వేషాలు ,గొరవనృత్యం,బుట్టబోమ్మలు,తప్పేటచిందు,బీరప ్పడోలు,నందికోలసేవ,ఢమరకం,చిడతలు,శంఖం,పిల్లనగ్రోని,డోలు విన్యాసం తదితర కళారూ పాలను గ్రామోత్సవంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఆలయ రాజగోపురం నుంచి ప్రారంభమైన గ్రామోత్సవం,గంగధర మండపం మీదుగా నందిమండపం,బయలు వీరభద్రస్వామి ఆలయం వరకు కోనసాగింది. పుష్పపల్లకీపై దర్శనమిచ్చిన శ్రీభ్రమరాంబా మల్లికార్జున స్వామిఅమ్మవార్లను భక్తులు కన్నులారా వీక్షించి మురిసిపోయారు. గ్రామొత్సవంలో కార్యనిర్వహణాదికారి ఎం.శ్రీనివాసరావు దంపతులు, అధికారులు, అర్చకస్వాములు,భక్తులు పెద్ద సంఖ్యాలో పాల్గోన్నారు. -మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకోని నిర్వహిస్తున్న వాహనసేవలలో భాగంగా బుద వారంనాడు శ్రీస్వామిఅమ్మవార్లకు నందివాహనసేవ మరియు ఆలయ ఉత్సవం నిర్వహించడం జరిగింది.

లింగోద్భవకాల మహారుద్రాభిషేకం:- మహాశివ రాత్రిని పర్వదినంను పురస్కరించు కోని బుదువారంనాడు రాత్రి గం.10.00 నుండి శ్రీస్వామి వారికి లింగోద్భవకాల మహారుద్ర భిషేకం, జరిపించబడింది. నిష్ణాతులైన 11 మంది అర్చక స్వాములు మహాన్యాసపూర్వకంగా రుద్ర మంత్రాలను పఠిస్తుండగా దాదాపు 4గంటలకు పైగా జ్యోతిర్లింగ స్వరూపుడైన శ్రీస్వామి వారికి అభిషేకం జరిపించ బడింది. ఆలయ ప్రాంగణంలోని పవిత్రమైన మల్లికాగుండంలోని జలంతోనూ, పంచామృ తాలతోనూ, పలు ఫలోదకా లతోనూ అభిషేకం నిర్వహించడం జరిగింది. ఆలయ ప్రాంగణంలోని పవిత్రమైన మల్లికాగుండంలోని జలంతోనూ, పంచామృ తాలతోనూ, పలు ఫలోదకాలతోనూ ఈ అబిషేకం నిర్వహించడం జరిగింది

పెల్లి కుమారునికి పాగాలంకరణ:- లింగోద్భవకాల మహారుద్రాభిషేకం ప్రారంభమైన వెంటనే పాగాలంకరణ ప్రారంబించబడింది. బ్రహ్మోత్సవాలలో జరిగే ఈ పాగాలంకరణకు ఎంతో ప్రత్యేకత ఉంది. మన వివాహాలలో పెండ్లికుమారునికి తలపాగా చుట్టడం ఒక సంప్రదాయం. ఈ ఆచారమే శ్రీశైల ఆలయంలో పాగాలంకరణ పేరుతో ఆనవాయితీగా



ప్రభోత్సవంలో ఊరేగిన శ్రీస్వామిఅమ్మవార్లు

కొనసాగుతుంది. ఈ పాగా స్వామివారి గర్భాలయ విమాన శిఖరం నుండి ముఖమండపంపై ఉండే నందులను అనుసందానం చేస్తు అలంకరించడం జరిగింది. పాగాలను సమరి ్పంచే భక్తులు నియమంతో భక్తిని మేళవించి రోజుకు ఒకమూర చోప్పున సంవత ్సరంలో 365 మూరల పోడవుతో ఈ పాగాను నేస్తారు. ఈ పాగాలను అలంకరించే వ్యక్తి దిగంబరుడై పాగాను అలంకరిస్తాడు. దిగంబరుడై పాగాను అలంకరించవలసి ఉన్నందున పాగాలంకరణ సమయంలో ఆలయంలో విధ్యుత్ సరఫరాను నిలిపి వేస్తారు. చిమ్మచీకటిలో పాగాలంకరణ చేయడం ఎంతో నేర్పుతో కూడుకొన్న పని. యధావిధిగా రాత్రి గం.10.00ల నుండి ప్రకాశం జిల్లా,చీరాల మండలం,హస్తినాపుర గ్రామానికి చెందిన పృద్వీ వెంకటేశ్వర్లు తనయుడు పృధ్వీ సుబ్బారావు స్వయంగా తెచ్చిన పాగాతో పాటు భక్తులు సమర్పించిన పాగాలను స్వామికి అలంకరించారు.

# సత్యవర్ధన్‌ను హైదరాబాద్ నుండి విశాఖకు ఎవరు తీసుకెళ్లారు?

# వంశీని ప్రశ్నించిన పోలీసులు

**విజయవాడ,ఫిబ్రవరి 26,ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాంగ్రెస్‌పార్టీ నేత,మాజీ ఎంఎల్ఏ వల్లభనేని వంశీ రెండో రోజు కస్టడీ విచారణ కొనసాగుతోంది. నగరం లోని కృష్ణలంక పిఎస్‌లో వంశీని పోలీసులు విచారిస్తున్నారు. ఆయనతో పాటు మరో ఇద్దరు నిందితులు శివరామకృష్ణప్రసాద్,లక్ష్మీపతిని కూడ పీఎస్‌కు తీసుకొచ్చారు. వంశీతో పాటు మిగిలిన ఇద్దరిని ముగ్గురు ఎసిపిలు వేర్వేరుగా విచారిస్తున్నారు. సత్యవర్ధన్ కిడ్నాప్,బెదిరింపుల వెనుక ఎవరున్నారని పోలీసులు ప్రశ్నిస్తున్నారు. సాంకేతిక సాక్ష్యాల ఆధారంగా నిందితుల నుండి సమాధానాలు రాబట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. సత్యవర్ధన్‌ను హైదరాబాద్,విశఖకు ఎవరు తీసుకెళ్ళారని వంశీని ప్రశ్నించినట్లు సమాచారం. నేటి సాయంత్రం 5 గంటల వరకు విచారణ కొనసాగింది.

# మనశ్శాంతికి మందు లేదు, దేవుని ఆరాధనే పరిష్కారం: సిఎం చంద్రబాబు

**విజయవాడ,ఫిబ్రవరి25,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపరమశివుని ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలిప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావన కలిగి ఉండాలిఆలయాల అభివృద్ధిపై ఎన్డీఏ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. వ మహాశివ రాత్రి పర్వదినంలో రంజని అఖాడా మహామండలేశ్వర్ స్వామి కైలాసానంద గిరి జీ మహారాజ్ తో కలిసి మహారుద్రాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇటువంటి కార్యక్రమంలో పాల్గొనడం పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నాను. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... పవిత్ర కార్యక్రమానికి విచ్చేసిన ప్రజలందరికీ శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. కైలాసానంద గిరి జీ మహారాజ్ గారితో ఉంటే ఎంతో శక్తి వస్తోంది. దీక్షతో ఆయన కుంభమేళా ఘనంగా నిర్వహించారు. భగవంతుని ధ్యానిస్తే ఒత్తిడి మాయమవుతుందన్నారు. నేడు ఉద్యోగులు, వ్యాపారులు, విద్యార్థులు అందరిలో టెన్షన్ ఎక్కువవుతోంది. దేవునిపై భారం వేసినప్పుడు ధైర్యం వస్తుంది. ఒకప్పుడు చిన్న ఆపరేషన్ కోసం అమెరికా వెళ్లేవాళ్లం. కానీ నేడు ఏపి సాయంతో మెరుగైన సేవలు పొందుతున్నాం. మనశ్శాంతికి మాత్రం ఎటువంటి మందు లేదు. ఇందుకు దేవుని ఆరాధనే పరిష్కారం. పేదరికం లేని సమాజమే నా లక్ష్యంఎన్డీఏ ప్రభుత్వం దేవాలయాలపై దృష్టి పెట్టింది. ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. మన పిల్లలకు ఆధునిక పరిజ్ఞానం ముఖ్యమే. అవన్నీ సంపద సృష్టికి పనికివస్తాయి. దాంతోపాటు ఆధ్యాత్మిక చింతన కూడా అవసరం . కేంద్ర సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తున్నాం. మోదీ, పవన్, నాపై నమ్మకంతో ప్రజలు అఖండ విజయం అందించారు.

ప్రజలు మాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెడతాం. పేదరికం లేని సమాజం నా లక్ష్యమన్నారు.. మన రాష్ట్రం , మన దేశం సుభిక్షంగా, సుసంపన్నంగా ఉండాలని ఆ పరమశివుని కోరుకున్నట్టు సీఎం చంద్రబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో శివోహం పేరిట ప్రఖ్యాత గజల్ మాస్ట్రో,దేవాలయాల పరిరక్షణ సమితీ అధ్యక్షుడు శ్రీనివాస్ ఆధ్యాత్మిక గీతాలాపన తనదైన శైలిలో పాడి భక్తులను పరవశింపచేసారు.

# దుర్గామల్లేశ్వర స్వామి అమ్మవార్లకు పట్టువస్త్రాలు

**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** బెజవాడ దుర్గమ్మ ఆలయం హర్‌హర మహాదేవ్... ఓం నమఃశివాయ నామస్మరణతో మార్మోగింది. బుధవారం వేకువఝామునుండే భక్తులు పెద్దఎత్తున దుర్గమ్మ ఆలయానికి తరలివచ్చారు. పవిత్ర కృష్ణానదిలో స్నానాలాచరించి దుర్గమ్మవారిని దర్శించుకుని, అనంతరం శ్రీ మల్లేశ్వర స్వామివార్ల దర్శనానికి బారులు తీరారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా దర్శనమయ్యేలా ఇఓ కె రామచంద్రమోహన్ చర్యలు తీసుకున్నారు. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి అమ్మవార్లకు పట్టువస్త్రాలను మంగళగిరికి చెందిన భక్తమార్కండేయ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేనేత మగ్గాలపై భక్తిశ్రద్ధలతో నేసిన పట్టువస్త్రాలను శివరాత్రినాడు జరిగే శ్రీ స్వామిఅమ్మవార్ల కళ్యాణోత్సవం సందర్భంగా సమర్పించారు. శివభక్త మార్కండేయ వంశీకులు అయిన ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలెప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, గుత్తికొండ ధనంజయరావు లు పట్టువస్త్రాలను తీసుకుని దుర్గమ్మ ఆలయానికి చేరుకోగా అక్కడ మేళతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్ర పఠనాల నడుమ వారికి డిప్యూటి ఇఓ ఎం రత్నరాజు, ఏఇఓ జె శ్రీనివాసం తదితరులు స్వాగతం పలికి దుర్గమ్మ వారి వద్దకు తీసుకెళ్ళారు. అక్కడ ప్రత్యేక పూజాదికాలు నిర్వహించి పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం శ్రీ మల్లేశ్వర స్వామివారల ఆలయానికి చేరుకుని అక్కడ శ్రీ స్వామివార్లకు పట్టువస్త్రములను సమర్పించి, ప్రత్యేక పూజాదికాలు నిర్వహించారు. కార్యక్రమంలో మంగళగిరి చేనేత ప్రముఖులు దామర్ల వేంకట నరసింహం, గంజి చిరంజీవి, అందే నాగప్రసాద్, చిల్లపల్లి మోహన్‌రావు, దామర్ల రాజు తదితరులు పాల్గొన్నారు. దుర్గమ్మ ఆలయంలో శివరాత్రి పర్వదినాన రాత్రి లింగోద్భవ కాలంలో శ్రీ మల్లేశ్వర స్వామివార్ల ఆలయ ప్రాంగణంలో శ్రీ గంగా పార్వతి (దుర్గమ్మ) సమేత మల్లికార్జున స్వామివార్ల కళ్యాణోత్సవం నిర్వహించారు. శివరాత్రి సందర్భంగా త్రికాల అభిషేకాలు జరిగాయి.

27-2Pg5.qxd:27-2Pg5.qxd 1/1/02 5:49 AM Page 1



# 'గోల్డ్‌కార్డ్' వీసాతో ఎవరికి లాభం?




## ట్రంప్ తాజా ప్రతిపాదనతో ఆందోళనలో భారతీయులు

**వాషింగ్టన్, ఫిబ్రవరి 26:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రపంచవ్యాప్తంగా సంపన్నులను ఆకర్షించేందుకు గోల్డ్‌కార్డ్ వీసాను ప్రవేశపెట్టనున్నట్లు ప్రకటించారు. దీని ప్రకారం.. ఇది కావాలనుకునేవారు 5 మిలియన్ డాలర్లు (సుమారు రూ. 43.54కోట్లు) వెచ్చించగలిగితే చాలు. ఓ రకంగా ఇది నేరుగా అమెరికా పౌరసత్వాన్ని కొనుగోలు చేయడం వంటిది. ఈ ప్రతిపాదన చాలామంది భారతీయుల్లో ఆందోళనకు దారితీసింది. ఇప్పటికే అమెరికాలో గ్రీన్ కార్డు కోసం వేచివున్న అత్యధిక వర్గాల్లో భారతీయులు ఒకరు. వీటిల్లో కొంతమందికి ఇది అందాలంటే కనీసం 50 యేళ్ల సమయం పట్టొచ్చని అంచనాలున్నాయి. ఈ క్రమంలో ట్రంప్ ప్రతిపాదనతో అమెరికాలో వలస విధానంలో పెనుమార్పులు చోటుచేసుకునే అవకాశం ఉంది. ఇన్నాళ్లూ అమలులో ఉన్న ఇబి-5 ప్రోగ్రామ్ అదృశ్యం కావడం ఖాయమైపోయింది.

**ఏమిటీ గోల్డ్‌కార్డు వీసా..?**

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దీనిని ప్రతిపాదించారు. 5 మిలియన్ డాలర్లు భరించగలిగితే ఇది నేరుగా అమెరికా పౌరసత్వాన్ని అందజేస్తుంది. గతంలోని ఇబి-5 వీసా ప్రకారం 8 లక్షల డాలర్ల నుంచి 10.5 లక్షల డాలర్లు (2022లో మార్చిన దాని ప్రకారం) పెట్టుబడి పెట్టి 10 ఉద్యోగాలు సృష్టించాలి. 1992లో కాంగ్రెస్ ఇబి-5ను ప్రవేశపెట్టింది. కానీ, తాజాగా ప్రతిపాదించిన గోల్డ్‌కార్డ్ సంపన్నులకు ప్రీమియం ఆప్షన్‌గా మారే అవకాశం ఉంది. దీనిలో ఉద్యోగ సృష్టి వంటి అంశాలను వెల్లడించలేదు. దీనిని రష్యాకు చెందిన కుబేరులకు కూడా విక్రయించేందుకు ట్రంప్ సంసిద్ధత వ్యక్తం చేశారు.

**భారతీయులపై ప్రభావం ఎంత?**

అమెరికా గ్రీన్‌కార్డు దరఖాస్తుదారుల జాబితాలో భారతీయులు అత్యధికంగా ఉన్నార9ు. కానీ, ట్రంప్ ఆఫర్‌తో సంపన్న భారతీయులు వేగంగా తమ కలను పూర్తిచేసుకోవడానికి అవకాశం లభిస్తుంది. వీరి సంఖ్య తక్కువగా ఉంటుంది. గతంలో ఇబి-5 శ్రేణిలో పెట్టుబడి పెట్టగలితే వారికి కష్టమైపోతుంది. ఈ పరిణామాలు వృత్తి నిపుణులతో పోలిస్తే.. బిజినెస్ టైకూన్లకే ప్రయోజనకరం.

**ఇబి-5 ఇన్వెస్టర్ వీసా అదృశ్యమవుతుందా?**

గోల్డ్ కార్డు వీసా ఇప్పటివరకు ఉన్న ఇబి-5ను రెండు వారాల్లో భర్తీ చేయనుందని అమెరికా వాణిజ్య మంత్రి హోవర్డ్ లుథ్నిక్ ధ్రువీకరించారు. ఇప్పటికే ఇబి-5 విధానాన్ని అధ్యక్షుడు ట్రంప్ తీవ్రంగా తప్పుపట్టారు. అదో చెత్త, మోసపూరిత విధానమని పేర్కొన్నారు. ఇబి-5 వీసాతో పోలిస్తే కొత్త దానిలో వెచ్చించాల్సిన మొత్తం 5 రెట్లు అధికం. ఇది చిన్న, మధ్యస్థాయి ఇన్వెస్టర్లు భరించలేని భారం. ఇబి-5లో నిధులు సేకరించే లేదా కొన్ని రకాల రుణాలు తీసుకొనే వెళ్లేవారు. దీనిలో అవకాశం చాలా తక్కువ.

**ప్రస్తుతం హెచ్-1బి, ఇబి-2, ఇబి-3 వీసాపై ఉన్నవారు దీనికి దరఖాస్తు చేసుకోవచ్చా?**

5 మిలియన్ డాలర్ల సొమ్ము ఉంటే ఈ వీసాకు వారుకూడా దరఖాస్తు చేసుకోవచ్చు. సంపన్నులు, ధనికుల అవసరాలకోసం స్పాన్సర్ చేసే ప్రతిభావంతులకు ఇదే మార్గమని ట్రంప్ పేర్కొన్నారు. కంపెనీలు కూడా తమకు కావాల్సిన కీలక ఉద్యోగులను అమెరికాకు తీసుకురావచ్చు.

**ఎన్ని గోల్డ్ కార్డులు జారీ చేయొచ్చు?**

అమెరికా అధ్యక్షుడి ఇప్పటి లెక్కల ప్రకారం దాదాపు 10 లక్షల గోల్డ్‌కార్డులు విక్రయించొచ్చు. అదే కోటి విక్రయిస్తే అమెరికా ద్రవ్యలోటు కూడ కొంత తగ్గుతుందని ట్రంప్ అభిప్రాయపడ్డారు. ఈ విధానం అమలు కావాలంటే ఆ దేశ కాంగ్రెస్ అనుమతి అవసరం లేదు. మరో రెండు వారాల్లో గోల్డ్‌కార్డు పూర్తి సమాచారం బహిర్గతం కావచ్చు.



# రాజ్యసభకు కేజ్రీవాల్!

## అవన్నీ వదంతులేనంటున్న ఆప్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:** ఢిల్లీమాజీ సిఎం ఆమ్ ఆద్మీపార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ఇక పార్లమెంటులో అడుగుపెడతారన్న చర్చ ప్రారంభం అయింది. ఆయన్ను త్వరలోనే రాజ్యసభకు పంపించేందుకు ఆప్ ముమ్మర సన్నాహాలుచేస్తోందన్న ప్రచారం జోరందుకుంది. అయితే పార్టీమాత్రం వీటిని తోసిపుచ్చింది. ప్రస్తుతం రాజ్యసభలో ఉన్న ఆప్ ఎంపి సంజీవ్ ఆరోడాను పార్టీ పంజాబ్ ఉప ఎన్నికల బరిలో నిలిపింది. లూథియానా వెస్ట్ అసెంబ్లీ ఉప ఎన్నికకు అభ్యర్థిగా సంజీవ్‌పేరును ఖరారుచేస్తూ బుధవారం ప్రకటన విడుదలచేసింది. సంజీవ్ అరోరా 2022లో పంజాబ్‌నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యారు. ఆయన పదవీకాలం 2028లో ముగుస్తుంది. లూథియానా వెస్ట్‌నుంచి ఎన్నికైన ఆప్ ఎమ్మెల్యే గుర్‌ప్రీత్‌గోగి గతనెల మరణించడంతో ఉప ఎన్నిక నిర్వహిస్తున్నారు. దీనితో పార్టీ సంజీవ్‌ను బరిలోకి దించింది. ఉప ఎన్నికలు ఆయన గెలిచే అవకాశాలే ఎక్కువ ఉన్నాయి. ఆయన గెలిచి ఆపదవిలో కొనసాగాలనుకుంటే రాజ్యసభ సభ్యత్వాన్ని ఖాళీచేయాలి. అప్పుడు పెద్దల సభలో ఖాళీ అయ్యే ఆస్థానానికి కేజ్రీవాల్‌ను పంపించాలని ఆప్ భావిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే పార్టీ మాత్రం అవన్నీ వందతులేనని కొట్టివేసింది. ఆప్ పంజాబ్ విభాగం ప్రతినిది జగ్దార్‌సింగ్ మాట్లాడుతూ కేజ్రీవాల్‌ను రాజ్యసభకు పంపించే అంశంపై ఏచర్చ జరగలేదని స్పష్టంచేసారు. ప్రతిపక్షాలు ఉద్దేశ్యపూర్వకంగా ఈప్రచారం చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన ఢిల్లీ మంత్రి బిజెపి నేత పర్వేశ్‌సింగ్ వర్మ చేతిలో ఓటమి చవి చూసిన సంగతి తెలిసిందే.

# పునర్విభజనలో దక్షిణాదికి ఒక్కసీటు నష్టం కూడా ఉండదు

## తమిళనాడులో వచ్చేది ఎన్డీయే ప్రభుత్వమే...

## కోయంబత్తూరులో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా



**కోయంబత్తూరు, ఫిబ్రవరి 26:** నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాలకు ఒక్కసీటు కూడా నష్టం ఉండదని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అన్నారు. కేంద్రం నిధుల కేటాయింపులో కూడా దక్షిణాది రాష్ట్రాలపట్ల వివక్ష చూపిస్తోందన్న సిఎం స్టాలిన్ వ్యాఖ్యలపై అమిత్‌షా స్పందించారు. ఇది కేవలం రాష్ట్ర సమస్యలను పక్కదారి పట్టించడానికేనని అన్నారు. ప్రధాని నరేంద్రమోడీ ప్రభుత్వం ఇప్పటివరకూ తమిళనాడుకు 5,08,337 కోట్లు నిధులు అందించిందని 2014నుంచి2024 వరకూ తమిళనాడుకు నిధుల వాటా కేటాయింపులో ఎలాంటి వివక్షలేదని, ముఖ్యమంత్రి స్టాలిన్ పునర్విభజనపై తప్పుడు సమాచారం వ్యాప్తిచేస్తున్నారని ఆరోపించారు. కేవలం తమిళనాడు ఒక్కటే కాకుండా ఏ ఒక్క దక్షిణాది రాష్ట్రం కూడా పార్లమెంటు సీట్లలో కుదింపు ఉండదని, ఒక్కసీటు కూడా నష్టం ఉండదని ప్రోరేటా పద్ధతిలో పునర్విభజన జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని అమిత్‌షా అన్నారు. బిజెపి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఒకవిధమైన జాతి వ్యతిరేకతను తమిళనాడులో వ్యాప్తిచేస్తున్నారని మండిపడ్డారు. తమిళనాడు ప్రభుత్వం 1998 బాంబు పేలుళ్ల కేసు నిందితుడు మాస్టర్ మైండ్ ఎస్ఎబాషా అంత్యక్రియల సమయంలో తమిళనాడు ప్రభుత్వం భారీ భద్రత కల్పించిందని గుర్తుచేసారు. రాష్ట్రంలో డ్రగ్ మాఫియా యధేచ్ఛగా కొనసాగుతోందని అక్రమ మైనింగ్ మాఫియా రాజకీయాలు మొత్తం అవినీతి మయం చేసిందని అన్నారు. అవినీతిలో డిఎంకె నేతలందరూ మాస్టర్స్ డిగ్రీచేసారని ఆయన ఆరోపించారు. రాష్ట్రప్రజలు అనేక సమస్యలతో విసుగుచెందారని, ముఖ్యమంత్రి ఆయన కుమారుడు అవసరంలేని అంశాలను ప్రచారంలోకి తెస్తూ ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారన్నారు. మార్చి ఐదున ఆల్‌పార్టీ సమావేశం ఏర్పాటు చేసిన తమిళనాడు ప్రభుత్వం దక్షిణాదికి అన్యాయంచేస్తే సహించేదిలేదని చెపుతున్నారని, నిజానికి ఒక్కసీటు నష్టం కూడా ఉండదని అన్నారు. వచ్చే ఏడాదిజరిగే అసెంబ్లీ ఎన్నికల్లో తమిళ నాడులో ఎన్డీయే పాలనపగ్గాలు చేపడుతుందని మహారాష్ట్ర, హర్యానా విజయాలకు మించి తమిళనాడులో ఎన్డీయే ఘన విజయం సాధిస్తుందని అన్నారు. ఇదే సందర్భంలో కోయంబత్తూరు నుంచే అమిత్‌షా వర్చువల్‌గా తిరువన్నామలై, రామనాథపురంలలో కూడా పార్టీ కార్యాలయాలను ప్రారంభించారు.

**క్షమించాలి..తమిళంలో మాట్లాడలేకపోతున్నా**

జాతీయ విద్యావిధానంలో భాగమైన త్రిభాషా సూత్రం అమలుపై తమిళనాడుకేంద్ర ప్రభుత్వాలమధ్య వివాదం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. తమిళనాడులోని కోయంబత్తూరులో బిజెపి పార్టీ కార్యాలయం ప్రారంభించేందుకు వచ్చిన అమిత్‌షా మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యంత ప్రాచీనభాష తమిళం అని అన్నారు. అటువంటి గొప్పభాషలో మాట్లాడలేకపోతున్నందుకు తనను క్షమించాలని ఆయన కోరారు. అధికార డిఎంకై ప్రభుత్వంపై ఆయన విరుచుకుపడ్డారు. 2026 ఎన్నికల్లో దేశవ్యతిరేక పార్టీ అయిన డిఎంకే ఓటమి పాలవుతుందని, రాష్ట్రంలో ఎన్డీయే సర్కారు ఖాయమని అన్నారు. చాలా ఏళ్ల తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే సర్కారు ఏర్పాటుచేసామని, మహారాష్ట్ర, హరియాణా, ఢిల్లీప్రజలు బిజెపిపై విశ్వాసంతో అధికారం ఇచ్చారన్నారు.

కుటుంబ రాజకీయాలను అవినీతిని అంతంచేస్తూ 2026లో జరిగే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధిస్తామని ఆశాభావం వ్యక్తంచేసారు. త్రిభాషా సూత్రం కింద జాతీయ విద్యావిధానంలో హిందీ, ఇంగ్లీషు ఒక స్థానిక భాషను నేర్చుకోవాలని కేంద్రం వెల్లడించింది. అయితే తాము ద్విభాషా సూత్రానికే కట్టుబడి ఉంటామని హిందీని బలవంతంగా రుద్దితే ఊరుకోబోమని డిఎంకె చెపుతోంది. ఇదేవిషయమై సిఎం స్టాలిన్ కూడా తమిళభాషకు ప్రజలకు రాష్ట్రానికి నష్టం కలిగించేచర్యలను అనుమతించనని అన్నారు. ఈ వివాదం జరుగుతున్న క్రమంలో తమిళభాషను అమిత్‌షా కీర్తిస్తూ ప్రసంగించడం గమనార్హం.



# తెరుచుకున్న కేదార్‌నాథ్ ఆలయం!

**డెహ్రాడూన్, ఫిబ్రవరి 26:** కేదార్‌నాథ్‌దామ్ తెరుచుకోవడంతో చార్‌ధామ్‌యాత్ర ప్రారంభం అవుతున్నది. శివరాత్రి పర్వదినంనుంచే కేదార్‌నాథ్ ఆలయం తెరుచుకుంటున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు. కేదార్‌నాథ్ ధామ్ దేశంలోని 12 జ్యోతిర్లింగాలలో ఒకటి. ఈ 12 జ్యోతిర్లింగాలు దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్నాయి.

అవి గుజరాత్‌లోని సోమనాథ్ నాగేశ్వర్ ఆలయం, ఆంధ్రప్రదేశ్‌లోని మల్లి ఖార్జున ఆలయం, మధ్యప్రదేశ్‌లోని మహాకాళేశ్వర, ఓంకారేశ్వర ఆలయం, ఉత్తరాఖండ్‌లోని కేదార్‌నాథ్ ఆలయం, మహారాష్ట్రలోని భీమశంకర, త్రయంబకేశ్వర ఆలయం, యూపిలోని కాశీ విశ్వనాథ ఆలయం జార్ఖండ్‌లోని వైద్యనాథ ఆలయం తమిళనాడులోని రామేశ్వరం మహారాష్ట్రలోని ఘష్ణేశ్వర్ ఆలయాలు ఉన్నాయి. కేదార్‌నాథ్ ధామ్ ఉత్తరాఖండ్‌లోని నాలుగు ధామ్‌లలో ఒకటి. కేదార్‌నాథ్ ఆలయం రుద్రప్రయాగ జిల్లాలోని గౌరికుండ్‌కు 16 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ పురాతన ఆలయానికి సంబంధించిన ప్రస్తావన మహాభారత కాలంలోనే కనిపిస్తుంది. ఈ ఆలయాన్ని ఆదిగుర శంకరాచార్యులు 8-9 శతాబ్దాల మధ్యకాలంలో నిర్మించారని చెపుతారు.

# జీవితకాలం వేటు అనేది పార్లమెంటు పరిధిలోనిదే!

## సుప్రీంకోర్టుకు కేంద్రం అఫిడవిట్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:** జైలుశిక్షపడిన రాజకీయ నాయకులను మళ్లీ ఎన్నికల్లో పోటీచేయకుండా జీవితకాలం వేటు వేయాలన్న పిటిషన్‌ను కేంద్రం వ్యతిరేకించింది. ఇలాంటి అనర్హత వేటు అనేది పూర్తిగా పార్లమెంటు పరిధిలో ఉంటుందని వాదించింది. ఇందుకు సంబంధించి కోర్టులో అఫిడవిట్ దాఖలుచేసింది. సుప్రీంలో దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యంలో జైలుశిక్ష పడిన నాయకులు మళ్లీప్రత్యక్ష ఎన్నికల్లోను, రాజకీయాల్లోను పోటీ చేయకుండా ఉండేవిధంగా నిషేధం ప్రకటించాలని డిమాండ్‌చేసిన సంగతి తెలిసిందే. పార్లమెంటు ప్రత్యేక చట్టంరూపొందించాలని ఆదేశించే అధికారం సుప్రీంకు ఉందని, అయితే ఈ వ్యవస్థ మొత్తం పార్లమెంటరీ వ్యవస్థపరిధిలోనిదని కేంద్రం తన అఫిడవిట్‌లో వెల్లడించింది.

జీవితకాలం వేటు అని సరైనదే కానీ అయితే ఈ అంశం పూర్తిగా పార్లమెంటు పరిధిలోనిదని అఫిడవిట్‌లో కేంద్రం ప్రకటించింది. ఒక నిర్దిష్ట సమయంపాటు వేసిన జరిమానా విధించడం సబబేకాని అనవసర వేధింపులు ఉండకూడదని కేంద్రం తన వాదనను వినిపించింది. జరిమానాలు అనేవి నిర్దిష్ట సమయం పాటు ఉండాలన్నదే తమ అభిమతమని కొంతకాలం లేదా స్పష్టమైన కాలాన్ని పేర్కొంటూ విధించడం పార్లమెంటరీ వ్యవస్థలో కొనసాగుతున్నట్లు తెలిపింది. ప్రస్తుతం ఉన్న విధానాన్ని మార్పిడి చేస్తే ప్రజాస్వామ్య వ్యవస్థను కించపరిచి నట్లవుతుందని అన్నారు. న్యాయవాది అశ్వినికుమార్ ఉపాధ్యాయ్ ఇందుకు సంబం ధించి పిటిషన్ దాఖలుచేసారు.

శిక్షలుపడిన నేతలను జీవిత కాలంపాటు నిషేధం విధిస్తూ ఆదేశాలు ఇవ్వాలని ఆయన పిటిషన్ దాఖలు చేసారు. ఎంపి, ఎమ్మెల్యే లపై ఉన్న కేసులు సత్వరమే విచారణ జరిపించి దోషులని తేలితే వెంటనే శిక్షలుపడేలా చేయాలని ఆయన కోరారు. ప్రజాప్రాతినిధ్య చట్టం 1951లోని సెక్షన్ 8(1) ప్రకారం ఆరేళ్ల పాటు బహిష్కరించవచ్చని ఉన్నదని నాయకుడికి శిక్షపడిన తేదీ నుంచి ఆరేళ్లపాటు బహిష్కరణ ఉంటుందని, ఉత్తర్వులు జారీచేసిన రోజునుంచే ఆరేళ్లపాటువర్తిస్తుందని కేంద్రంవాదనలు వినిపించింది. జీవితకాలం నిషేధంఅనేది చాలాఎక్కువ మొత్తం శిక్ష అని నేరస్తులకు శిక్షలు ఉండాలే కానీ ఆవ్యవస్థమొత్తం పార్లమెంటుపరిధిలోనే ఉంటుందని కేంద్రం వాదనలు వినిపించింది.

# 'గ్రేట్ పేట్రియాటిక్ వార్' వార్షికోత్సవానికి ప్రధాని మోడీ!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:** ప్రధాని నరేంద్రమోడీ మరోసారి రష్యాలో పర్యటించేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. అక్కడ జరగనున్న గ్రేట్ పేట్రియాటిక్ వార్ 80వ వార్షికోత్సవ పరేడ్‌లో ఆయన పాల్గొనే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఈ విషయాన్ని అక్కడి వార్తా సంస్థ టాస్ వెల్లడించింది. టాస్ ప్రకారం మే 9న మాస్కోలోని రెడ్ స్క్వేర్ వద్ద గ్రేట్ పేట్రియాటిక్ వార్ 80వ వార్షికోత్సవం జరగనుంది. ఈ కార్యక్రమానికి మోడీ హాజరయ్యే అవకాశాలు ఉన్నాయి. భారత సైనికదళం సైతం కవాతు నిర్వహించనున్నట్లు సమాచారం. అయితే దీనిపై విదేశాంగ శాఖ ఏ ప్రకటన చేయలేదు. ఇక ఈ పరేడ్‌కు వివిధ దేశాల అధినేతలను ఆహ్వానిస్తున్నట్లు క్రెమ్లిన్ అధికార ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ పేర్కొన్నారు. ఇదిలాఉండగా గతేడాది అక్టోబర్‌లో మోడీ రష్యాలో పర్యటించారు. కజన్ వేదికగా జరిగిన 16వ బ్రిక్స్ శిఖరాగ్రసదస్సులో ఆయన పాల్గొన్నారు. ఆ దేశాధ్యక్షుడు పుతిన్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ సహా పలుపవురు దేశాధినేతలతో మోడీ చర్చలు జరిపారు. బ్రిక్స్ సదస్సులో ప్రసంగించిన మోడీ దౌత్యం, చర్చలకు భారత్ మద్దతిస్తుందని, యుద్ధానికి కాదని పునరుద్ఘాటించారు. రష్యా, ఉక్రెయిన్ యుద్ధం, పశ్చిమాసియాలో కల్లోల పరిస్థితులు, ఆర్థిక అస్థిరత, వాతావరణ మార్పులు, ఉగ్రవాదం వంటి పలు సమస్యలపై ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య యుద్ధం మొదలై మూడేళ్లు పూర్తయింది. ఈ నేపథ్యంలో ఇరుదేశాల మధ్య శాంతి నెలకొల్పేందుకు అమెరికాతో సహా పలు దేశాలు కృషిచేస్తున్నాయి. ఈక్రమంలో మోడీ మాస్కోలో పర్యటనకు వెళ్లడం గమనార్హం.



# సూడాన్‌లో కుప్పకూలిన సైనిక విమానం

## 46 మంది దుర్మరణం

**ఖర్తౌమ్, ఫిబ్రవరి 26:** సూడాన్‌లో మంగళవారం ఘోరవిమాన ప్రమాదం చోటుచేసుకుంది. వాడిసయిద్నా వైమానిక స్థావరం నుంచి ఓ సైనిక విమానం టేకాఫ్ అయిన కాసేపటికే నివాసాల మధ్య కుప్పకూలింది. ఈ ఘటనలో 46 మంది సైనిక సిబ్బందితోపాటు పలువురు పౌరులు సైతం ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలో పది మందికిపైగా గాయపడినట్లు అధికారులు బుధవారం వెల్లడించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు. అయితే, ఈప్రమాదానికి గల కారణాలు మాత్రం తెలియరాలేదని.. ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని తెలిపారు. ఘటనా స్థలంలో ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. సూడాన్‌పై పట్టు కోసం సైన్యం, పారామిలిటరీ రాపిడ్ సపోర్ట్ ఫోర్సు (ఆర్‌ఎస్‌ఎఫ్) మధ్య కొనసాగుతున్న అంతర్యుద్ధం ఇటీవల తీవ్రరూపం దాల్చింది. ఈ నేపథ్యంలో న్యాలా ప్రాంతంలో ఇటీవల ఓ సైనిక విమానాన్ని కూల్చివేసినట్లు డార్ఫర్ పశ్చిమ ప్రాంతాన్ని నియంత్రిస్తున్న ఆర్‌ఎస్‌ఎఫ్ ప్రకటించింది. అయితే ప్రస్తుత ప్రమాదానికి ఈ ఘర్షణలకు సంబంధం ఉందా? అనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోంది.

# ఎలాన్ మస్క్ పౌరసత్వం రద్దు!

## ఆ దిశగా కెనడా అడుగులు



**ఒట్టావా, ఫిబ్రవరి 26:** అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీరుతో గుర్రుగా ఉన్న జస్టిన్ ట్రూడో ప్రభుత్వం తాజాగా డోజ్ సారథి మస్క్‌పై చర్యలకు ఉపక్రమించింది. ఈ మేరకు విదేశీ ప్రభుత్వంతో కలిసి కెనడా సార్వభౌమత్వాన్ని తుడిచిపెట్టడానికి యత్నించారంటూ ఆయన ఆరోపణలు చేస్తూ హౌస్ ఆఫ్ కామన్స్‌లో ఓ పిటిషన్ దాఖలైంది దీంతో మస్క్ కెనడా పౌరసత్వాన్ని, పాస్‌పోర్టును రద్దు చేయాలన్న అంశాన్ని పరిశీలిస్తోంది.

ఇప్పటికే ఈ పిటిషన్‌పై 2,82,037 మంది కెనడా పౌరులు సంతకాలు చేశారు. ప్రధాని జస్టిన్ ట్రూడోను ఉద్దేశించిన ఈ పిటిషన్ జూన్ 20 వరకు ఓపెన్‌గా ఉంటుంది. రచయిత క్యూలియా రీడ్, ఎన్డీపి పార్లమెంట్ సభ్యుడు చార్లే ఆంగుస్ దీనిని తయారు చేశారు. కెనడా జాతీయ ప్రయోజనాలను దెబ్బతీసేలా మస్క్ చర్యలు ఉన్నాయని దానిలో ఆరోపించారు. 'ప్రస్తుతం మస్క్ విదేశీ ప్రభుత్వంలో భాగస్వామిగా అయ్యారు. కెనడా సార్వభౌమత్వంపై దాడికి యత్నించారు' అని ఆ పిటిషన్‌లో ఆరోపించారు. దీనిపై మస్క్ స్పందించారు.

'కెనడా నిజమైన దేశం కాదు' అని ఎక్స్‌లో పోస్టు చేసి.. ఆ తర్వాత దానిని డిలీట్ చేశారు. తమ దేశ పౌరుడు ఏదైనా మోసానికి పాల్పడినా.. ఇమిగ్రేషన్ శాఖకు తప్పుడు సమాచారం తెలియజేసినా పౌరసత్వాన్ని రద్దు చేసే అధికారం కెనడా ప్రభుత్వానికి ఉంది. టెస్లా సిఇఒ ఎలాన్ మస్క్‌కు ఇప్పుడు దక్షిణాఫ్రికా పౌరసత్వం ఉంది. అక్కడే ఆయన జన్మించారు. 1989లో వారి కుటుంబం కెనడా వలస రావడంతో అక్కడ సిటిజన్‌షిప్ వచ్చింది. ఆ తర్వాత 2002లో అమెరికా వాసిగా మారారు. ట్రంప్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అమెరికా-కెనడా మధ్య ఉద్రిక్తతలు పెరిగిపోయాయి. కొన్నాళ్లుగా ట్రంప్ కెనడాను 51వ రాష్ట్రంగా పేర్కొంటోంది. దీనికి తోడు ఆ దేశాన్ని బెదరిస్తూ అదనపు టారిఫ్‌లు విధిస్తున్నట్లు ప్రకటించిన విషయం విదితమే.

## మహాకుంభమేళాలో పాల్గొనని ఉద్ధవ్‌ఠాక్రే, రాహుల్‌ను

# హిందూ ఓటర్లు బహిష్కరించాలి

## కేంద్ర మంత్రి రాందాస్ అథవాలె వివాదాస్పద వ్యాఖ్యలు!



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ, శివసేన చీఫ్ ఉద్ధవ్ ఠాక్రేలపై కేంద్ర మంత్రి రాందాస్ అథవాలె వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. రాహుల్‌గాంధీ, ఉద్ధవ్ ఠాక్రే మహాకుంభమేళాను సందర్శించకుండా హిందూ సమాజాన్ని అవమానపరిచారన్నారు. అందుకుగాను హిందూ ఓటర్లు వారిని బహిష్కరించాలని, ఎన్నికల్లో వారి పార్టీలకు ఓట్లు వేయవద్దని అన్నారు. తరచూ సమావేశాల్లో హిందుత్వం గురించి మాట్లాడే ఠాక్రే ఈ విధంగా ప్రవర్తించడం సరైన చర్య కాదని మండిపడ్డారు. ఈ విషయంలో వారు కనీసం ప్రజల మనోభావాలను పరిగణనలోకి తీసుకోవాల్సిందని వ్యాఖ్యానించారు.

ఇటీవల జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో హిందూ ఓటర్లు కాంగ్రెస్ పార్టీకి, ఉద్ధవ్ ఠాక్రేకి తగిన గుణపాఠం చెప్పినా వారి తీరులో ఎటువంటి మార్పులు లేదని దుయ్య బట్టారు. జనవరి 12న ప్రయాగ్‌రాజ్‌లో మొద లైన మహాకుంభమేళా నేటితో ముగియనుంది. ఈ ఆధ్యాత్మిక వేడుకలో కోట్లాదిమంది భక్తులతో పాటు పలువురు రాజకీయ నేతలు, వ్యాపార, సినీ ప్రముఖులు పెద్ద ఎత్తున పాల్గొని పుణ్య స్నానాలు ఆచరించారు.

# సుందర్బనిలో ఆర్మీ కాన్వాయ్‌పై మిలిటెంట్ల కాల్పులు

**శ్రీనగర్,ఫిబ్రవరి 26:** జమ్ముకాశ్మీర్‌లోని రాజౌరి జిల్లాలోని సుందర్బని ప్రాంతంలోమిలిటెంట్లు ఆర్మీ వాహనంపై కాల్పులుజరిపారు. ఆర్మీ కాన్వాయ్‌లో భాగంగా ఉన్న ఈ వాహనంపై మిలిటెంట్లు ఒక్కసారిగా కాల్పులకు తెగబడ్డారు. సుందర్బని ప్రాంతంలోని ఫాల్ గ్రామంలో ఈసంఘటన జరిగింది. అయితే ఎలాంటి ప్రాణహాని జరిగినట్లు లేదని ఆర్మీ స్పష్టం చేసింది. ఉగ్రవాదులు సమీపంలోని అడవిలో నక్కి ఉన్నారని, కొన్ని రౌండ్లు ఆర్మీ వాహనంపై కాల్పులు జరిపారని ఆర్మీ వెల్లడించింది. ఈప్రాంతనుంచే మిలిటెంట్లు చొరబడుతుంటారని అందుకే ఇక్కడ గస్తీ ముమ్మరం చేసామని, కాన్వాయ్ గాలింపుచర్యల్లో ఉన్నందువల్లనే మిలిటెంట్లు ఈ కాల్పులకు తెగబడినట్లు జాయింట్ ఆపరేషన్ అధికారులు చెపుతున్నారు. అయితే ఆర్మీకూడా ప్రతిగా కాల్పులుజరిపింది. అంతేకాకుండా కాల్పులు వస్తున్నవైపు దూసుకు వెళ్లిన ఆర్మీ వారిని మట్టుబెట్టేందుకు ఆప్రాంతం చుట్టుముట్టారు. ఈప్రాంతం మొత్తం తమ అధీనంలోకి తీసుకుని కార్డన్ సర్చ్ చేస్తోంది. తదుపరి వివరాలు అందాల్సి ఉంది.

# రన్‌వేపైకి ఏకకాలంలో రెండు విమానాలు



## తృటిలో తప్పిన ప్రమాదం

**చికాగో, ఫిబ్రవరి 26:** అమెరికాలోని చికాగోలో పెను విమానప్రమాదం తప్పింది. మిడ్‌వే ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో రెండు విమానాలు దాదాపు ఢీకొనబోయాయి. అయితే పైలట్ అప్రమత్తతతో తృటిలో ప్రమాదం తప్పింది. మంగళవారం ఉదయం 8.50 గంటల సమయంలో సౌత్‌వెస్ట్ ఎయిర్‌లైన్స్ విమానం 2504 ఒమాహానుంచి చికాగో మిడ్‌వే ఎయిర్‌పోర్టుకు చేరుకుని రన్‌వేపై ల్యాండ్ అయ్యేందుకు సిద్ధమైంది. విమాన చక్రాలుకూడా రన్‌వేకి తాకాయి.

ఇక అదే సమయంలో రన్‌వేపై ఒక ప్రైవేటు జెట్ ఉన్నట్టుండి ఆ విమానానికి అడ్డంగా వచ్చింది. దీన్ని గమనించిన సౌత్‌వెస్ట్ ఎయిర్‌లైన్స్ పైలట్ వెంటనే అప్రమత్తం అయి విమానాన్ని టేకాఫ్ తీసుకున్నారు. దీనితో పెనుప్రమాదం తప్పినట్లయింది. ఈ దృశ్యాలు ఇపుడు నెట్టింట వైరల్ అయ్యాయి.

## తులసి కోటను ప్రతిష్టించిన ఆడారి మాలతి..

**ఎలమంచిలి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:**

పట్టణంలోని పాత వీధి రామాలయం వద్ద బుధవారం తులసి కోటను ప్రతిష్టించిన విశాఖ డైరీ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ సతీమణి ఆడారి మాలతి. బుధవారం మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా రామాలయం వద్ద తులసి కోటను ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామాలయ కమిటీ సభ్యులు నాగరాజు ,భక్తులు పాల్గొన్నారు.

# గురువు దైవంతో సమానం

**విశాఖపట్నం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:**

శ్రీనగర్ శ్రీసత్యానంద విశ్వవిహార్లో మహాశివరాత్రి ఉత్సవాన్ని, భగవాన్ శ్రీ సత్యానంద మహర్షి వారి 113వ జయంతిని ఆశ్రమ నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా పరమేశ్వరునికి అభిషేకములు , మహా మృత్యుంజయ హోమం , భగవన్నామ సంకీర్తనలు , పాదుకా పూజలు సాంప్రదాయ రీతిలో నిర్వహించారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ " గురువందనం " అనే అంశంపై ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు . ఈ సందర్భంగా ఆయన భక్తులను ఉద్దేశించి ప్రసంగిస్తూ గురువు దైవంతో సమానమని గురువును ఆశ్రయించడం ద్వారా ఆధ్యాత్మిక జ్ఞానం కలుగుతుందన్నారు . పరమాత్ముని పరిపూర్ణమైన తత్వాన్ని తెలపగలిగే శక్తి ఒక గురువుకు మాత్రమే ఉందన్నారు . గురువును ఆశ్రయించడం ద్వారా భక్తితో పాటు పరిపూర్ణమైన జ్ఞానం లభించడమే కాకుండా దైవానుగ్రహం కలుగుతుందని తెలిపారు . ప్రతి ఒక్కరూ నిరంతరం భగవన్నామం చేస్తూ జీవితాలను సార్ధక చేసుకోవాలన్నారు . ఈ కార్యక్రమంలో శ్రీ సత్యానంద విశ్వవిహార్ నిర్వాహకులు మాతాజీ సునంద , బ్రహ్మచారి శ్రీనివాస్ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు . విచ్చేసిన వారందరికీ తీర్థ ప్రసాదములను అన్నప్రసాదము అందజేశారు .

## ఎన్నికలను విజయవంతంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్

**అనకాపల్లి, ఫిబ్రవరి 26, ప్రభాత వార్త :**

ఎన్నికలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ పోలింగు అధికారులకు తెలిపారు. శుక్రవారం స్థానిక జి.వి.ఎం.సి. హైస్కూలులో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ నియోజకవర్గ శాసనమండలి ఎన్నికల పోలింగు సామగ్రి పంపిణీ కేంద్రాన్ని జిల్లా కలెక్టరు పరిశీలించారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియకు సంబంధించి సిబ్బంది అందరికీ శిక్షణ అందించడం జరిగిందని, ఎటువంటి ఇబ్బందులు రాకుండా ఎన్నికలను విజయవంతంగా నిర్వహించాలన్నారు. ప్రజాస్వామ్యానికి ఎన్నికలు ఎంతో విలువైనవని, ఎన్నికల ప్రక్రియలో మీ సేవలు చాలా ముఖ్యమని తెలిపారు. ఎన్నికల సామగ్రి తీసుకున్న సిబ్బంది అన్నీ సరిగా ఉన్నది తనిఖీ చేసుకోవాలని తెలిపారు. ఓటర్లు అందరూ చదువుకున్నవారేనని, ఓటింగు పట్ల అవగాహన కలిగినవారేనని, అందువల్ల ఎటువంటి యిబ్బందులు రావని, సిబ్బంది అందరూ సమన్వయంతో పోలింగు విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టరు తెలిపారు. పోలింగు సిబ్బంది పోలింగు కేంద్రాలకు వెళ్లుటకు, తిరిగి తీసుకొని వచ్చుటకు వాహనాలు ఏర్పాటు చేయడం జరిగిందని, రూటు వారీగా వారిని తీసుకువెళ్లి, పోలింగు అనంతరం తిరిగి తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. పోలింగు సిబ్బందికి కావలసిన భోజన, వసతి ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలియజేసారు. పోలింగు అనంతరం జివిఎంసి హైస్కూలు లో ఏర్పాటుచేసిన రిసెప్షను సెంటరులో బ్యాలెట్ బాక్సులు, మెటీరియల్ జాగ్రత్తగా అందజేయాలన్నారు. జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు పర్యవేక్షణలో పోలింగు సామగ్రి పంపిణీ చేసారు. పోలింగ్ మెటీరియల్ పంపిణీ కొరకు 10 కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లాలో 24 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా, ప్రతి పోలింగ్ కేంద్రానికి ఒక పోలింగు ఆఫీసర్, ఒక అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్ మరియు ఇద్దరు ఇతర పోలింగ్ అధికారులు, సిబ్బందిని నియమించుట జరిగింది. అలాగే ప్రతి పోలింగ్ కేంద్రానికి ఒక మైక్రో అబ్జర్వర్ ని నియమించుట జరిగింది. ప్రతి పోలింగ్ కేంద్రములో లోపల మరియు బయట 2 వెబ్ కెమరాలు ఏర్పాటు చేసి, పోలింగ్ ప్రక్రియ అంతటిని వెబ్ కాస్టింగ్ చేసి, దీనిని పర్యవేక్షించుటకు కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసారు. పోలింగ్ రోజున ప్రతి రెండు గంటలకు పోలింగ్ శాతం రిపోర్ట్ తీసుకొనుటకుగాను కలెక్టరు కార్యాలయంలో ఏర్పాట్లు చేయడం జరిగింది. 24 పోలింగ్ కేంద్రాలకు 10 సెక్టార్ ఆఫీసర్లు మరియు 10 మంది రూట్ ఆఫీసర్లను నియమించారు. ఓటర్లు తమ ఓటుహక్కును ప్రశాంతంగా వినియోగించుకొనుటకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటర్లకు మంచినీరు, ఎండ తగులకుండా టెంట్లు ఏర్పాటు చేయడం జరిగింది. పంపిణీ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారులు షేక్ ఆయిషా, వి.వి.రమణ, కలెక్టరు కార్యాలయ పరిపాలనాధికారి బి.వి.రాణి, ఎలక్షన్ సెక్టను సూపరింటెండెంటు ఎస్.ఎస్.వి.నాయుడు, తహశీల్దార్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## 'విశ్వ గురు అర్చక ఐకాన్' చిన్నస్వామిని సత్కరించిన పీలా గోవింద్ సత్యనారాయణ

**అనకాపల్లి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:**

మహాశివరాత్రి సందర్భంగా శ్రీభోగలింగేశ్వరుని దర్శనానికి వచ్చిన విశ్వ గురు అర్చక ఐకాన్ అవార్డు గ్రహీత పేరూరి చిన్నస్వామిని మాజీ ఎమ్మెల్యే పీల గోవింద సత్యనారాయణ బుధవారం సత్కరించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు మండలి చైర్మన్ ఎస్.ఎఫ్.ఐ సత్యనారాయణ, ధర్మకర్తలందరూ పాల్గొన్నారు. ఇదిలా ఉండగా మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం నగరంతో పాటు శివారు ప్రాంతాల్లో కూడా శివాలయాలన్ని భక్తులతో కిటకిటలాడడమే గాక శివనామస్మరణతో కోలాహలంగా మారాయి. హర హర మహాదేవ శంభో శంకర అంటూ శివనామస్మరణతో శైవ క్షేత్రాలన్నీ మారుమోగాయి. ఈ సందర్భంగా భోగలింగేశ్వర స్వామి ఆలయంలో తెల్లవారుజాము నుంచే ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు భక్తులు తరలివచ్చారు. ఆయా ప్రాంతాల్లో ఉన్న శివాలయాలన్నింటిలో భక్తులు చేరుకొని, భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆయా గ్రామాలలో తీర్థ మహోత్సవ కార్యక్రమాలు కూడా జరగనున్నాయి. . శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పలు ఆలయాల వద్ద అన్న సంతర్పణ కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.



**శ్రీ భోగ లింగేశ్వర స్వామి ఆలయంలో పోటెత్తిన భక్తులు**

మహా శివరాత్రి ని పురస్కరించుకుని గవరపాలెం శ్రీ భోగ లింగేశ్వర స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. తెల్లవారుజామున 4 గంటల నుండి భక్తులు క్యూ లైన్ లో స్వామివారిని దర్శించు కోవడానికి విచ్చేసారని దేవస్థానం చైర్మన్ కాంద్రేగుల సత్యనారాయణ తెలిపారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవస్థానం ఈవో బి.మురళీకృష్ణ పర్యవేక్షణలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసారు. భక్తులు శివనామస్మరణతో స్వామివారి దర్శనం చేసుకున్నారు. స్వామివారిని అర్బన్ ఫైనాన్స్ మౌలిక సదుపాయాల కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, డిఆర్ఓ వైయస్ సత్యనారాయణ దంపతులు, డీఎస్పీ శ్రావణి, న్యాయమూర్తి ఏ రమేష్, జీవీఎంసీ కమిషనర్ బీవీ రమణ తదితరులు దర్శనం చేసుకున్నారు. అనంతరం శాలువాతో వారిని సత్కరించి ప్రసాదం అందించారు. భక్తుల ఆర్థిక సహాయంతో ప్రసాదం వితరణ చేయడం జరిగిందని, ఎస్.డి గ్రూపు అధినేత కాంద్రేగుల శ్రీరామ్ ఆర్థిక సహాయంతో దేవాలయం ప్రాంగణం పూల అలంకారణ చేయడంతో నూతన శోభతో ఆలయం భక్తులకు కనువిందు చేసింది. భక్తులకు మంచినీటి సౌకర్యం ధర్మకర్తలు మద్దాల నారాయణరావు, పెంటకోట గణేష్ కుమార్, రాపేటి సంతోష్ కుమార్, మల్ల సూరిబాబు, బురచాకలి నాగేశ్వరరావు, దూలం సత్యవతి ఏర్పాట్లు పర్యవేక్షించారని చైర్మన్ సత్యనారాయణ తెలిపారు.

## శివ నామస్మరణతో మారుమోగిన శివాలయాలు..

**విశాఖపట్నం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త**

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా జగదాంబ జంక్షన్ సమీపంలోని శ్రీ విశ్వేశ్వర స్వామి వారి దేవస్థానం భక్తులతో పోటెత్తింది. బుధవారం తెల్లవారుజాము నుండి భక్తులు పెద్ద సంఖ్యలో బారులుదీరి శ్రీ విశ్వేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. శ్రీ స్వామివారికి విశేష అర్చనలు నిర్వహించారు రావిచెట్టు వద్ద మహిళలు దీపాలు వెలిగించి పరమశివుడ్ని ఆరాధించారు. ఆలయ మేనేజర్ అడపా దేవుళ్ళు,ఫెస్టివల్ ఆఫీసర్ కీర్తి శ్రీనివాసరావులు భక్తులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు మరోవైపు పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాట్లు చేశారు. మహాశివరాత్రి సందర్భంగా ఆలయాన్ని అధునాతన విద్యుత్ దీపాలతో అలంకరించారు.మామిడి తోరణాలతో ప్రవేట్ ద్వారాన్ని ముస్తాబు చేశారు. వేద మంత్రాల మధ్య శ్రీ విశ్వేశ్వర స్వామికి రుద్రాభిషేకాలు నిర్వహించారు.

## ఉరి వేసుకుని బాలుని మృతి

**విశాఖపట్నం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:**

తల్లిదండ్రులు మందలించడంతో మనస్తంతో మృతి కంచరపాలెం మెట్టు కొత్త రెడ్డి కంచరపాలెంలో దాసరి యార్ని బాబు( 15) ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిసింది కేవీస్కూల్లో 9 వ తరగతి చదువుతున్న ఎర్రి బాబు తల్లిదండ్రులు మూడు రోజుల నుంచి స్కూలుకు వెళ్లడం లేదని మందలించడంతో మనస్థాపం చెంది బుధవారం సాయంత్రం సుమారు 6:30 గంటలకు తన ఇంటి ముందు ఉన్న బాత్రూంలో లోపల గడి వేసుకొని నైలాన్ తాడు తో ఉరి వేసుకొని చనిపోయాడు. కంచరపాలెం సిఐ సంఘటన స్థలం చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# టిఎస్సార్ ఆధ్వర్యంలో వైభవంగా 40 వ మహా కుంభాభిషేకం





ా మహా శివరాత్రి నాడు మహా కుంభాభిషేకం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సామాజిక సేవలు అందించడం పుణ్య కార్యంగా భావించి విశాఖలో అనేక కార్యక్రమాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు.మహా కుంభాభి షేకం సందర్భంగా ఆర్.కే.బీచ్ తీరానికి పెద్దసంఖ్యలో భక్తులు తరలివచ్చారు.ఈ నేపథ్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమానికి నగర ప్రముఖులు హాజరయ్యారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు పటిష్టమైన భద్రత..!

సంఘటనలు జరగకుండా ఎన్నికలు పారదర్శకముగా, ప్రశాంతముగా జరిగేలా పటిష్ఠమైన భద్రతా చర్యలు ఏర్పాటుకు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.అలాగే ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో పోలింగు బూతులను స్టేషన్ హౌస్ ఆఫీసర్లు తహసీల్దార్ పర్యవేక్షణ లో సందర్శించి అక్కడి భద్రత మరియు ఇతర ఏర్పాట్లను తనిఖీ చేయాలని కోరారు.ఎన్నికల సమయంలో పోలింగ్ బూతుల వద్ద కట్టుదిట్టమైన భద్రత ఉండేలా అధికారులను సూచించారు.

**స్టేషన్ సిఐ లకు సూచనలు..!**

సిపి శంఖబ్రత బాగ్చీ కమిషనరేట్ పరిధిలో ఉన్న స్టేషన్ హౌస్ ఆఫీసర్లతో పలు సూచనలు చేసారు.తమ పరిధిలో ఉన్న పోలింగ్ కేంద్రాలను సందర్శించి, పూర్తి అవగాహనా కలిగి ఉన్న విషయాన్నీ నిర్ధారించుకున్నారు.అనంతరం డి.సి.పి లను తమ జోన్ లలో పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేయనున్న బందోబస్తు పై ఆరా తీశారు, పోలింగ్ సమయంలో పోలింగ్ మెటీరియల్ తీసుకెళ్ళు వాహనాలకు ఉండవలసిన ఎస్కార్ట్ లు,రూట్లు,స్ట్రైకింగ్ ఫోర్స్,స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ ల సంఖ్య పై అధికారులతో చర్చించారు,అదనముగా ఉండవలసిన రిజర్వు ఫోర్సులు వాటిని ఏయే జోన్లకు కేటాయించాలో ప్రణాళిక అందజేశారు.నగరంలో ఉన్న చెక్ పోస్టుల పనితీరుపై అరా తీశారు.ఎన్నికల జరుగు ముందు రోజు నుండి పోలింగ్ పూర్తి అయిన తరువాత మరియు ఓట్ల లెక్కింపు రోజు కౌంటింగ్ పూర్తి అయ్యే వరకూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ఎన్నికలు పారదర్శకముగా మరియు ప్రశాంతముగా జరిగేలా పటిష్ఠమైన భద్రతా చర్యలు ఏర్పాటుకు తగిన ఆదేశాలను సంబంధిత అధికారులను ఇచ్చారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

ఇదిలా ఉండగా శ్రీకాకుళంలో మొత్తం 5,035 మంది ఓటర్లు ఉండగా వారిలో పురుషులు 3,416, మహిళలు 1,619 ఉన్నారని తెలిపారు. విజయనగరంలో 3,270 మంది పురుషులు, 1,953 మంది మహిళలు కలిసి 5,223 మంది ఓటర్లు ఉన్నారన్నారు. పార్వతీపురంలో 1,574 మంది పురుషులు, 759 మంది మహిళలు వెరసి 2,333 మంది, అల్లూరి సీతారామరాజు జిల్లాలో మొత్తం 1,488 మంది ఓటర్లు ఉండగా వారిలో పురుషులు 920, మహిళలు 568 మంది ఉన్నారని చెప్పారు. విశాఖపట్టణంలో 2,539 మంది పురుషులు, 2,990 మహిళలు వెరసి 5,529 మంది ఓటర్లు ఉన్నట్లు వివరించారు. అనకాపల్లి జిల్లాలో 2,885 మంది ఓటర్లు ఉండగా వారిలో 1,789 మంది పురుషులు, 1,096 మంది మహిళలు ఉన్నట్లు పేర్కొన్నారు. పోలింగ్ గురువారం ఉదయం 8 గంటల నుంచి నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు జరగనుందని, దీనికి సంబంధించిన అన్ని రకాల ప్రక్రియలను అధికార యంత్రాంగం మొదలు పెట్టిందని విశాఖపట్టణం జిల్లా కలెక్టర్, రిటర్నింగ్ అధికారి ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం అన్ని రకాల చర్యలు చేపట్టామన్నారు. మార్చి 3వ తేదీన కౌంటింగ్ ప్రారంభమవుతుందని, 08వ తేదీతో ఎన్నికల ప్రక్రియ ముగుస్తుందని స్పష్టం చేశారు. పోలింగ్ మెటీరియల్ పంపిణీ చేసేందుకు అనువుగా ఏయూ ఇంజనీరింగ్ కళాశాల పరిధిలో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలు ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. గురువారం సాయంత్రం 6.00 గంటల నుంచి పోలింగ్ సిబ్బంది నుంచి రిసెప్షన్ కేంద్రం వద్ద మెటీరియల్ స్వీకరిస్తారని పేర్కొన్నారు. మెటీరియల్ ను, సిబ్బందిని తరలించేందుకు అనువుగా తగినన్ని వాహనాలను అందుబాటులో ఉంచామని వెల్లడించారు. అన్ని జిల్లాలకు తగినంత మెటీరియల్ సిద్ధం చేశామని పేర్కొన్నారు. ఎన్నికలను సజావుగా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు అన్ని రకాల చర్యలు తీసుకున్నామని, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా తగినంత మందిని నియమించామని చెప్పారు. పోలింగ్ కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ ఏజెంట్లు, సిబ్బందితో పాటు ఓటర్లు కూడా పోలింగ్ కేంద్రం లోపలికి సెల్ ఫోన్లు తీసుకెళ్లరాదని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. హోటళ్లు, లాడ్జిలు, ఫంక్షన్ హాళ్లలో ముందస్తు తనిఖీలు నిర్వహిస్తామని, అనుమానిత వ్యక్తులు ఉంటే చర్యలు తీసుకుంటామని చెప్పారు. సైలెంట్ పిరియడ్ అమల్లో ఉన్న సమయంలో బయట జిల్లాల వ్యక్తులు ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గంలో ఉండరాదని స్పష్టం చేశారు. సమావేశంలో ఏఆర్వో, జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, తూర్పు ఏసీపీ మూర్తి పాల్గొన్నారు.

ఇది ఇలా ఉండగా ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఏయూలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ వద్ద పోలింగ్ మెటీరియల్ పంపిణీ ప్రక్రియను జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ బుధవారం పరిశీలించారు. అలాగే ఏయూ ఇంజనీరింగ్ కళాశాల పరిధిలోని ఈఈఈ బ్లాక్ లో ఏర్పాటు చేస్తున్న కౌంటింగ్ కేంద్రాన్ని బుధవారం ఉదయం సహాయక రిటర్నింగ్ అధికారి బీహెచ్ భవానీ శంకర్ తో కలిసి జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్.

## మామిడిలోవలో వృద్ధురాలు అదృశ్యం

**ఆనందపురం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :**



ఆనందపురం మండలంలోని మామిడిలోవ పంచాయతీ సత్తరువు ప్రాంతానికి చెందిన ఓ వృద్ధురాలు అదృశ్యమైనట్టు ఆనందపురం పోలీసులకు బుధవారం ఫిర్యాదు అందింది. సీఐ చింతా వాసు నాయుడు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మునుకొండ లక్ష్మి అనే వృద్ధురాలు భర్త అప్పారావు మరణించడంతో ఆమె సత్తరువు వద్ద ఉంటున్న తన చెల్లెలు అయిన సాకూరి అరుణ ఇంటి వద్ద ఉంటుంది. అక్కా చెల్లెలు ఇద్దరు రోజు కూలి పనులు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నారు. కాగా ఈనెల 5వ తేదీన ఉదయం బయటికి వెళ్లిన మునుకొండ లక్ష్మి తిరిగి ఇంటికి రాలేదు. దీంతో అన్ని ప్రాంతాలు వెతికినా ఆమె ఆచూకీ లభ్యం కాలేదు. కాగా గతంలో ఇలాగే బయటికి పలుమార్లు వెళ్లిన లక్ష్మి తరువాత ఇంటికి చేరుకునేది. అప్పటి లాగే లక్ష్మి ఇంటికి తిరిగి వస్తుందని చూసినా రాకపోవడంతో అరుణ పోలీసులకు ఫిర్యాదు చేసింది. సీఐ వాసు నాయుడు కేసు నమోదు చేయగా ఎస్సై పి.శివ కేసును దర్యాప్తు చేస్తున్నారు.

## మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన 87వ వైఎస్ఆర్సిపి నాయకులు



**గాజువాక,ఫిబ్రవరి 26,ప్రభాతవార్త :**

జీవీఎంసీ 87 వార్డ్ వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర డిప్యూటీ రీజినల్ కోఆర్డినేటర్, గాజువాక మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ని బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి మహాశివరాత్రి సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈసందర్భంగా మాజీఎమ్మెల్యే తిప్పలనాగిరెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అందరూ కష్టపడి పని చేయాలని రానున్న రోజుల్లో పేద ప్రజలకు మంచి జరిగేలా ప్రభుత్వం ఏర్పాటు చేసే విధంగా మనం కష్టపడాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి ప్రతి ఒక్కరికి గుర్తించి వారికి తగిన ప్రాధాన్యత ఇస్తామని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దుగ్గపు దానప్పలు, బోండా గోవిందరాజులు, ముద్ద మురళీమోహన్, మల్ల సూరిబాబు, సబ్బవరపు ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు విస్తృత బందోబస్తు ఏర్పాట్లు

- ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పారదర్శకంగా నిర్వహించేందుకు భద్రత చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ
- జిల్లాలోని 24 పోలింగు కేంద్రాల వద్ద సుమారు 300 మందితో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేపట్టిన పోలీసుశాఖ
- భద్రత ఏర్పాట్లును నిరంతరం పర్యవేక్షించాలని సంబంధిత డిఎస్పీ లను, ఇతర అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

**అనకాపల్లి, ఫిబ్రవరి 26, ప్రభాత వార్త :**



జిల్లాలో గురువారం జరగనున్న ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక ప్రశాంతయుతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లాలో ఏర్పాటు చేసిన 24 పోలింగు కేంద్రాల వద్ద విస్తృత బందోబస్తు ఏర్పాటు చేసినట్లుగా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ... ఈ నెల 27న జిల్లాలో జరగనున్న ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికను సజావుగా, ప్రశాంతయుతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని భద్రత చర్యలు చేపట్టామన్నారు. జిల్లాలోని 24 మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన 24 పోలింగు కేంద్రాల వద్ద సుమారు 300 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు, భద్రత ఏర్పాట్లు చేసామన్నారు. పోలింగు కేంద్రంకు 200మీటర్లు పరిధిలో రాజకీయ పార్టీలు, మద్దతుదారులు ఎటువంటి టెంటులు, స్టాల్స్ ఏర్పాటు చేయకుండా పోలీసు
అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఓటు హక్కు వినియోగించేందుకు వచ్చే ఓటర్లుకు ఇచ్చే స్లిప్స్ పై రాజకీయ పార్టీలు, వ్యక్తులకు సంబంధించిన ఎటువంటి గుర్తులు లేకుండా చూడాలన్నారు. ఓటు హక్కు వినియోగించు కొనేందుకు వచ్చే ఓటర్లు ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండాను, తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకొనే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే ఎన్నికల అధికారులు, భద్రత విధులు నిర్వహించే పోలీసు అధికారులు మినహా ఎవ్వరూ కూడా పోలింగు కేంద్రాలకు 100మీటర్ల పరిధిలో సెల్ ఫోన్లు, వైర్లెస్ సెట్స్ వినియోగించుకుండా చూడాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. పోలింగు కేంద్రాలకు 200మీటర్ల పరిధిలో ఎవ్వరూ గుమిగూడి ఉండకుండాను, ఓటు హక్కును వినియోగించుకున్న ఓటర్లు పోలింగు కేంద్రం పరిసరాల్లో ఉండకుండా చూడాలన్నారు. పోలింగు కేంద్రం పరిసరాల్లోకి అనధికార వ్యక్తులు, వాహనాలను రాకుండా భద్రత ఏర్పాట్లు చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించేందుకు గాను పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు, రూట్ మొబైల్స్, స్ట్రైకింగ్ ఫోర్స్ లను, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ లను కూడా ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ ముగిసిన తరువాత బ్యాలట్ బాక్స్ లను విశాఖపట్నంకు సురక్షితంగా తరలించే విధంగాను, పోలింగ్ కేంద్రాల వద్ద భద్రత ఏర్పాట్లును సంబంధిత డిఎస్పీలు, సిఐలు పర్యవేక్షించాలని అధికారులను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశించారు.

## శ్రీశారదా పీఠంలో వైభవంగా మహాశివరాత్రి మహోత్సవాలు

**విశాఖపట్నం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:**



విశాఖ శ్రీ శారదా పీఠం ఉత్తరాధికారి శ్రీశ్రీశ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామి సమక్షంలో మహాశివరాత్రి మహోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ మహోత్సవాల సందర్భంగా శ్రీశ్రీశ్రీ మేధా దక్షిణామూర్తి స్వామివారికి విశేష ద్రవ్యములతో మహన్యాస పూర్వక రుద్రాభిషేకం ప్రత్యేకంగా నిర్వహించారు. మహా జ్యోతిర్లింగార్చన, నమకం, చమకం, పురుష సూక్తం, శ్రీ సూక్తాలతో శ్రీ రుద్ర హోమం అత్యంత భక్తి శ్రద్ధలతో, శాస్త్రోక్తంగా నిర్వహించారు. మహాశివరాత్రి పర్వదినం నాడు శివ నామ స్మరణతో పీఠ ప్రాంగణం మార్మోగింది. అలాగే శ్రీ చంద్రమౌళీశ్వర స్వామివారికి భక్తులు తమ స్వహస్తాలతో అభిషేకం చేసే అరుదైన అవకాశాన్ని పొందారు.

## బోరుబావుల మరమ్మత్తుల రథాన్ని ప్రారంభించిన ఎం.డి.ఒ.ఎం.విజయకుమార్.

**పద్మనాభం, ఫిబ్రవరి 26,ప్రభాతవార్త :**



వేసవి కాలంలో నీటి ఎద్దడి నివారణలో బాగంగా మండలంలో వివిధ గ్రామాలలో బోరుబావుల అత్యవసర మరమ్మత్తులు చేయడానికి మండల పరిషత్ తరుపున ఏర్పాటు చేసిన మరమ్మత్తుల రధంను ఎం.డి.ఒ.విజయకుమార్ ప్రారంభించారు. మండలంలో 22 గ్రామ పంచాయతీలలో పర్యటించి పనిచేయని మంచినీటి బోరుబావులను రథంలో ఉన్న సిబ్బంది మరమ్మత్తులు చేస్తారని ఆయన అన్నారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
గురువారం 27 ఫిబ్రవరి 2025





వివరాలు 6లో..

## 'విశ్వ గురు అర్చక ఐకాన్' చిన్నస్వామిని సత్కరించిన పీలా గోవింద్ సత్యనారాయణ



వివరాలు 6లో..

## తులసి కోటను ప్రతిష్ఠించిన ఆడారి మాలతి..



## రుషికొండ శివాలయాన్ని దర్శించుకున్న గంటా

విశాఖపట్నం,, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

: మహా శివరాత్రిని పురస్కరించుకుని రుషికొండ బీచ్ లోని శివాలయాన్ని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కుటుంబ సమేతంగా బుధవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పూజారులు ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు పి.ప్రశాంత్, కార్పొరేటర్ లొడగల అప్పారావు, చెట్టిపల్లి గోపీ, గరే గుర్నాథ్, అప్పలరాజు, రాంబాబు, దొరబాబు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## నేడు పాఠశాలలకు సెలవు

విశాఖపట్నం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో గురువారం జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు యాజమాన్య పాఠశాలలకు సెలవు ప్రకటించినట్లు జిల్లా ఇన్చార్జి విద్యాశాఖ అధికారి సోమేశ్వరరావు తెలిపారు. ఉపాధ్యాయులు ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీలుగా సెలవు ప్రకటించినట్లు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలను అనుసరిస్తూ ఈ మేరకు అన్ని యాజమాన్యాలకు ఉత్తర్వులు జారీ చేసినట్లు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు.





## టిఎస్సార్ ఆధ్వర్యంలో వైభవంగా 40 వ మహా కుంభాభిషేకం

విశాఖపట్నం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ టి. సుబ్బరామిరెడ్డి ఆధ్వర్యంలో విశాఖపట్నం ఆర్.కే.బీచ్ వద్ద మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని 40 వ మహా కుంభాభిషేకాన్ని వైభవంగా నిర్వహించారు. సాగరతీరాన బుధవారం ఉదయం 9.30 గంటల నుండి కోటీ 8 లక్షల శివలింగాలకు మహా కుంభాభిషేకాన్ని నిర్వహించారు. పంచామృతం, సుగంధ ద్రవ్యాలు, పళ్ళరసాలతో భక్తులచే స్వయంగా టిఎస్సార్ అభిషేకం చేయించారు. భక్తులకు రుద్రాక్షలు, పసుపు తాళ్ళు అందజేశారు. మధ్యాహ్నం స్వామి వారి కళ్యాణం, అనంతరం హెూమం జరిగింది. ఈ సందర్భంగా టి. సుబ్బరామిరెడ్డి ప్రసంగిస్తూ లోక కళ్యాణార్థం ప్రతి ఏట



వివరాలు 6లో..

# ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

### ఓటు హక్కు వినియోగించుకోనున్న 22,493 మంది ఉపాధ్యాయులు

### రిటర్నింగ్ అధికారి హరేంధిర ప్రసాద్

విశాఖపట్నం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఈనెల 27వ తేదీన జరగనున్న పోలింగ్ కి యంత్రాంగం సిద్ధంగా ఉందని, ఆ దిశగా పటిష్ట ఏర్పాట్లు చేశామని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. 22,493 మంది ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద తాగునీరు, షామియానాలు ఏర్పాటు చేశామని చెప్పారు. ఓటర్లు సులభంగా పోలింగ్ కేంద్రంలోకి చేరుకునే విధంగా మహిళలకు, పురుషులకు వేర్వేరుగా క్యూలైన్లు ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ కు 48 గంటల ముందుగానే సైలెంట్ పిరియడ్ అమల్లోకి వస్తుందని, 144 అమల్లోకి వస్తుందని, ఆ సమయంలో ఎలాంటి ప్రచారాలూ చేయరాదని పేర్కొన్నారు. 25వ తేదీ సాయంత్రం 4.00 గంటల నుంచి పోలింగ్ ముగిసే వరకు సైలెండ్ పిరియడ్ ఉంటుందని స్పష్టం చేశారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ మీటింగ్ హాలులో ఏఆర్వో, ఈస్ట్ ఏసీపీతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ఏర్పాట్లు, ఇతర అంశాల గురించి రిటర్నింగ్ అధికారి వివరించారు. ఉత్తరాంధ్ర పరిధిలోని 123 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, వాటి వద్ద అన్ని రకాల కనీస వసతులు కల్పించామని పేర్కొన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా 144 సెక్షన్ విధిస్తామని చెప్పారు. ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు వీలుగా సుమారు 739 మంది అధికారులను, సిబ్బందిని కేటాయించామని వివరించారు. అందులో 148 మంది పీవోలు, 148 మంది ఏపీవోలు, 295 మంది ఓపీవోలు ఉన్నారని తెలిపారు. వీరితో పాటు 148 మంది మైక్రో అబ్జర్వర్లు కూడా ఉంటారని చెప్పారు. ఉత్తరాంధ్ర జిల్లాల పరిధిలో మొత్తం 22,493 మంది ఓటర్లు ఉన్నారని వారిలో పురుషులు 13,508, మహిళలు 8,985 ఉన్నారని, వారంతా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా తగిన ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. వారందరికీ ఓటర్ స్లిప్పులను కూడా పంపిణీ చేశామని వివరించారు. పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశామని చెప్పారు. పోలింగ్ కేంద్రాల వద్ద వీల్ ఛైర్లు సమకూర్చామన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం ఎండ వేడిమి తగలకుండా షామియానాలు, తాగునీరు, బయోటాయిలెట్లు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.



**ఉత్తరాంధ్రలో పోలింగ్ కేంద్రాలు, ఓటర్ల వివరాలు**

శ్రీకాకుళంలో 31, విజయనగరంలో 29, పార్వతీపురం మన్యంలో 15, అల్లూరి సీతారామరాజు జిల్లాలో 11, విశాఖపట్టణంలో 13, అనకాపల్లిలో 24 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని రిటర్నింగ్ అధికారి వివరించారు.

తరువాయి 6లో..

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు పటిష్టమైన భద్రత..!

- పోలింగ్ బూతుల ను పరిశీలించిన సిపి శంఖబ్రత బాగ్చీ
- ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా భద్రత ఏర్పాట్లు
- స్టేషన్ అధికారులకు పలు సూచనలు
- పోలింగ్ జరిగే ప్రాంతాల్లో కట్టుదిట్టమైన నిఘా

విశాఖ క్రైం :ఫిబ్రవరి26 ప్రభాత వార్త

ఈనెల 27 గురువారం జరిగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిమిత్తం బుధవారం నగర పోలీసు కమిషనర్ డాక్టరు శంఖబ్రత బాగ్చీ డీ.సీ.పీ మరియు ఇతర అధికారులతో 13 పోలింగ్ బూతులను సందర్శించారు. అనంతరం బందోబస్తు కు సంబంధించిన ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎన్నికల కోసం ఉపయోగించే స్ట్రాంగ్ రూములనూ, బ్యాలెట్ బాక్సులను, ఓటింగ్ మరియు కౌంటింగ్ సమయంలో ఎటువంటి అవాంఛనీయ



తరువాయి 6లో..




## ఎన్నికలను విజయవంతంగా నిర్వహించాలి

6 లో



## శివ నామస్మరణతో మారు మోగిన శివాలయాలు..

వివరాలు 6లో..

## తప్పు జరిగింది.. సరిచేస్తాం..!

### మా ప్రమేయం లేకుండా పిఎఫ్ ఖాతాలు స్తంభించాయి

### పల్సస్ సీఈఓ గేదెల శ్రీనుబాబు

విశాఖ క్రైం : ఫిబ్రవరి26 ప్రభాత వార్త

పల్సస్ కంపెనీ ఉద్యోగుల పిఎఫ్ ఖాతాలు మా ప్రమేయం లేకుండానే స్తంభించాయని పల్సస్ సిఐఓ గేదెల శ్రీనుబాబు చెప్పారు.పల్సస్ కంపెనీ ఉద్యోగులకు గత నాలుగు నెలలకు పైగా జీతాలు ఇవ్వకుండా,తమ పీఎఫ్ ఖాతాలను కూడా నిలుపుదల చేయడం పై ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆందోళన చేపట్టారు. ఈ క్రమంలో ఉద్యోగులకు ఈ నెలాఖరులోగా జీతాలు చెల్లిస్తామని చెప్పి ఆందోళనను విరమించారు. ఇప్పుడు ఆ మాట పై యాజమాన్యం నిలబడే అవకాశం లేదనే ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో సంస్థ సిఐఓ గేదెల శ్రీనుబాబు స్పందించారు. ఈ మేరకు ఈ అంశం పై తన అభిప్రాయాలను తెలియజేసారు. విశాఖపట్నం ఈపీఎఫ్ ఉద్యోగుల తప్పిదం వల్ల ఈ పరిస్థితి ఏర్పడిందని ఆయన చెప్పారు. త్వరలోనే ఈ సమస్య పరిష్కారం అవుతుందని భావిస్తున్నట్లు వెల్లడించారు. తనకు తెలిసినంతవరకు ఉద్యోగులకు వేతన బకాయిలు లేవని స్పష్టం చేశారు.ఏది ఏమైనప్పటికీ అర్హులైన ఉద్యోగులందరికీ విశాఖలోని హెచ్ఆర్ విభాగం కొద్ది రోజులలోనే వేతనాలు చెల్లిస్తుందని హామీ ఇచ్చారు.సంస్థలో ఉద్యోగుల పనితీరు ఆశించిన స్థాయిలో లేకపోవడంతో చాలా మంది ఉద్యోగులను వైజాగ్ నుండి హైదరాబాద్కు తరలించామని పేర్కొన్నారు.కంపెనీ చట్టపరమైన అవసరాలకు అనుగుణంగా ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ సంస్థ(ఈ పీఎఫ్ ఓ) ??వైజాగ్కు యూనిట్ మూసివేత వివరాలను సమర్పించిందన్నారు.ఈ పీఎఫ్ ఓ వైజాగ్ యూనిట్ కు ఎటువంటి నోటీసు గానీ ముందస్తు సమాచారం గానీ లేకుండా ఉద్యోగి యూ ఏ ఎన్ లను బ్లాక్ చేసిందని చెప్పారు. సెంట్రల్ గవర్నమెంట్ ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్ ఒమిక్స్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్,పల్సస్కు అనుకూలంగా ట్రిబ్యునల్ తీర్పు చెప్పిందన్నారు. కంపెనీ న్యాయమైన, చట్టబద్ధమైన వ్యాపార పద్ధతుల కోసం నిబద్ధతతో ఉందన్నారు.

## గురువు దైవంతో సమానం



- వార్త 6లో..

## భక్తులతో పోటెత్తిన శ్రీ విశ్వేశ్వర స్వామి దేవస్థానం.



**విశాఖపట్నం ఫిబ్రవరి 26. ప్రభాత వార్త**

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా జగదాంబ జంక్షన్ సమీపంలోని శ్రీ విశ్వేశ్వర స్వామి వారి దేవస్థానం భక్తులతో పోటెత్తింది. బుధవారం తెల్లవారుజాము నుండి భక్తులు పెద్ద సంఖ్యలో బారులు దీరి శ్రీ విశ్వేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. శ్రీ స్వామివారికి విశేష అర్చనలు నిర్వహించారు రావిచెట్టు వద్ద మహిళలు దీపాలు వెలిగించి పరమశివుడ్ని ఆరాధించారు. ఆలయ మేనేజర్ అడపా దేవుళ్ళు, ఫెస్టివల్ ఆఫీసర్ కీర్తి శ్రీనివాసరావులు భక్తులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు మరోవైపు పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాట్లు చేశారు. మహాశివరాత్రి సందర్భంగా ఆలయాన్ని అధునాతన విద్యుత్ దీపాలతో అలంకరించారు. మామిడి తోరణాలతో ప్రవేట్ ద్వారాన్ని ముస్తాబు చేశారు. వేద మంత్రాల మధ్య శ్రీ విశ్వేశ్వర స్వామికి రుద్రాభిషేకాలు నిర్వహించారు.

## మహాశివరాత్రి సందర్భంగా శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే సుందరపు...

**ఎలమంచిలి, ఫిబ్రవరి 26 ,ప్రభాతవార్త:**



మహాశివరాత్రి పురస్కరించుకొని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మునగపాక మండలం వాడ్రాపల్లి ,అచ్యుతాపురం మండలంలో హరిపాలెం గ్రామాలలో శివాలయాల్లో ప్రత్యేక పూజలు , అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినం రోజున శివపార్వతుల కళ్యాణం జరిగినట్లుగా నమ్ముతామని ఇదే రోజు లింగోద్భవం జరిగిందని పురాణాల్లో చెప్పబడ్డాయని అన్నారు. పరమశివుడు పురుషుడిని సూచిస్తే, పార్వతీదేవి ప్రకృతి సూచిస్తుందని, సృష్టికి మూలమైన శక్తి చైతన్యాలు కలయికను మహాశివరాత్రి పర్వదినంగా సూచిస్తుంది అన్నారు. మహాశివరాత్రి నాడు ఉపవాసాలు, జాగారాలు చేసి తెల్లవారుజామున స్నానం ఆచరించి శివ దర్శనం చేసుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ కార్యక్రమాలలో జనసేన, టిడిపి, బిజెపి నాయకులు గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు.

## వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా "సంక్రాంతికి వస్తున్నాం"

**జగదాంబ ఫిబ్రవరి 26 ప్రభాతవార్త**

ఈ ఏడాది సంక్రాంతి బ్లాక్బస్టర్గా నిలిచిన "సంక్రాంతికి వస్తున్నాం" సినిమాని వరల్డ్ టెలివిజ్ ప్రీమియర్గా ప్రసారం చేసేందుకు జీ తెలుగు సిద్ధమైందని మీడియా ప్రతినిధి రవి కుమార్ విలేఖరుల సమావేశంలో తెలిపారు. జీ తెలుగు 16 సీరియల్స్ పోటీపడే సూపర్ సీరియల్ ఛాంపియన్షిప్, మధ్యతరగతి కుటుంబ కథతో ప్రేక్షకులను ఆకట్టుకునేలా రూపొందుతున్న లక్ష్మీ నివాసం సీరియల్ని ప్రారంభించనుందని, సంక్రాంతికి వస్తున్నాం మార్చి 1వ తేదీ సాయంత్రం 6 గంటలకు, నటులు శ్రీకాంత్, రోజా, రాశి, డైరెక్టర్ అనిల్ రావిపూడి అతిథులు గా హాజరైన సూపర్ సీరియల్ ఛాంపియన్షిప్ గ్రాండ్ లాంచ్ మార్చి 2వ తేదీ సాయంత్రం 6 గంటలకు, ప్రేమ, బాధ్యత, బంధాలే ప్రధానంగా సాగే సరికొత్త సీరియల్ లక్ష్మీ నివాసం ప్రారంభం మార్చి 3వ తేదీ రాత్రి 7 గంటలకు జీ తెలుగులో ప్రసారం కానున్నదన్నారు. విక్టరీ వెంకటేష్, ఐశ్వర్య రాజేష్, మీనాక్షి చౌదరి ప్రధాన పాత్రల్లో నటించిన సంక్రాంతికి వస్తున్నాం సినిమా జీ తెలుగు వేదికగా బుల్లితెర ప్రేక్షకుల ముందుకు రాబోతోందన్నారు.

## నిబంధనలతోనే అధికారిక దత్తతలు



**జగదాంబ ఫిబ్రవరి 26 ప్రభాతవార్త**

సమాజంలో ప్రతీ ఒక్కరూ ప్రభుత్వం రూపొందించిన కారాచట్టం నియమ నిబంధనలు అనుసరించి అధికారిక దత్తతలను మాత్రమే ప్రోత్సహించాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (ఏపి ఎస్సిపిసి ఆర్) సభ్యులు గొండు సీతారాం అన్నారు. మర్రిపాలెంలోని శిశు గృహాలో కారా చట్టాన్ని అనుసరించి బుధవారం మూడేళ్ల ఆడపిల్లను తమిళనాడు రాష్ట్రం చెన్నైకు చెందిన డి.మోహన్ రాజ్,ఎస్.సత్య దంపతులకు అధికారిక అప్పగింత కార్యక్రమం చేపట్టారు. విశాఖ జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ ఎం.ఆర్.ఎల్.రాధ మాట్లాడుతూ అధికారిక దత్తత తీసుకున్న తల్లిదండ్రులు స్వంత బిడ్డలు కంటే ఎక్కువగా ప్రేమించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంక్షేమ సమితి అధ్యక్షురాలు ఎం.ఆర్.ఎల్.రాధ, సభ్యులు మండ రజని,విజయ లక్ష్మి,సూర్యనారాయణ, లక్ష్మీ, చైల్డ్ డెవలప్మెంట్ ప్రోజెక్ట్ ఆఫీసర్ రమణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో కళకళలాడిన పద్మనాభం శివాలయాలు.



**పద్మనాభం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:**

మహాశివరాత్రి సందర్భంగా మండలంలో పలు గ్రామాలలో ఉన్న శివాలయాలు బుదవారం భక్తులతో కళకళలాడాయి. ఈ సందర్భంగా పద్మనాభం, తునివలస,కుర్రపల్లి, గందవరం, పొట్నూరు,అనంతవరం,మద్దిగ్రామాలలో ఉన్న శివాలయాలలో పంచామృత అభిషేకాలు నిర్వహించారు. శివనామంతో ఆలయాలు హెూరెత్తాయి. అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. అలాగే గెద్దపేట సుబ్రహ్మణ్య స్వామి ఆలయం, మద్ది దుర్గమల్లేశ్వర శివాలయం, పద్మనాభం నారాయణేశ్వరాలయాలలో పార్వతీ పరమేశ్వరులు కళ్యాణంను కమనీయంగా జరిపారు. అలాగే పలు ఆలయాలలో హరేరామ హరికృష్ణ నామ సంకీర్తన కార్యక్రమంను చేపట్టారు.



## పాండ్రంగి గ్రామంలో వ్యక్తి అదృశ్యం



**పద్మనాభం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:**

మండలంలో పాండ్రంగి గ్రామంలో ఒక వ్యక్తి అదృశ్యమైనట్లు పద్మనాభం సి.ఐ.సి.హెచ్.శ్రీధర్ చెప్పారు. ఆయన అందించిన వివరాలు ప్రకారం ఇదే గ్రామంలో కుమ్మరి కులానికి చెందిన స్వయంవరపు వీరరాజు (45), ఎనిమిది నెలల క్రితం గ్రామం నుండి బయటకు వెళ్ళి నేటి వరకు ఇంటికి చేరలేదని వీరరాజు భార్య సత్యవతి తమకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొందని అన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు సి.ఐ.చెప్పారు.

## టి ఎస్ ఆర్ ఏర్పాటు చేసిన మహా శివలింగానికి స్వయంగా పూజ చేసే భాగ్యం

### తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్



**విశాఖపట్నం : ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:**

విశాఖ పేరు చెప్పగానే అందరికీ ముందుగా గుర్తుకు వచ్చే ప్రముఖ వ్యక్తి టి.సుబ్బరామిరెడ్డి అని.. తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ అన్నారు. విశాఖ అంటే సుబ్బరామిరెడ్డి... సుబ్బరామిరెడ్డి అంటే విశాఖ అన్నట్టుగా ఆయన ఖ్యాతి పొందారన్నారు. నిస్వార్థపరుడైన టి.సుబ్బిరామి రెడ్డి లోక కళ్యాణం కోసం పాటుపడుతుండడం అతడికి మాత్రమే సాధ్యమైంది అన్నారు. విశాఖ సాగర తీరంలో మహా శివ రాత్రి సందర్భంగా సుబ్బిరామిరెడ్డి ఏర్పాటు చేసిన మహా శివలింగాన్ని బుధవారం ఉదయం బి.వి.రామ్ దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మహా శివరాత్రి సందర్భంగా గడచిన 40 సంవత్సరాలుగా కళాబంధు, అజాతశత్రువు విశాఖ సాగర తీరంలో భారీ శివలింగం ఏర్పాటు చేసి పూజలు చేస్తున్నారన్నారు. .

**సుబ్బరామిరెడ్డి వల్లే విశాఖ సుభిక్షం**

కళాబంధు సుబ్బిరామిరెడ్డి చేస్తున్న ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాల కారణంగానే విశాఖపట్నం సుభిక్షంగా ఉందని బి.వి.రామ్ అభివర్ణించారు. విశాఖ నగరానికి హుద్ హుద్ లాంటి మహా భయంకరమైన తుఫాన్లను నియంత్రించడంతోపాటు.. సునామి తీవ్రతను కూడా గణనీయంగా తగ్గించడంలో సుబ్బరామిరెడ్డి పాత్ర పరోక్షంగా ఉందని బి.వి.రామ్ పేర్కొన్నారు

## హరిహర క్షేత్రంలో పూజలు నిర్వహించిన రెయ్యి వెంకటరమణ



**మాధవధార :ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:**

జీవీఎంసీ 51వ వార్డ్ గాంధీనగర్ – 2 హరిహర క్షేత్రం శ్రీశ్రీశ్రీ భద్రాద్రి సీతారామాంజనేయ గణపతి ఆలయంలో శివరాత్రి ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 51వ వార్డ్ కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ పాల్గొన్నారు. ఆయన చేతులు మీదుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు వేద ఆశీర్వచనం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అన్నసమారాధన

**గాజువాక,ఫిబ్రవరి 26,ప్రభాతవార్త:**



జీవీఎంసీ 71వ వార్డు సుందరయ్య కాలనీలో మహా శివరాత్రి సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం శివాలయంలోని మల్లికార్జున స్వామికి ప్రత్యేక పూజలు,రుద్రాభిషేకాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం ఘనంగా అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు సుమారు 3000 మందికి భారీ అన్నసమారాధన కార్యక్రమము ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర పరిశీలకులు, వీవర్స్ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ పప్పు రాజారావు , జనసేన గాజువాక నియోజకవర్గం నాయకులు కరణం కనకరావు పాల్గొని అన్నసమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్బంగా పప్పురాజారావు మాట్లాడుతూ మహా శివుని ఆరాధిస్తే సంకల్పం సిద్దుస్తుందని,అది భక్తులు విశ్వాసం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సుందరయ్య కాలనీ శివాలయం కమిటీ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.



శివరాత్రి సందర్భంగా విశాఖపట్నం ఈస్ట్ పాయింట్ కాలనీ సాయిబాబా ఆలయంలో కొలువైన మహ శివునికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న అర్చకులు.



### శ్రీ సత్య సాయిమందిరంలో

## వైభవంగా మహాశివరాత్రి ఉత్సవాలు

**విశాఖపట్నం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:**

పరిపూర్ణ ప్రేమావతారులు, శివశక్తి స్వరూపులైన భగవాన్ శ్రీశ్రీశ్రీ సత్యసాయి బాబా దివ్య అనుగ్రహ అశీస్సులతో మహాశివరాత్రి పర్వదిన సందర్భముగా ఈ రోజు ఎమ్.వి.పి. కాలనీ శ్రీ సత్యసాయి ప్రేమసదన్ మందిరంలో మహా శివ రాత్రి సందర్భంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ముందుగా భక్తులచే సామూహిక వివిధ ఫలరసామృత అష్టోత్తర శత కలశ ఏకాదశ రుద్రాభిషేకం, బిల్వార్చన, అమ్మవారికి కుంకుమార్చన, రుద్రహెూమం పూర్ణాహుతి వేద బృందం ఆధ్వర్యంలో నిర్వహించారు శ్రీ పార్వతీ పరమేశ్వరుల కళ్యాణమహెూత్సవం అనంతరం అమ్మవారు, అయ్యవార్లకు మందిర పురవీధులలో మంగళవాయిద్యములు, వేదపఠనము, భజన బృందములు, సాముగరిడీలతో 'పల్లకీసేవ' నిర్వహించారు. సాయంత్రం శ్రీ సత్య సాయిరుద్రపారాయణ, అష్టోత్తరం, జ్యోతిప్రజ్వలనతో అఖండ దివ్యనామ సంకీర్తన ప్రారంభం. మంత్రోచ్చారణ జరుగుతుండగా, స్పటిక శివలింగానికి అభిషేకం నిర్వహించారు. మహా శివరాత్రి సందర్భంగా సార్వత్రిక శాంతి మరియు సామరస్యం కోసం సర్వశక్తిమంతుడి ఆశీస్సులు కోరుతూ నగర సేవా సమితి గాయకులు ప్రత్యేక భజనలు పాడారు. ఈ కార్యక్రమాల్లో శ్రీ సత్య సాయి సేవా సమితి–విశాఖపట్నం సిటీ డి వి వి ఎస్ రాజు, శ్రీ సత్య సాయి సేవా సంస్థల విశాఖ జిల్లా అధ్యక్షులు పి ఆర్ ఎస్ యెన్ నాయుడు , అనేక మంది భక్తులు, శ్రీ సత్య సాయి సేవా సంస్థల పదాధికారులు భక్తితో పాల్గొన్నారు.

## శివరాత్రి వేడుకల్లో పాల్గొన్న మేయర్ గొలగాని



**విశాఖపట్నం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని రైల్వే న్యూ కాలనీ బ్రహ్మకుమారిస్ ఆశ్రమంలో జరిగిన శివరాత్రి వేడుకలలో విశాఖ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి బుధవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె అక్కడి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ శివరాత్రి వంటి మహా పర్వదినాలను ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని సూచించారు

## హరహర మహాదేవ్....శంభో శంకర

### భక్తి శ్రద్ధలతో మహా శివరాత్రి వేడుక - భక్తులతో కిక్కిరిసిన శివాలయాలు



**గాజువాక,ఫిబ్రవరి 16,ప్రభాతవార్త :**

మహా శివరాత్రి సందర్భంగా బుధవారం శివాలయాలు భక్తులతో పోటెత్తాయి. నియోజకవర్గంలోని పలు వార్డులలోని శివాలయాలలో తెల్లవారి జామునుంచే భక్తులు అర్చకుల సమక్షంలో ప్రత్యేక పూజలు,రుద్రాభిషేకాలు నిర్వహించారు. అతి పూరాతనమైన అప్పికొండ సోమశేఖర ఆలయానికి భక్తులు పోటెత్తారు. వంటిల్లు వద్ద ఉన్న ఉమారామలింగేశ్వర స్వామి ఆలయంలో శివయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. హర హర మహాదేవ...శంభో శంకర అంటూ శివయ్యను స్తుతించారు. అనంతరం రాత్రంతా భక్తులు జాగరణ చేసారు. ఈ సందర్భంగా పలు దేవాలయాలలో ఘనంగా నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అప్పికొండ శ్రీ శ్రీ శ్రీ సోమశేఖర ఆలయంలో మహా శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజ కార్యక్రమంలో గాజువాక బిజేపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు దంపతులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సురేష్ రెడ్డి, అమ్మిరెడ్డి,నాగేశ్వరరావు,శ్రీను,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## మహాశివునికి ప్రత్యేక పూజలు



**గాజువాక,ఫిబ్రవరి 26,ప్రభాతవార్త:**

జీవీఎంసీ 87వ వార్డు పరిధిలో లో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా బుధవారం సంతమామిడి తోట శివాలయం,కణితి కళింగ వీధి రామాలయంలో మహా శివునికి రుద్రాభిషేకాలు,క్షీరాభిషేకాలు జలాభిషేకాలు నిర్వహించారు. కళింగ వీధి రామాలయంలోమంచు శివలింగాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు పాల్గొని పూజలు నిర్వహించి అనంతరం మంచు లింగాన్ని దర్శించారు. కార్యక్రమంలో దుగ్గపు దానప్పలు, బోండా గోవిందరాజులు, ముద్దపు మురళీమోహన్, ఆలయ కమిటీ సభ్యులు ప్రగడ శంకర్రావు, మల్ల సూరిబాబు, మల్ల సతీషు, బండారు త్రినాధ్, బండారు గణేష్, మల్ల గోవిందా, ప్రగడ ఆంజనేయులు, బంటు వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

## రేపు ఈ ప్రాంతాలలో పవర్ కట్

**మాధవధార :ఫిబ్రవరి 26, ప్రభాత వార్త**

ఏపీఈపిడిసిఎల్ ఆపరేషన్ డివిజన్ జోన్ 2లో ఎన్ఎస్టిఎల్ సెక్షన్ లో అన్ని 11 కేవి ఫీడర్ లు నిర్వహణ పనుల నిమిత్తం శుక్రవారం నాడు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఆపరేషనల్ డివిజన్ జోన్ –2 ఆపరేషన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి కె నాయుడు బుధవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. దీంతో అంబేద్కర్ నగర్,సాయి నగర్,జాకిర్ హుస్సేన్ నగర్,పార్వతి నగర్, మాధవధార,కళింగ నగర్,తేన్నేటి నగర్,ఉడా లే అవుట్,రాజీవ్ నగర్,వంశీ నగర్,జర్నలిస్ట్ కాలనీ, పంజాబ్ హెూటల్ మెయిన్ రోడ్డు ప్రాంతాల్లో శుక్రవారం నాడు విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

## సజావుగా ఎన్నికలు నిర్వహించండి.. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్



పాడేరు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

శ్రీకాకుళం-విజయనగరం-విశాఖపట్నం ఉపాధ్యాయ ఎంఎల్సి ఎన్నికల పోలింగ్‌ను ఎటువంటి ఒత్తిడులకు లోనుకాకుండా సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ సిబ్బందిని ఆదేశించారు. మంగళ వారం స్థానిక తలారిసింగి ఎన్నికల సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ అక్కడ ఏర్పాటు చేసిన నాలుగు జోన్ల, రూట్ల అధికారులు సిబ్బందితో మాట్లాడి తగు సూచనలు జారీ చేసారు. ప్రిసైడింగ్ అధికారులను పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టి అనుమాన నివృత్తి చేసారు. ఎటువంటి అనుమానాలకైనా ఎన్నికల కమిషన్ నియమ నిబంధనల మేరకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల సామగ్రిని, బ్యాలెట్ బాక్స్ లను పరిశీలించారు. ఎన్నికల విధులు కేటాయించిన సిబ్బంది హాజరు, రిజర్వ్ సిబ్బంది హాజరు, బస్సులను పరిశీలించారు. సాయంత్రంలోగా సబంధిత పోలింగ్ కేంద్రానికి పోలింగ్ సిబ్బంది చేరుకోవాలని, బుధవారం ఉదయం 08.00 గంటలకే పోలింగ్ ప్రారంభించాలని ఆదేశించారు. ఓటరు వద్ద గల ఫోటో గుర్తింపు కార్డు పరిశీలించాకనే బ్యాలెట్ పేపర్ అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ డా.ఎం.జే.అభిషేక్ గౌడ, సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, డిఆర్ఓ కే.పద్మలత, జోనల్ అధికారులు, రూట్ అధికారులు, పోలింగ్ నిర్వహణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మోదకొండమ్మ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పణ

పాడేరు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



మహాశివరాత్రి పురస్కరించుకొని పాడేరు శాసన సభ్యులు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆలయ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఆదేశాల మేరకు ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కోటిబాబు బాబు దంపతులు ఆధ్వర్యంలో శ్రీ శ్రీ ఉమా నీలకంతేశ్వర స్వామి స్వయంభు గౌరి నీలకంతేశ్వర స్వామి, శ్రీ లింగేశ్వర స్వామి పాడేరులో ఉన్నటువంటి మూడు శివాలయాలలో శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆలయ కమిటీ సంప్రదాయ ఆచారాలు ప్రకారము పట్టు వస్త్రాములు.. సారీ సమర్పించడం జరిగిందని ఆలయ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కోటిబాబుతో ఆలయ కమిటీ సభ్యులు బోనంగి వెంకటరమణ, కిల్లు రాధాకృష్ణన్ నాయుడు దంపతులు, గబలంగి శంకర రావు, కిల్లు చంద్రమోహన్, దన్నేటి పలాసి రాము, పలాసి రమణమ్మ, ఆలయ కమిటీ గుమస్తాలు గూడెపు సూర్యా ప్రకాష్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కురిడిలో ఘనంగా మహా శివరాత్రి వేడుకలు

డుంబ్రిగుడ రూరల్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



మండలంలోని కురిడి పంచాయతీ కేంద్రంలో మహా శివరాత్రి వేడుకలను బుధవారం ఉదయం నుంచి శివరాత్రి వేడుకల్లో పురస్కరించుకుని ఉదయం 6 గంటల నుంచి శ్రీశ్రీశ్రీ మల్లికార్జున వారి బ్రహ్మరంభ శివాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అరుకు సీఐ హిమగిరి, డుంబ్రిగుడ, అరకు,ఎస్ ఐ లు సంతోష్ కుమార్, పాపి నాయుడు శివాలయం వద్దకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. 2వేల మందికి అన్నసంతర్పణ పూజలు నిర్వహించేందుకు వచ్చిన భక్తులందరికీ కురిడి గ్రామ ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో వచ్చిన భక్తులందరికీ అన్నసంతర్పణ చేపట్టారు. 2000 మంది భక్తులకు ఈ అన్న సంతర్పణ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఎరుకు నాయుడు, లక్ష్మణ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## శివోహం... శివణామస్మరణతో మారుమ్రోగిన శైవక్షేత్రాలు

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



మహాశివరాత్రి సందర్భంగా బుధవారం మండ లంలో శైవక్షేత్రాలు ఉదయం నుండి దర్శనాలకు కిక్కిరిసిపోయి శివణామస్మరణతో ఆలయాలు మారుమ్రోగాయి. జడ్డంగి గ్రామంలో ఏకరాతి గృహ స్వయం భూవెలసిన శ్రీశ్రీశ్రీ భ్రమరాంభికా మల్లిఖార్జునస్వామి ఆలయంలో తెల్లవారుజామున మూడు గంటలు నుండే భక్తులు మడేరు వాగులో స్నానాలను చేసి దర్శనానికి బారులు తీరారు. భక్తులతో వేదపండితులు జలసూత్రం సాంబశివరావు పూజలను చేయించారు. మండల తహసీల్దారు ఏ.సత్యనారాయణ దర్శనం చేసుకొని ఉత్సవ ఏర్పాట్లను చూసారు. భక్తులు దర్శనంలో ఎండ బారిన పడకుండా ప్రత్యేకంగా టెంట్లను ఆలయ కమిటీ ఏర్పాటు చేశారు. జడ్డంగి గ్రామానికి చెందిన ఆర్యవైశ్యులు వూర వీర్రాజు (తాతాజీ), వూర కామేశ్వరరావు (అమ్ములు) ఆధ్వర్యంలో భక్తులకు పులిహోర ప్రసాదాన్ని పంపిణీ చేశారు. జడ్డంగి గ్రామానికి చెందిన శ్రీపూరి రంగబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంలో 12 వేలమంది భక్తులు పాల్గొని భోజనాలను చేశారు. పంచాయితీ వారిచే భక్తులకు త్రాగునీరు, ఆలయ పరిసరాలల్లో చెత్త లేకుండా గ్రీన్ అంబాసడర్స్ ఎప్పటికప్పుడు శుభ్రం చేశారు. జడ్డంగి పి.హెచ్.సి డా.యామినిప్రియ ఆధ్వర్యంలో వైద్యశిబిరాన్ని నిర్వహించి వైద్య సేవలను సిబ్బంది అందించారు. రాజవొమ్మంగి అటవీశాఖ సంరక్షణాధికారిణి ఉషారాణి ఆదేశాలతో సెక్షన్ ఆఫీసర్ సుబ్బయ్యమ్మ, బీట్ ఆఫీసర్ నరేష్ బాబు, బేస్ క్యాంపు కాశీ, కుమార్‌లు విధులను నిర్వహించారు. రాత్రి జడ్డంగి గ్రామ వీదులు గుండా రథంపై శ్రీశ్రీశ్రీ భ్రమరాంభికా మల్లిఖార్జునస్వామి ఊరేగింపు రంగరంగ వైభవంగా జరిగింది. బాణసంచా, డప్పులు, వేంకటేశ్వర స్వామి అలంకరణతో సాగిన ఊరేగింపులో మల్లిఖార్జున స్వామిని ప్రతీ ఇంటి వద్ద రథానికి ముందు నీటిని వారధిగా పోసి పూజలను చేశారు. రాజవొమ్మంగి సి.ఐ సన్యాసినాయుడు, ఎస్.ఐ చిన్నబాబు పర్యవేక్షణలో పోలీసులు బందోబస్తు విధులను నిర్వహించారు. గురువారం జడ్డంగి శివాలయం వద్ద జడ్డంగి గ్రామానికి చెందిన బదిరెడ్డి మునియ్యదొర ఆధ్వరంలో అన్నదానం జరుగుతుందని ఆలయకమిటీ తెలిపారు.

### రాజవొమ్మంగిలో...

రాజవొమ్మంగి శ్రీశ్రీశ్రీ రాజరాజేశ్వరి సమేత రామలింగేశ్వరస్వామి ఆలయంలో ఉదయం నుండే పూజలు మొదలైనాయి. రాజవొమ్మంగి సర్పంచ్ గొల్లపూడి రమణి, మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు ఆధ్వరంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో రెండు వేలమంది భక్తులు పాల్గొని భోజనాలను చేశారు. తాపీ మేస్త్రిలు యూనియన్ తరుపున పులిహోర ప్రసాదాన్ని పంపిణీ చేశారు. రాజవొమ్మంగి ఎస్.ఐ నరసింహామూర్తి ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు విధులను నిర్వహించారు. మండలంలో అమ్మిరేకుల, కిర్రాబు, కింద్రకొలనీ, లబ్బర్తి, గొబ్బిల మడుగు, ఓగిపాలెం, వాతంగి, వంచంగి కుంతిదేవి ఆలయాల్లో శివరాత్రి పూజలు జరిగాయి.

## మారుమోగిన శివ నామస్మరణం.. దేవాలయాల్లో పోటెత్తిన భక్తులు

ఎటపాక, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉదయా నే భక్తులు దేవాలయాలు ముందు బారులు తీరారు. మండల వ్యాప్తంగా వెంకట రెడ్డి పేట, నెల్లిపాక, బుట్టా యిగూడెం, గొల్లగూడెం, గన్నవరం గ్రామాలలో వేంచి వున్న శివాలయల్లో భక్తులు పోటెత్తారు. శివనామ స్మరణతో భక్తి శ్రద్ధలతో పిల్లలు పెద్దలు అందరు నూతన వస్త్రాలు ధరించి భక్తిభావంతో భక్తులు దేవాలయాలను సందర్శించి శివపార్వతులకు పాలాభిషేకం చేసి నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివనామస్మరణతో కష్టాలు తీరిపోయి, భక్తుల కోరికలు నెరవేర్చే మహా శివుడు అని భక్తుల ప్రతీతి. భక్తులు వారి మొక్కుబడులు తీర్చుకున్నారు. బట్టాయిగూడెం దేవాలయం వద్ద కొప్పుల రామచంద్ర రావు అలాగే అన్నదమ్ముల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు కుసుమ రాజు సురేష్,ఆరవ కామేశ్వర రావు భక్తులకు దైవ దర్శనానికి ఎటువంటి ఆటంకాలు తలెత్తకుండా సౌకర్యాలు ఏర్పాటు చేశారు.

## ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రం వద్ద పటిష్ట బందోబస్తు.. సి.ఐ. సన్యాసినాయుడు

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



గురువారం ఉదయం ఎనిమిది గంటలు నుండే ప్రారంభమయ్యే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రం వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని రాజవొమ్మంగి సి.ఐ.సన్యాసి నాయుడు తెలిపారు. రాజవొమ్మంగి ఎంపిపి పాఠశాల పోలింగ్ కేంద్రానికి సమీపంలో నలుగురు గుమిగూడి ఉండరాదని అన్నారు. 144 సెక్షన్ అమలులో ఉందని వెల్లడించారు. పోలింగ్ కేంద్రానికి ఓటుహక్కు ఉన్నవారు మాత్రమే రావాల న్నారు. పోలింగ్ కేంద్రం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సి.ఐ. సన్యాసి నాయుడు, ఎస్.ఐ ఇ.ఎల్. నరసింహామూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

## ముగిసిన జ్ఞాన జ్యోతి శిక్షణ తరగతులు



డుంబ్రిగుడ రూరల్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా ఉన్న అంగన్వాడి కార్యకర్తలకు 106 అంగన్వాడి టీచర్లకు, రెండు బేచులుగా విడదీసి డుంబ్రిగుడ బాలికల ఆశ్రమ పాఠశాలలో జ్ఞాన జ్యోతి శిక్షణ తరగతులను ముగిసింది. ఈ సందర్భంగా సిడిపిఓ నీలిమ మాట్లాడుతూ ఆరు రోజుల శిక్షణ తరగతుల్లో జ్ఞాన జ్యోతి శిక్షణలో అంశాలను దృష్టిలో పెట్టుకొని పూర్వ ప్రాథమిక విద్యను బలోపేతం చేయాలని ఆమె అన్నారు. అంగన్వాడి కార్యకర్తలు తయారు చేసిన బోధన నమూనాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సుందర రావు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## శివాలయాలకు పోటెత్తిన భక్తులు



చింతపల్లి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

చింతపల్లి మండలంలో మహాశివ రాత్రి సందర్భంగా శివాలయాలకు భక్తులు పోటెత్తారు. బుధవారం శివాల యాలకు విచ్చేసిన భక్తులు శివనామస్మరణతో భక్తి శ్రద్ధలతో మహా శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తిపార్వశాన్ని పొందారు. ఈ సందర్భంగా మహా శివునికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలను నిర్వహిం చారు. మండలంలోని అంతర్ల శ్రీ శ్రీ సోమలింగేశ్వర స్వామి దేవాలయం, కిటుముల పంచాయితీ గౌడ శివాలయం, కొమ్మంగి కోటి లింగేశ్వర స్వామి ఆలయం, రాజుపాకలు శివాలయం, కిన్నర్ల శివాలయం లలో మహాశివరాత్రిని పురస్కరించుకొని అభిషేకాలు, అర్చనలు, కుంకుమార్చన, హెూమాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే భజన కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు ప్రతి శివాలయంలో అన్న సమారాధన కార్యక్రమాలు నిర్వహించారు. వీటితోపాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించ నున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.

## శివనామస్మరణతో మార్మోగిన శివాలయాలు

దేవీపట్నం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



మహాశివరాత్రి పురస్కరించుకుని మండలంలో ముంపు గ్రామమైన దేవీపట్నం పజుల్లాబాద్ కమలంపాలెం భీంపల్లి 3 ఆర్ అండ్ ఆర్ కాలనీలో శివాలయాలు శివనామ స్మరణతో మార్మోగై వేకువ జాము నుండి ఆయా ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన స్నాన ఘాట్ల వద్ద పుణ్య స్నానం ఆచరించి స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకం నిర్వహించారు. దేవిపట్నంలో 20 శతాబ్దల ముందు నాటి శ్రీ ఉమా చౌడేశ్వర స్వామి వారి ఆలయం గోదావరి నది ఒడ్డున ఉండడం వల్ల మొన్నటి వరకు ఆలయానికి మార్గం లేక ఎవరు వెళ్ళలేదు ఇప్పుడు ఆలయానికి మార్గం ఏర్పడడం మహాశివరాత్రి రావడం వలన భక్తులందరూ ఎక్కువ సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. అక్కడ వచ్చిన భక్తులం దరూ అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించడం జరిగింది. దేవీపట్నం మండలంలో ఉన్న శివాల యాలు అన్నీ కూడా భక్తులతో దేవాలయాలు కిటకిటలాడాయి.

## ప్రారంభాలకే పరిమితం - ప్రయాణీకులకు నరకం

గూడెంకొత్తవీధి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



మండలంలో దామనపల్లి పంచాయితీ పరిధిలో లింగవరం నుండి గొడుగుమామిడి ప్రాంతాలకు ప్రయాణించే వాహనదారులకు మెటల్ రోడ్డుతో అవస్థలు తప్పడం లేదు. ఆ రహదారి గుండా ప్రయాణించాలంటే వాహన దారులు హడలిపోతున్నారు. అధికంగా ప్రమాదాలు సంభవించటం తో సాహసం చేసి ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది.గత వైసిపి ప్రభుత్వ హయంలో రోడ్డు పనులు ప్రారంభించి మెటల్ వేసి వదిలేయడంతో రాళ్ళు పైకొచ్చి మరింత ప్రమాదకరంగా రహదారి మారిందని ఆ ప్రాంతాల ప్రజలు రహదారి గుండా ప్రయాణించే వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.పలుమార్లు రహదారి సమస్యపై సంబంధిత అధికారులకు ప్రజా ప్రతినిధులకు విన్నవించిన సమస్య కార్య రూపం దాల్చలేదని వాపోయారు. ప్రయాణికుల సమస్యలు ప్రమాద సంఘటనలపై స్పందిస్తూ కూటమి ప్రభుత్వ హయాంలో నైనా తారు రోడ్డు నిర్మాణానికి మోక్షం కల్పించాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

## శివనామస్మరణతో శైవక్షేత్రాలు



కొయ్యూరు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో శివాలయాలు శివ నామస్మరణతో మారుమోగిపోయాయి. మండలం లోని కొయ్యూరు, గాదిగుమ్మి, పెదమాకవరం, ఎం. మాకవరం, మర్రివాడ గ్రామాల్లోని శివాలయా లకు భక్తులు, ముఖ్యంగా మహిళలు బుధవారం తెల్ల వారుజాము నుండి చేరుకొని పుణ్య స్థానాలు ఆచరించి, ప్రత్యేక పూజలు జరిపించుకున్నారు. ఆలయాల వద్ద ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ప్రత్యేక అన్నసంతర్పణ నిర్వహించారు. ఇందులో భాగంగా కొయ్యూరులో ఆలయ కమిటీ సభ్యులు మొట్టడం అశోక్, మొట్టడం రాజశేఖర్ తదితరుల ఆధ్వర్యంలో స్థానిక అయ్యప్ప స్వామి సేవా సంఘం సహకారంతో భారీ స్థాయిలో అన్న సంతర్పణ నిర్వహించారు. మొత్తం మీద మహాశివరాత్రి సందర్భంగా మండలంలోని శివాలయాలన్ని భక్తులతో కిటకిటలాడాయి.

## వైద్య శిబిరానికి విశేష స్పందన

చింతపల్లి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

మండలంలోని తిరుమల పంచాయితీ గౌడ గ్రామంలో నేషనల్ మెడికోస్ ఆర్గనైజేషన్(ఎన్ఎంఓ) ఆంధ్ర ప్రదేశ్, భువనేశ్వర స్వస్థ సేవా యాత్ర ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. బుధవారం వైద్యులు హరిప్రియ, సూర్య తేజ సారథ్యంలో 10 మంది వైద్యులు రోగులకు సేవలందించారు. బిపి, షుగర్, థైరాయిడ్ వంటి సమస్యలతో బాధపడే వారిని కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన అనేకమంది రోగులకు వైద్యాన్ని అందించి ఉచితంగా మందులను అందజేశారు. బుధవారం మహాశివరాత్రి పండుగ కావడంతో వైద్య శిబిరానికి గ్రామస్తుల నుంచి విశేష స్పందన లభించింది. పరిసర ప్రాంత ప్రజలు పాల్గొన్నారు.






## ఎమ్మెల్సీ ఎన్నిక పోలింగ్‌కై సర్వం సిద్ధం..!



కొయ్యూరు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

ఈనెల 27న జరగనున్న ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికకు సంబంధించిన పోలింగ్ కై మండల కేంద్రంలో అధికారులు సర్వం సిద్ధం చేశారు. రాజేంద్రపాలెంలోని పోలింగ్ కేంద్రమైన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు బుధవారం సాయంత్రానికి పోలింగ్ సిబ్బంది చేరుకున్నా రు. రాజేంద్రపాలెం పోలింగ్ బూత్‌లో మొత్తం 161 ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. కాగా పోలింగ్ సంబంధించి సంబం ధిత అధికారులు అన్ని ఏర్పాట్లు ఇప్పటికే పూర్తి చేయగా, పోలింగ్ సందర్భంగా ఇటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కొయ్యూరు సీఐ పి. వెంకటరమణ నేతృత్వంలో కొయ్యూరు ఎస్సై కిషోర్ వర్మ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది నిఘా ఏర్పాటు చేశారు.ఉపాధ్యాయులు ఏపీటీఎఫ్, పిఆర్ టియు రెండు వర్గాలుగా విడిపోయి తమవ యూనియన్ మద్దతిచ్చిన అభ్యర్థి గెలుపుకై విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. ఇదిలా ఉండగా గతంలో ఎన్నడూ లేని విధంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలో ప్రభుత్వం ప్రత్యక్షంగా ఒక అభ్యర్థికి మద్దతు ఇవ్వడం ఇదే తొలిసారి అంటూ పిఆర్‌టియు నేతలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

## భక్తులకు పులిహోర పంపిణీ



హుకుంపేట, ఫిబ్రవరి26,ప్రభాతవార్త

మహా శివరాత్రి పండగ పర్వదినం సందర్భంగా మండలంలో గల మఠం గ్రామంలో వెలసిన మత్స్య గుండం మత్స్య లింగేశ్వర స్వామి పుణ్య క్షేత్రం, అడ్డు మండ గ్రామంలో వెలసిన ఉమా నిలకంటేశ్వర స్వామి పుణ్య క్షేత్రంలో కూడా ఆంధ్రప్రదేశ్ గిరిజన విలేకర్ల సంఘం ఆధ్వర్యంలో పులిహోర, మంచినీరు పంపిణీ కార్యక్రమం చేశారు. ముందుగా జిల్లా జాయింట్ కలెక్టర్, ఐటిడిఏ ఇన్చార్జి ప్రాజెక్ట్ అధికారి అభిషేక్ గౌడు, సబ్ కలెక్టర్ శౌర్య మన్ పటేల్, పూర్వ ఐటిడిఏ పీవో పోలవరం అడ్మినిస్ట్రేషన్ అధికారి వి.అభిషేక్, స్థానిక మండల పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సన్యాసినాయుడు, చేతుల మీదుగా ప్రారంభించారు. ఏపీ టీఆర్ఏ ప్రతి ఏడాది నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగానే ఈ కార్యక్ర మన్ని 11 మండలాల నుండి గిరిజన విలేకర్ల సంఘం నుండి అధిక సంఖ్యలో సంఘా సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పోటెత్తారు. ఉదయం 10 గంటల నుండి 2 గంట వరకు 3 వేలమంది భక్తులకు పులిహోర, మంచినీరు పంపిణీ చేశారు. కాగా గిరిజన విలేకర్ల ఆధ్వర్యంలో పులిహోర మంచినీరు పంపిణీలకి జిల్లా అధికార్లు, వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తు ప్రత్యేకంగా అభినందించారు.11 మండలాల నుండి ఆంధ్రప్రదేశ్ గిరిజన విలేకర్లు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## శ్రీఉమా నీలకంఠేశ్వర స్వామి ఆలయం వద్ద భారీ అన్న సమారాధన



పాడేరు, ఫిబ్రవరి26, ప్రభాతవార్త

పాడేరు గిరి కైలాస క్షేత్రంలో మహాశివరాత్రి సందర్భంగా ఉదయం నుంచి ప్రత్యేక దర్శనాలు పంచామృత అభిషేకాలు విశేష పూజలు శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి వారి సమేత శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. స్వామి వారి అన్నప్రసాదం స్వీక రణకు భక్తులు విశేషంగా తరలివచ్చారు. ఈ కార్యక్రమం లో ఆలయ ధర్మకర్త కొట్టగుళ్ళి సింహాచలం నాయుడు పాడేరు మేజర్సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి, కొట్టగుల్లి సుబ్బారావు, ఆలయ ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకటరత్నం, ఉపాధ్యక్షులు కొట్టగుల్లి రామారావు, వర్తక సంగం అధ్యక్షులు అనిల్ కుమార్ శివరాత్రి శ్రీనివాస్ వెయ్యాకుల సత్యనారాయణ పలాస బాలన్న కొట్టగుల్లి రమేష్‌నాయుడు గంగ పూజారి శివకుమార్ బోర్ర నాగరాజు సత్యవరపు సోమరాజు సిద్ధనాతి కొండలరావు దేశీది బాబురావు బొజ్జ వీర రాఘవులు కోనే శివ కొమ్మాజు వెంకటరమణ కొట్టగుళ్ళి పోతురాజు, మాజీ సర్పంచ్ వర్తన పిన్నయ్య దొర, మాజీ ఎంపిపీ వర్తన ముత్యాలమ్మ, ఉడా త్రినాధరావు, కుర్తాడ రామారావు, మహిళా ఆధ్యాత్మిక సేవా సంఘం సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## 28న జడ్డంగిలో ఏజెన్సీ డి.ఇ.ఓ.చే అన్నదానం

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా జడ్డంగి శ్రీశ్రీశ్రీ మల్లిఖార్జునస్వామి ఆలయం వద్ద 28న శుక్రవారం ఏజెన్సీ డి.ఇ.ఓ. ఎలిశెట్టి మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో అన్నదానం జరుగుతుందని ఆలయకమిటీ తెలిపారు. భక్తులు అందరూ పాల్గొని స్వామి వారి ప్రసాదంను స్వీకరించాలని ఆలయ కమిటీ కోరుతున్నారు.

## ఏఎస్ పేట గ్రామంలో గుళ్ళు ఆట ఆడిస్తున్న నలుగురు వ్యక్తులపై కేసు నమోదు



కసింకోట, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

మండలంలోని ఏఎస్ పేట గ్రామ శివారులో గుళ్ళు ఆట ఆడిస్తున్న నలుగురు వ్యక్తులపై కేసు కట్టినట్టు సీఐ అల్లు స్వామి నాయుడు తెలిపారు. బుధవారం మధ్యాన్నం తమకు వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు తమ సిబ్బందితో కలసి గుళ్ళు ఆటలు ఆడుతున్న స్థావరంపై దాడి చేశారు. ఈ దాడుల్లో 6 గుళ్ళు, ఒక నెంబర్ పట్టా, వారి వద్ద నుండి రూ.2630 నగదు స్వాధీనం చేసుకొని నలుగురుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ దాడుల్లో ఎస్సై మనోజ్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

## దారమఠంలో పోటెత్తిన భక్తులు...

### భక్తులకు అసౌకర్యం కలగకుండా పోలీస్ బందోబస్తు



గొలుగొండ, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

మహాశివరాత్రి సందర్భంగా ధారమఠం భక్తుల తో కిటకిటలాడింది. బూది స్నానం కోసం భక్తు లు పోటెత్తారు. మొదటి రోజు కావడంతో బుధ వారం ఉదయం నుండే భక్తులు భారీగా తరలి వచ్చారు. ఆలయ ప్రాంగణం మొత్తం భక్త జనసంద్రంగా మారింది. పుణ్యస్నానాల కోసం జలపాతాలన్నీ జనంతో నిండిపోయాయి. శ్రీ ఉమా ధార మల్లేశ్వర స్వామి దర్శనాల కోసం క్యూలైన్లు కొండను తాకాయి. గుడి ప్రాంగణం మొత్తం శివనామంతో ప్రళవిల్లింది. భక్తులకు అసౌకర్యం కలగకుండా భారీ నర్సీపట్నం డి.ఎస్.పి శ్రీనివాసరావు ఆదేశాలతో సిఐ రేవతమ్మ ఆధ్వర్యంలో భారీగా పోలీసులను మోహరించారు. కొండపై నుండి దిగు వరకు దిగువు నుండి రహదారి మొత్తం ఎక్కడ ఎస్సై పి.రామారావు సిబ్బందిని ఏర్పాటు చేశారు. ఇక ప్రత్యేక పూజలు దార మల్లేశ్వర స్వామిని దర్శించుకునేందుకు కుటుంబ సమేతంగా మండలంలోనే కాకుండా ఇతర మండలాలు జిల్లాల నుండి కూడా భక్తులు తరలివచ్చారు. ఇక్కడే ఏర్పాటు చేసిన అన్న ప్రసాదాల ఉత్సవ నిర్వహణ కమిటీ తోపాటు దాతలు కూడా భారీ అన్న సందర్భంగా ఏర్పాటు చేశారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా ప్రతి ఒక్కరికి అన్న ప్రసాదం అందేలా క్యూ లైన్లు ఏర్పాటు చేసి సర్పంచ్ మామిడి ఆదిలక్ష్మి ఆనంద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఒక భక్తులకు ఆహ్లాదం కొలిపేలా తీర్థం కూడా ఆలయ ప్రాంగణంలోనే ఉండడంతో పిల్లలు కేరింతలు కొట్టారు. జైంట్ వీల్ తో పాటు పిల్లలకి కావలసిన ఆట వస్తువులు మహిళలకు కావలసిన అలంకరణ వస్తువులు, పప్పు, ఖర్జూరం బెల్లం జీళ్ళు కోట్లు కూడా వెలసాయి. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మైక్ అనౌన్స్మెంట్, ఆరోగ్యశాఖ మెడికల్ క్యాంప్, సత్యసాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ సౌకర్యం కల్పించారు. అలాగే ఈ ఏడాది లగేజ్ దాచేందుకు కౌంటర్ కూడా ఏర్పాటు చేయడం విశేషం. మొదటి రోజు రహదారిలో కొద్దిపాటి అంతరాయాలతో పూర్తిగా ప్రశాంతంగా సాగిందని చెప్పవచ్చు.

## ఉత్తరవాహిని తీరంలో శివరాత్రి శోభ



నర్సీపట్నం,ఫిబ్రవరి 26,ప్రభాతవార్త

నర్సీపట్నం మున్సిపాలిటీ బలిఘట్టం ఉత్తరవాహిని నదీ ఒడ్డున త్రిశూల పర్వంపై బ్రహ్మలింగేశ్వర స్వామి పుణ్యక్షేత్రానికి మహాశివరాత్రిని పురస్కరిం చుకొని భక్తులు పోటెత్తారు. ఉ త్తరవాహిని నదీలో పుణ్యస్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించు కున్నారు. అలాగే పాకలపాడు గురుదేవుల ఆశ్రమం లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అదే విధంగా ఉత్తరవాహిని సమీపంలో గల సత్యనారాయణస్వామి ఆలయంలో కూడా ప్రత్యేక పూజలు చేశారు. ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు.

## మహాశివరాత్రి సందర్భంగా భారీ అన్నసమారాధన కార్యక్రమం



నర్సీపట్నం,ఫిబ్రవరి 26,ప్రభాతవార్త

నర్సీపట్నం మున్సిపాలిటీ పెద్ద చెరువు వద్ద గల శ్రీ కాశీవిశ్వేశ్వర అన్నపూర్ణ ఆలయం వద్ద శ్రీకాశీవిశ్వేశ్వర అన్నపూర్ణ అన్నదాన క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం మహాశివరాత్రిని పురస్కరించుకొని 1500 మందికి అన్నసమా రాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్ చార్జ్, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీర సూర్యచంద్ర హాజరై స్వయంగా భక్తులకు వడ్డించారు. అనంతరం సూర్యచంద్ర మాట్లాడుతూ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేస్తున్న ఇటువంటి మంచి కార్యక్రమంలో పాల్గనడం ఆనందంగా ఉందన్నారు. ట్రస్ట్‌కు అవసర మైన సహాయ సహకారాలు అందిస్తానని చెప్పారు. పట్టణానికి చెందిన వెలగా నారాయణరావు, జనసేన నాయకులు లోకారపు అప్పారావు, ట్రస్ట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## పెనుగొల్లు గ్రామంలో విషాదం.. యువకుడు మృతి..!



నక్కపల్లి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

ఎస్.రాయవరం మండలం పెనుగొల్లు గ్రామంలో మహా శివరాత్రి రోజున విషాదం చోటు చేసుకుంది. బుధవారం ఉదయం పెనుగొల్లు గ్రామంలో వరహ నది కర్ని పంపు వద్దకు ఫక్కుర్తి చరణ్ (20) తన బంధువులతో కలసి స్నానానికి నదిలోకి దిగారు. దీనిలో ఇద్దరు యువకులు ఈత రాకపో వడంతో మునిగి పోతుండగా, మిగిలినవారు ఒక యువకుడిని రక్షించినట్లు బంధువులు తెలిపారు. గల్లంతైన ఫక్కుర్తి చరణ్‌ను స్థానికులు గాలించి వెలికి తీశారు. అప్పటికే అపస్మారక స్థితికి చేరిన చరణ్ ను హుటాహుటిన స్థానిక నక్కపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అప్పటికే వైద్యులు తెలిపారు. సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు యస్.ఐ.విభీషణరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నర్సీపట్నం ఎన్టీఆర్ స్టేడియంలో ఉరేసుకొని యువకుడు మృతి

నర్సీపట్నం, ఫిబ్రవరి 26,ప్రభాతవార్త



నర్సీపట్నం ఎన్టీఆర్ స్టేడియంలో ఓ యువకుడు చెట్టుకు ఉరివేసుకొని మృతి చెందాడు. వాకింగ్ వచ్చిన వాకర్స్ చెట్టుకు వేలాడుతున్న మృతదేహాన్ని గమనించి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో వెంటనే నర్సీపట్నం టౌన్ ఎస్సై ఉమామహేశ్వరరావు సంఘటన స్థలానికి చేరుకొని మృతుని వివరాలు సేకరించారు. మృతదేహం సమీపంలోని బ్యాగులో గల ఆధార్ కార్డు చూసి అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం నడింపాలెం గ్రామానికి చెందిన పనసల చంద్రశేఖర్‌గా గుర్తించారు. విషయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు.

## బలిఘట్టం ఉత్తరవాహినిలో గంగాహారతి వైభవం



నర్సీపట్నం,ఫిబ్రవరి 26,ప్రభాతవార్త

నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలోని బలిఘట్టం ఉత్తరవాహినీ నదీ తీరంలో బుధవారం సాయంత్రం మహా శివరాత్రి సందర్భంగా గంగాహారతి కార్యక్రమా న్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, వారి సతీమణి చింతకాయల పద్మావతి, వారి తనయుడు చింతకాయల రాజేష్, వారి సతీమణి దివ్యశ్రీ రాజేష్ కుటుంబ సమేతంగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. గంగాహారతి కార్యక్రమం వేద పండితుల మంత్రోచ్చరణల నడుమ ఎంతో వైభవంగా కొనసాగింది. భక్తులు తరలివచ్చి గంగా హారతిని వీక్షించారు. గంగా మాత పూజలతో ప్రారం భమైన ఈ కార్యక్రమం, పూజారుల వేదమంత్రాల నడుమ హారతులు సమర్పణతో ముగిసింది. భక్తులు హారతిని తిలకిస్తూ భక్తి పారవశ్యంతో సంబరాలు జరిపారు. గంగానదీ పుష్కర గాథను పండితులు వివరించారు.

## నాయీ బ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గం



అనకాపల్లి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

నాగులాపల్లి జగ్గయ్యపేట అగ్రహా రంలో గల శ్రీ పర్వత వర్ధిని సహిత రామలింగేశ్వర దేవస్థానంలో ఓం శివయ్య నాయీ బ్రాహ్మణ సంఘ సమావేశం జరిగింది. సమావేశం లో నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. సంఘ అధ్యక్షులుగా కొడమంచిలి దక్షిణేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా ద్రాక్షారపు సూరి అప్పారావు, కార్యదర్శిగా కొడమంచిలి అప్పారావు, కోశాధికారిగా సిరిపల్లి రమణ, సలహాదారునిగా కాదులూరి శంకరరావు ఎన్నికయ్యారు. 50 సంవత్సరాలు కలిగిన నాయీ బ్రాహ్మణులకు ప్రభుత్వం పెన్షన్, యువతకు సెలూన్ షాపులు పెట్టుకునేందుకు అవసరమైన సబ్సిడీ రుణాలను అందించాలని ఈ మేరకు సమావేశంలో తీర్మానం చేసారు. సంఘ పెద్దలు చల్లపల్లి అచ్యుతరావు, జొన్నాడ సతీష్, రాయవరపు చిట్టిబాబు, మునగపాక శ్రీనివాసరావు, చల్లపల్లి కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

## టిఫిన్ సెంటర్ వద్ద మద్యం..

### తెల్లవారుజామున 16 మద్యం సీసాలతో ఒకరిని అదుపులోకి తీసుకున్న ఎక్సైజ్ ప్రొహిబిషన్ పోలీసులు..

ఎలమంచిలి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



పట్టణములోని త్రిమూర్తుల స్వామి ఆలయం ఆంజ నేయస్వామి ఆలయం సమీపంలో టిఫిన్ సెంటర్ వద్ద మద్యం సీసాలతో ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకు న్నట్లు ఎక్సైజ్ ప్రొహిబిషన్ సిఐ తేజో వెంకట కుమార్ తెలిపారు. ఎక్సైజ్ ప్రొహిబిషన్ సీఐ తెలిపిన వివరాలు ప్రకారం మంగళవారం సాయంత్రం నుండి గురు వారం సాయంత్రం వరకు ఎమ్మెల్సీ ఎన్నికల దృశ్య మద్యం షాపులను సీలు వేసామని, కానీ మాకు వచ్చిన సమాచారం మేరకు పట్టణంలోని మెయిన్ రోడ్డు వద్ద గల త్రిమూర్తుల స్వామి గుడి ఆంజనేయస్వామి గుడి సమీపంలో గల టిఫిన్ సెంటర్ వద్ద మద్యం అమ్ముతున్నట్లు సమాచారం రావడంతో అక్కడికి వెళ్లి తనిఖీ చేయగా సుమారు 16 మద్యం సీసాలతో ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు తెలియజేశారు.

## భక్తులతో కిటకిటలాడిన శ్రీ సాంబమూర్తి ఆలయం

అనకాపల్లి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



మునగపాక శ్రీ సాంబమూర్తి ఆలయం బుధవారం భక్తులతో కిటకిటలాడింది. తెల్లవారు జామున 4 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకూ ఆలయ అర్చకులు రాంబిల్లి రామలింగేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. మునగపాక పరిసర ప్రాంతాల నుంచి భక్తులు రావడంతో క్యూ లైన్లు కిటకిటలా డాయి. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవస్థానం ఛైర్మన్ బూడిద శ్రీనివాసరావు ఏర్పాట్లు చేశారు.

## బండరాయిపై అందమైన శివ రూపం..!

కొయ్యూరు, ఫిబ్రవరి26, ప్రభాతవార్త



బండ రాయిపై అందమైన శివుని చిత్రాన్ని గీచి మర్రివాడగ్రామ యువ కళాకారుడు తన ప్రతిభ చాటుకున్నారు. మండలంలోని మర్రి వాడ గ్రామస్థులు మహాశివరాత్రి సందర్భంగా గ్రామానికి దరిలోని అటవీ ప్రాంతంలో ఒక జల పాతాన్ని కనుకొనగా, గ్రామ యువ కులు ఆ జలపాతం వద్ద గల బండరాళ్ల పై గ్రామానికి చెందిన యువకులు శివుడు, తదితర దేవుళ్ళ చిత్రాలను అందంగా గీయడంతో ఆ జలపాత ప్రాంతమంతా అందంతో పాటు, ఆధ్యాత్మి కత సంతరించుకుంది. దీనితో బుధవారం గ్రామస్తులంతా ఆ జలపాతం వద్ద మహాశివరాత్రి ప్రత్యేక పూజలు నిర్వహించు కోవడం ఆకర్షణగా మారింది.

## శివాలయాల్లో మారు మ్రోగిన శివ నామస్మరణ:.

పాడేరు,ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



మహాశివరాత్రి సందర్భంగా పాడేరు ప్రాంతంలో ఉన్న శివాలయాలు శివ నామ స్మరణతో మారు మ్రోగాయి. శివరాత్రి సందర్భంగా పాడేరు పట్టణంలో ఉన్న శ్రీ ఉమా నీ స్వామి వారి ఆలయానికి భక్తులు ఉదయం నుంచే బారులు తీరారు. స్వామి వారి దర్శనానికి వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ ప్రసాదాన్ని పంపిణీ చేశారు. అలాగే పాత పాడేరులో ఉన్న స్వయంభూ శివాలయానికి భక్తులు పోటెత్తారు. దీంతో భక్తులతో శివాలయం కిక్కిరిసి పోయింది. అలాగే త్రిలింగేశ్వర స్వామీ వారి ఆలయానికి భక్తులు బారులుతీరారు. కోవెల పుట్ట శివాలయాన్ని భక్తులు దర్శించుకున్నారు. అలాగే శివాలయాల్లో భక్తులు బారులు తీరడంతో కిటకిటలాడాయి.

## శివనామ స్మరణలతో పోటెత్తిన శివాలయాలు...!



కూనవరం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :

అల్లూరిజిల్లా కూనవరం మండలంలో మహాశివరాత్రి పర్వదినాన శివనామ స్మరణల తో శివాలయాలు భక్తుల తాకిడితో కిక్కిరిసాయి. ప్రముఖ పురాతన ఆలయమైన కుమారస్వామి గూడెం గుట్ట పైనున్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో ఉదయం నుండే భక్తులతో కిటకిట లాడింది. వేలాది మంది భక్తులు సుదూర ప్రాంతాల నుండి కూడా వచ్చి ఆలయంలో పూజలు నిర్వహించారు. ఇక్కడ జరిగిన తిరునాళ్లలో రాత్రంతా భక్తులు జాగారం చేయడం జరిగింది. తెల్లవారుజామున 3 గంటలకు వేద పండితుల మంత్రార్చనలతో వల్లి దేవి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణాన్ని భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో తిలకించారు. ఉదయం నుండే పోలీసులు విస్తృత బందోబస్తు నిర్వహించారు. ఏ ఎస్ పి పంకజ్ కుమార్ మినా పర్యవేక్షణలో స్థానిక ఎస్సై లత శ్రీ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. అలాగే అటవీశాఖ సిబ్బంది బందోబస్తులో పాల్గొనడం జరిగింది.

**కూనవరంలో..**

శబరి, గోదావరి సంగమ స్థలమైన కూనవరంలో నున్న శివాలయం ఉదయం నుండే భక్తులతో కిటకిట లాడింది. భక్తులు నదులలో పుణ్య స్థానాలు ఆచరించి ఆలయంలో పూజలు నిర్వహించారు. రాత్రి 12 గం.కు శివపార్వతుల కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది. కమిటీ సభ్యులు విస్తృత ఏర్పాట్లు చేశారు.

## శివుని ఆశీస్సులు అందరికి ఉండాలి..

పాడేరు,ఫిబ్రవరి26, ప్రభాతవార్త



శివుని అశీసులు ప్రతి ఒకరికి ఉండా లాని దారేలా సర్పంచ్ పాండురంగ స్వామి శివాలయంలో ప్రతేక పూజలు చేసారు సాయంత్రం జరిగిన హెూమం లో ప్రత్యేకంగా పాల్గొని హెూమంని దిగ్విజయం చేశారు శివుని ఆశీస్సులతో శివ భక్తులు అందరూ హాయిగా ఉండా లని వారి కుటుంబాల్లో మంచి జరగా లని శివుని ఆశీస్సులు లేకుండా ఏమి చేయలేమని శివ పార్వతుల కలయిక రోజున శివరాత్రి పండుగలో భక్తులు వందలాదిమంది ఉత్సాహంతో భక్తి శ్రద్ధతో రావటం ఎంతో ఆనందకరమని శివుని ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని కోరుతున్నానని సర్పంచ్ అన్నారు ఈ కార్యక్రమంలో శివాలయం పంతులు లోహిస్తాసు మత్స్యరాజు స్థానిక ఎంపిటిసి మల్లికార్జున్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు కోటేశ్వరరావు ఆనందరావు ఈశ్వరరావు గోపాల్ శెట్టి పుండరీ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు జిల్లాలో విద్యా సంస్థలకు స్థానిక సెలవు

పాడేరు,ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

ఈ నెల 27వ తేదీన శ్రీకాకుళం-విజయనగరం-విశాఖపట్నం జిల్లాల ఉపాధ్యాయ నియోజక వర్గానికి ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో పాడేరు డివిజన్లో ఉన్న అన్ని విద్యా సంస్థలకు స్థానిక సెలవు దినంగా ప్రకటిస్తూ జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేసారు. అదేవిధంగా తూర్పు-పశ్చిమ గోదావరి జిల్లాల పట్టబద్రుల నియోజక వర్గానికి ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో రంపచోడవరం, చింతూరు డివిజన్ల ఫరిధిలో కూడా అన్ని పాఠశాలలకు స్థానిక సెలవుగా కలెక్టర్ ప్రకటించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ప్రైవేటు ఎయిడెడ్ ఎయిడెడ్ పాఠశాలలకు స్థానిక సెలవుగా గమనించి విద్యాశాఖ అధికారులు సంబంధిత పాఠశాలల యాజమాన్యాలకు తెలియజేయాలని కలెక్టర్ ఆదేశించారు.

## జీకేవీధిలో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

గూడెంకొత్తవీధి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



మండలంలో పలు గ్రామాలలో మహాశివ రాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నవవస్త్ర ధారణతో కుటుంబ సమేతంగా దేవాలయాలకు చేరుకుని భక్తిశ్రద్ధలతో భక్తులు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. పార్వతీ పరమే శ్వరుల ఆలయాలు భక్తులతో కిటకిటలాడుతుండ డంతో సందడి వాతావరణం నెలకొంది. శివనామ స్మరణతో ఆలయాలు మారుమ్రోగాయి. వందల మందికి అన్న సమారాధన ఏర్పాటు చేయడంతో భక్తులు ప్రసాదాన్ని స్వీకరించారు. డప్పు వాయిద్యాలతో పూజలు నిర్వహించి పూజారుల సమక్షంలో మహాశివరాత్రి వేడుకలను నిర్వహించారు.

## శివనామ స్మరణతో మత్స్య గుండానికి పోటెత్తిన భక్తులు

హుకుంపేట, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



ప్రముఖ శైవ క్షేత్రమైన మత్స్యగుండం లోశివ నామస్మరణతో బుధవారం మారు మ్రోగింది. మత్స్యలింగే శ్వర స్వామి వారి జాతర మహోత్సవలు సందర్భంగా రెండవ రోజు మహా శివరాత్రి పర్వదినం సంద ర్భంగా వేకువజాము నుండి భక్తులు వేలాదిగా తరాలివచ్చి మత్స్యలింగేశ్వర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే పాడేరు ఐటీడీఏ ఇంచార్జి ప్రోజెక్టు అధికారి అభిషేక్ గౌడ, పాడేరు సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్ దంపతులు అలాగే పోలవరం అడ్మినిస్ట్రేషన్ అధికారి వి.అభిషేక్, పాడేరు మాజీ శాసన సభ్యులు గిడ్డి ఈశ్వరి, స్వామి వారిని దర్శించు కోగా ఉత్సవ కమిటీ సభ్యులు వారికి సన్మానించి స్వామి వారి చిత్రపటం తీర్థ ప్రసాదాలు అందజేశారు. మఠం గ్రామం నుండి మత్స్య గుండం డప్పుల వాయిద్యాలతో మందు గుండు సామాగ్రితో స్వామివారి పల్లకి సేవ కనులు పండగగా ఊరేగింపు జరిగింది. అనంతరం భక్తులు మరియు విరాల దాతల సహకా రంతో దేవాలయం మరియు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్నసంతర్పణ నిర్వహించారు. హుకుం పేట సర్కిల్ ఇన్స్పెక్టర్ సన్యాసి నాయుడు ఆద్వర్యంలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ఎప్పటి కప్పుడు పర్యవేక్షిస్తూ ఎటువంటి అవాయించనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు చేపట్టారు. హుకుంపేట మండల అభివృది అధికారి, మండల రెవెన్యూ అధికారి, సిబ్బందిని వివిధ స్థలాల వద్ద కేటాయించి వారి విధులను పర్యవేక్షించారు. హుకుంపేట ప్రభుత్వ ఆసుపత్రి, ఆంధ్ర వనవాసి కళ్యాణ ఆశ్రమం ఆద్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహించారు. ఆర్‌డబ్లు అస్ సిబ్బంది భక్తులకు స్నానాలకు నీరు, త్రాగునీరు ఏర్పట్లు చేశారు, ఎలక్ట్రికల్ సిబ్బంది విద్యుత్ అంతరాయం లేకుండా పర్యవేక్షణ చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్ పర్సన్ మఠం శాంతకుమారి, ఆలయ కమిటీ సభ్యులు టీ అప్పారావు, ఉత్సవ కమిటీ అధ్యక్షకార్యదర్శులు మినుముల గోపాల పాత్రుడు, పాంగి మత్స్య కొండ బాబు, కమిటీ సభ్యులు మఠం రాంబాబు, తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


రిపోర్టర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖ జిల్లా గాజువాక స్టాఫ్ రిపోర్టర్, పరవాడ, సబ్బవరం, అచ్యుతాపురం, బుచ్చయ్యపేట, రావికమతం, చీడికాడ, మాడుగుల, కె.కోటపాడు, దేవరాపల్లి, కోటవురట్ల, పాయకరావుపేట రూరల్, నాతవరం విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది.

అభ్యర్థులకు కావలసిన అర్హతలు

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలతో 01-03-2025 శనివారం ఉదయం 11 గంటలకు వార్త ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

ఫోన్ నెం. 9394447666, 9966228878



CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, hitherto known as DURRI LOKESH KUMAR son of DURRI APPARAO residing at 6-55-127/2, Gollaveedhi, Tagarapuvalasa, Bheemunipatnam, Po:Chittivalasa, Dist; Visakhapatnam, Andhra Pradesh-531162 have changed my name and shall hereafter be known as AHMED ALI.

(Ro.No. 190)

★ I, DURRI LOKESH KUMAR son of DURRI APPARAO residing at 6-55-127/2, Gollaveedhi, Tagarapu valasa, Bheemunipatnam, Po: Chittivalasa, Dist; Visakhapatnam, Andhra Pradesh-531162, do hereby solemnly affirm and, declare that I have embraced ISLAM and renounced HINDUISM with effect from 05-02-2025

(Ro.No. 190)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## నారువలో వాటర్ ట్యాంక్ క్లీనింగ్



రణస్థలం, ఫిబ్రవరి 26(ప్రభాతవార్త)

మండలంలోని నారువ పంచాయతీకి సంబంధించిన వాటర్ ట్యాంక్‌ను పంచాయతీ కార్యదర్శి డి మల్లేశ్వర రావు ఆధ్వర్యంలో బుధవారం శుభ్రపరిచారు. ట్యాంక్ ద్వారా గ్రామస్తులకు అందించే తాగునీరు పరిశుభ్రంగా ఉండేలా బ్లీచింగ్ చల్లించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి మల్లేశ్వరరావు మాట్లాడుతూ ప్రస్తుతం వేసవి కారణంగా పరిశుభ్రమైన తాగునీరు గ్రామస్తులకు అందించాలనే ఉద్దేశ్యంతో వాటర్ ట్యాంక్‌ను శుభ్ర పరచడం జరిగిందన్నారు. అలాగే పంచాయతీలోని పారిశుద్యం పనులు చేపట్టామని ఆయన తెలిపారు. పంచాయతీ వాటర్ ట్యాంక్‌ను శుభ్రపరచడం, అలాగే పంచాయతీ కాల్వల్లో మురికి నీటి శుధ్యం పనులు చేపట్టడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఎమ్మెల్యే ఎన్ఇఆర్ అధ్వర్యంలో ఘనంగా శివపార్వతీల కళ్యాణ మహోత్సవం

రణస్థలం, ఫిబ్రవరి 26(ప్రభాతవార్త)



మండలంలోని తిరుపతిపాలేం గ్రామంలో గల శ్రీశ్రీశ్రీ ఉమారామలింగేశ్వర ఆలయ ధర్మకర్త, ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు ఆధ్వర్యంలో బుధ వారం మహాశివరాత్రి సందర్భంగా శివపార్వతీల కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. నియోజక వర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే కుటుంబ సమేతంగా శివపార్వతిలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి, బంటుపల్లి సర్పంచ్ రజనీఎన్ఇఆర్, తిరుపతిపాలేం సర్పంచ్ ఆకుల రవికుమార్, ఎన్ఇఆర్ స్కూల్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ డైరెక్టర్ ఎన్ తేజ, గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

## సంక్రాంతికి వస్తున్నాం

గార, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

ఈ ఏడాది సంక్రాంతి బ్లాక్‌బస్టర్‌గా నిలిచిన సంక్రాంతికి వస్తున్నాం సినిమాను వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా ప్రసారం చేసేందుకు జీ తెలుగు సిద్ధమైందని మీడియా ప్రతినిధి తెలిపారు. జీ తెలుగు 16 సీరియల్స్ పోటీ పడే సూపర్ సీరియల్ ఛాంపియన్‌షిప్, మధ్య తరగతి కుటుంబ కథతో ప్రేక్షకులను ఆకట్టుకునేలా రూపొందుతున్న లక్ష్మీ నివాసం సీరియల్‌ను ప్రారంభించనుందని, సంక్రాంతికి వస్తున్నాం మార్చి 1 (శనివారం) సాయంత్రం 6 గంటలకు నటులు శ్రీకాంత్, రోజా, రాశి డైరెక్టర్ అనిల్ రావిపూడి అతిథులుగా హాజరైన సూపర్ సీరియల్ ఛాంపియన్‌షిప్ గ్రాండ్ లాంచ్ మార్చి 2 (ఆదివారం) సాయంత్రం 6 గంటలకు ప్రేమ, బాధ్యత, బంధాలే ప్రధానంగా సాగే సరికొత్త సీరియల్ లక్ష్మీ నివాసం ప్రారంభం మార్చి 3 (సోమవారం) రాత్రి 7 గంటలకు జీ తెలుగులో ప్రసారం కానున్నదన్నారు.

## మార్మోగిన శివనామస్మరణ

### మహాశివరాత్రి సందర్భంగా కిటకిటలాడిన దేవాలయాలు

కంచిలి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



కంచిలి, చుట్టుప్రక్కల ప్రాంతాల్లో మహాశివరాత్రి సందర్భంగా భక్తులు శివనామస్మరణతో తన్మయత్వం చెందారు. మండలంలో ఎక్కడ చూసినా వేకువ జాము నుంచే దేవాలయాలు భక్తులతో కిటకిటలా డాయి. ముఖ్యంగా స్వయంభూగా వెలసిన దేవాల యాలు పాతాళేశ్వరస్వామి, పుడాభద్ర, మకరాం పురం, కత్తివరం గ్రామాల్లో గల ఈశ్వర దేవాలయాల్లో భక్తుల సందడి నెలకొంది. ఎక్కడ చూసినా భక్తులు శివనామస్మరణతో భక్తిని చాటుకున్నారు. చాలా దేవాలయాలు భక్తులకు ప్రత్యేక సౌకర్యాలు ఏర్పాటు చేసి ఎటువంటి ఆటంకాలు లేకుండా పటిష్ట చర్యలు చేపట్టారు. సాయంత్రం వరకు దేవాల యాల వద్ద భక్తుల సందడి నెలకొంది. శ్రీరాంపురం గ్రామంలో గల దేవాలయం వద్ద ప్రతి ఏటా జాతర జరుపుకుంటున్నారు. మండపల్లి గ్రామం వద్ద సీతయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహామృత్యుంజయ హోమం జరుపుకున్నారు. పూజల్లో పాల్గొన్న భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం కూడా జరిపారు.

## సీతయ్య ఫౌండేషన్‌లో మహామృత్యుంజయ హోమం

కంచిలి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



సీతయ్య ఫౌండేషన్ వానప్రస్థాశ్రమంలో లోక కల్యాణార్థం బుధవారం శివరాత్రి సందర్భంగా మహా మృత్యుంజయ హోమంను 121 దంపతులచే 121 హోమ గుండములతో ఆధ్యాత్మికతతో మృత్యుంజయ యాగంను నిర్వహించారు. యాగంను తిలకించిన వేలాది మంది భక్తులకు అన్నసమారాధన ఏర్పాటు చేసిన కంచిలి గ్రామస్తులకు సీతయ్య ఫౌండేషన్ తరపున వ్యవస్థాపకులు జి.రమేష్, జి.మోహన్‌లు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే సహచర సభ్యులు సాన గణేష్, కిమ్మోజి ఢిల్లేశ్వరరావులకు ధన్యవాదాలు తెలిపారు.

## ఆర్థిక అక్షరాస్యతపై ప్రత్యేక ప్రతిభావంతులకు అగగాహన

పాతపట్నం/కొత్తూరు, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



మండలంలో సీది గ్రామంలో సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ ఫర్మేషన్ (ఎస్ఎస్‌టి) స్వచ్ఛంద సేవా సంస్థ నేతృత్వంలో హిరమండలం ఆర్థిక అక్షరాస్యత కేంద్రం (సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ లిటరసీ) కౌన్సిలర్ల ఆధ్వ ర్యంలో మహిళా ప్రత్యేక ప్రతిభావంతులతో బుధవా రం ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు–2025 ఘనంగా జరిగాయి. ఈ ప్రత్యేక కార్యక్రమానికి పాసి గంగుపేట మహిళా సర్పంచ్ గేదెల వెంకటలక్ష్మి ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. ఈమెతో పాటు ప్రముఖ న్యాయవాది మాజీ అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గేదెల సూర్యం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఏజీపీ సూర్యం మాట్లాడుతూ సైబర్ నేరాలు, బ్యాంకింగ్ విధి విధానాలు తదితర అంశాలపై హాజరైన మహిళలకు అవగాహన కల్పించారు. అంతకంటే ముందు ఎస్ఎస్‌టి సంస్థ సిబ్బంది, హిరమండలం సిఎఫ్ఎల్ కౌన్సిలర్లు పి.హేమలత, పి.వెంకటేశ్వర రావులు మాట్లాడుతూ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యాన్ని, ప్రత్యేకతను మహిళా ప్రత్యేక ప్రతిభావంతులకు వివరించారు. బ్యాంకు బీమాలు, ఏటిఎం వినియోగం, లాభాలు, సుకన్య సమృద్ధి యోజన, అటల్ పెన్షన్, తదితర అంశాలతో పాటు గృహ బడ్జెట్ బ్యాంకు ఖాతా తెరవడం, సూక్ష్మ పొదుపులు ఎలా చేసుకోవాలన్న అంశాలు గురించి సభ్యులకు అవగాహన కల్పించారు. కార్యక్రమానంతరం పలువురు ప్రత్యేక ప్రతిభావంతులైన చిట్టెమ్మ, పుష్పలతలు మాట్లాడుతూ వికలాంగులమైన మమ్మల్ని ప్రతి ఒక్కరూ చిన్నచూపు చూస్తూ పట్టించుకోని నేపథ్యంలో మమ్మల్ని అందరినీ ఒక చోట చేర్చి పలు ఆర్థిక అంశాలు పట్ల అవగాహన కల్పించి ప్రత్యేక ప్రతిభావంతులుగా గుర్తించిన కార్యక్రమ నిర్వాహకులు ఎస్ఎస్‌టి సంస్థ ఏర్పాటు చేసిన యూనియన్ బ్యాంక్ వారికి వారంతా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అదే మాదిరిగా సర్పంచ్ గేదెల వెంకటలక్ష్మి, ప్రముఖ న్యాయవాది, మాజీ ఏజీపీ గేదెల సూర్యంలు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రత్యేక ప్రతిభావంతుల కోసం ఇటువంటి కార్యక్రమాలు ఏర్పాటు చేసిన భారతీయ రిజర్వు బ్యాంకు, ఎస్ఎస్‌టి సంస్థకు, యూనియన్ బ్యాంకుకు, సంస్థ సిబ్బంది, కౌన్సిలర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ కార్యక్రమంలో తెలుసుకున్న అంశాలను తూచా తప్పకుండా పాటించాలని సభ్యులను కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ గేదెల వెంకటలక్ష్మి, ప్రముఖ న్యాయవాది, మాజీ ఏజీపీ గేదెల సూర్యం, హిరమండలం సిఎఫ్ఎల్ కౌన్సిలర్లు పి.హేమలత, పి.వెంకటేశ్వరరావులతో పాటు 30మంది మహిళా ప్రత్యేక ప్రతిభావంతులు పాల్గొన్నారు.

## దాతల సహకారంతో శివునికి నాగాభరణం

ఆముదాలవలస, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

మండలం బెలమాం గ్రామంలో వేంచేసి యున్న భీమలింగేశ్వరస్వామికి అదే పంచాయతీ లొద్దలపేట గ్రామానికి చెందిన పూజారి చుక్కారావు రాధమ్మ దంపతులు శివునికి వెండితో కూడిన నాగాభరణాన్ని తయారు చేసి మహాశివరాత్రి సందర్భంగా ఆలయానికి బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా నాగాభరణానికి, శివలింగానికి, పండితుడు కవికొండల విశ్వనాథం పంతులు ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శివలింగానికి అలంకరించారు. లక్ష 18 వేల రూపాయలు వెచ్చించి వెండి కొనుగోలు చేసి నెల రోజులుగా ఈ నాగాభరణాన్ని ప్రత్యేకంగా తయారు చేయించి, శివరాత్రి సంద



ర్భంగా బుధవారం శివలిం గానికి అలంకరించారు. గ్రామ స్తులు పరిసర గ్రామ ప్రజలు స్వామివారిని దర్శించుకుని పూజలు చేపట్టారు. శివున్ని దర్శించుకున్న వారిలో ఆమ దాలవలస పురపాలక సంఘం కమిషనర్ పూజారి బాలాజీ ప్రసాద్ దంపతులు ఉన్నారు.

## భవిష్యత్తు ఆర్థిక అవసరాలకు జీవితబీమా

టెక్కలి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

భవిష్యత్తుకు ఆర్థిక భద్రత కల్పించడానికి జీవితబీమా ఎంతగానో సహాయపడుతుందని హెచ్‌డిఎఫ్‌సి ప్రొడక్ట్స్ అండ్ సెగ్మెంట్స్ హెడ్ అనీష్‌ఖన్నా అన్నారు. భారతదేశంలోని ప్రముఖ జీవితబీమా సంస్థ హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ తన తాజా ఉత్పత్తి హెచ్‌డిఎస్‌పి లైఫ్ క్లిక్2 అచీవ్ పర్ అడ్వాంటేజ్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రణాళిక స్వల్ప కాలిక అవసరాలను తీర్చడంతో పాటు దీర్ఘకాలిక ఆకాంక్షలకు మద్దతునిస్తుందన్నారు. ఈ ఉత్పత్తి ఒక వ్యక్తి యొక్క వివిధ జీవిత దశలకు సంబంధించిన మైలురాళ్లను దృష్టిలో ఉంచుకుని రూపొందించబడిందన్నారు.

## శ్రీముఖలింగం శివరాత్రి ఉత్సవాలు బందోబస్తు ఏర్పాట్లు పరిశీలించిన రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి

శ్రీకాకుళం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



మహాశివరాత్రి పర్వదినాన సందర్భంగా శ్రీముఖలింగంలో జరుగుతున్న శ్రీముఖలిం గేశ్వరస్వామి శివరాత్రి ఉత్సవాలు నేపథ్యం లో విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి, జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి బుధ వారం శ్రీముఖలింగేశ్వర ఆలయాన్ని సంద ర్శించి సామాన్య భక్తులు ప్రశాంతంగా స్వామి వారి దర్శనం చేసుకునేలా అవకాశం కల్పించి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతతంగా జరిగేందుకు ఆలయంలోపల, పరిసరాలను సందర్శించి క్యూలైన్లు నిర్వహణ భక్తుల దర్శనం చేసుకునే విధానం, భద్రతాపరమైన చర్యలను విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి, జిల్లా ఎస్పీ కెవి.మహేశ్వరరెడ్డి స్వయంగా పర్యవేక్షించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నిర్వహించవల్సిన విధులు గురించి జిల్లా ఎస్పీ కెవి.మహేశ్వరరెడ్డి బందోబస్తు విధుల్లో ఉన్న అధికారు లు, సిబ్బందికి పలు ముఖ్యమైన అంశాలపై సూచనలు చేసి సమన్వయంతో విదులు నిర్వర్తించాలని పేర్కొన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి 28వ తేదీ శుక్రవారం జరగనున్న ముఖలిం గేశ్వరస్వామి వారి చక్రతీర్థ స్నానాలు నేపథ్యంలో ఆలయం నుంచి బయలుదేరి విగ్రహాలు స్నానాలు జరిపించే వంశధార నది పరివాహక ప్రాంతాన్ని కాలినడక ద్వారా సందర్శించి మార్గమధ్యంలో తీసుకోవల్సిన భద్రత, బందోబస్తు ఏర్పాట్లు, నదీ పరివాహక ప్రాంతంలో ఏర్పాటు చేయనున్న బార్కేడ్లు, భక్తుల నియంత్రణ, ప్రశాంతంగా చక్రతీర్థ స్నానాలు జరిగేందుకు తీసుకోవల్సిన జాగ్రత్తలు అధికారులతో ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి మాట్లాడుతూ జలుమూరు మండలంలో నేటి నుంచి మూడు రోజుల పాటు జరగనున్న శ్రీముఖలింగేశ్వర ఆలయంలోని స్వామి మహాశివరాత్రి ఉత్సవాలు మరియు శుక్రవారం జరగనున్న చక్రతీర్థస్నానాలు బందోబస్తు భద్రతాపరమైన అంశాలపై విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టితో కలిసి పరిశీలించడం జరిగిందని తెలిపారు. భక్తులందరూ ప్రశాంతంగా స్వామి వారి దర్శనం, స్నానాలు ఆచరించే విధంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. పటిష్ట బందోబస్తు, సీసీ కెమెరాలు, డ్రోన్ కెమెరాల పర్యవేక్షణలో ప్రశాంతంగా ఉత్సవం జరిపేందుకు అన్ని విధాలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. జిల్లా ఎస్పీ వెంట అదనపు ఎసీప కెవి.రమణ, డీఎస్పీలు డిఎస్ఆర్‌విఎస్ఎన్.మూర్తి, సిహెచ్ వివేకానంద్, ఇతర పోలీస్ అధికారులు, రెవెన్యూ, ఆలయ అధికారులు ఉన్నారు.

## శివనామస్మరణతో హోరెత్తిన శ్రీముఖలింగం

జలుమూరు, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా బుధ వారం దక్షిణ కాశీగా పేరు గాంచిన శ్రీముఖ లింగంతో మండలంలోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. శ్రీముఖలింగేశ్వరస్వామిని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ దంపతులు దర్శించుకున్నారు. పురోహితులు వారి పేరు మీదు గా గోత్రనామాలు చదివి పూజలు చేశారు. అదేవిధంగా విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి దంప తులు కూడా స్వామివారిని దర్శించుకున్నారు. పురోహితులు వారిపేరు మీద పూజలు నిర్వహించారు. శ్రీములింగేశ్వరస్వామిని దర్శించుకోవడానికి వేకువజాము నుంచే భక్తులు తండోపతండాలుగా క్యూలైన్‌లో నిల్చుని స్వామిని దర్శించుకున్నారు. ఇటు సూరవీధి వరకు అటు కాలింగవీధి వరకు భక్తులు బారులు తీరారు. గంటల తరబడి దర్శనం గురించి వేచి ఉన్నారు. దేవాదాయశాఖ వారు త్రాగునీరు, ఉచిత ప్రసాదం భక్తులకు ఇబ్బందుల్లేకుండా అందజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఎండ తగలకుండా టెంట్లు ఏర్పాటు చేయాలని ఆలయ ఈఓ ప్రభాకరరావును ఆదేశించారు. విశాఖ రేంజ్ డీఐజీ మాట్లాడుతూ అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చే అవకాశం ఉందని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని ఆదేశించారు. బుధవారం శ్రీముఖలింగంలోని ఆలయాన్ని ఎస్పీ కెవి.మహేశ్వరరెడ్డి సందర్శించారు. ఆలయం లోపల, పరిసరాలను సందర్శించి క్యూలైన్లు ఏర్పాటును పరిశీలించారు. బందోబస్తు విధుల్లో ఉన్న అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.

## సీతంపేటలో శివరాత్రి ఉత్సవాలు

సీతంపేట, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

మమాశివరాత్రి సందర్భంగా సీతంపేటలో ఉన్న శ్రీకాశీ విశ్వేశ్వరస్వామి ఆలయానికి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ఉదయం నుంచే భక్తులు దర్శనాలు నిర్వహించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఐదు రోజుల పాటు నిర్వహించే కాశీ విశ్వేశ్వర మహోత్సవాలకు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

## ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు

సీతంపేట, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని తహశీల్దార్ అప్పలరాజు తెలిపారు. బుధవారం స్థానిక ప్రభుత్వ ఆశ్రమ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. ఉపాధ్యాయ పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికలు సంబంధించి గురువారం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. దీనికి సంబంధించిన ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండడానికి అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. పోలింగ్ కేంద్రాన్ని పాలకొండ డీఎస్పీ రాంబాబు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అమ్మన్నారావు తన సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటి పన్నులు చెల్లించండి

సీతంపేట, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

సీతంపేట పంచాయతీ పరిధిలో నివాసం ఉంటున్న వారు ఇంటి పన్నులు చెల్లించి పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ స్పష్టం చేశారు. సీతంపేట గ్రామంలో ఇంటిపన్ను చెల్లించాలని విస్తృత ప్రచారం చేశారు. ఇళ్ల వద్దకు తమ సిబ్బంది వచ్చి ఇంటి పన్ను కట్టించుకున్న లేని యెడల పంచాయతీ కార్యాలయానికి వచ్చి కట్టిన వారికి రశీదు ఇవ్వడం జరుగుతుందన్నారు. గతంలో ఇంటి పన్ను చెల్లించని వారు కూడా ఇంటి పన్ను చెల్లించే అవకాశం కల్పించడం జరిగిందన్నారు.

## హరహర మహాదేవ శంభో శంకరా...

### శివనామస్మరణతో మార్మోగిన శివాలయాలు



సంతబొమ్మాళి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా సంత బొమ్మాళి మండలంలోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. హరహర మహాదేవ శంభోశంకరా అంటూ శైవ క్షేత్రాలు మార్మోగాయి. సంతబొమ్మాళి ఉమాపాలేశ్వరస్వామి ఆలయంలో వేకువజాము నుంచి శివునికి పూజలు ప్రారంభమయ్యాయి. భక్తిశ్రద్ధలతో శివునికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. చుట్టుప్రక్కల గ్రామాల నుంచి వేలాది మంది భక్తులు రావడంతో గుడి బయట వరకు క్యూలైన్‌లో నిలబడి శివునికి పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు పోలీసులు సహకారంతో గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి ప్రశాంతంగా పూజలు నిర్వహించారు. అలాగే కాపుగోదాయవలస శివసన్నిధి ఆలయంలో ద్వాదశ జ్యోతిర్లింగం, శివకోటి శివలింగ, శివపార్వ తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మూలపేట ముక్తేశ్వరస్వామి ఆలయంలో నౌపడ, బోరుభద్ర, డీజీపురం, కొల్లిపాడు, ఎన్.జగన్నాథపురం, వల్లేవలస, వడ్డివాడ తదితర గ్రామాల్లో శివాలయాల్లో విశేష పూజలు నిర్వహించారు. ఈ పర్వదినం పురస్కరించుకుని మండలం నలుమూలల నుంచి వేలాది మంది భక్తులు రావివలస తరలి వెళ్లి ఎండల మల్లికార్జున స్వామిని దర్శించుకున్నారు. ఈ పర్విదినం సందర్భంగా పలు ఆలయాలు వద్ద రాత్రి భజనలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.



శ్రీకాకుళం వార్త

## శతశాతం ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేయాలి

రేగిడి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త




పబ్లిక్ పరీక్షల్లో శతశాతం ఉత్తీర్ణత సాధించేం దుకు కృషి చేయాలని విజయనగరం మన్యం జిల్లాల సమన్వయ అధికారి ఎస్.రూపావతి అన్నారు. మండలం ఉంగరాడ మెట్ట డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ గురుకులంను విజయనగరం మన్యం జిల్లా సమన్వయ అధికారిని ఎస్.రూపావతి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా స్కూల్ రికార్ట్స్, వసతి గృహం, లైబ్రరీ మ్యాథ్స్ ఎగ్జిబిషన్ తదితర వాటిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పరిశీలన అనంతరం మార్చిలో జరగబోయే పదవ తరగతి ఇంటర్ విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేసి ఏ విధంగా పబ్లిక్ పరీక్షలకు ప్రిపేర్ అవ్వాలి, శతశాతం ఉత్తీర్ణత సాధించేందుకు ఏ విధంగా కృషి చేయాలో సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి.శ్రీనివాసరావు, పాఠశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## హరోంహర... శంభోశివశంకర..!

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

మహాశివరాత్రి సందర్భంగా హరోంహర, శంభో శివశంకర అంటూ శివాలయాలు భక్తులతో పోటెత్తాయి. వేకువజాము 3 గంటల నుంచే శివాలయాలకు భక్తులు బారులు తీరారు. బాహుదానది తీరాన ఉన్న పాతాళ సిద్ధేశ్వర ఆలయంలో భక్తులు పెద్దసంఖ్యలో పూజలు నిర్వహించారు. చిదంబరేశ్వర ఆలయం లో ప్రత్యేక పూజలు, కుంకుమపూజలు జరిగాయి. ఎమ్మెల్సీ నర్తు రామారావు దంపతులు ఈ పూజల్లో పాల్గొన్నారు. నర్మదేశ్వరా లయం, నీలకంఠేశ్వర, ఉమామహేశ్వర, కాశీవిశ్వేశ్వర, రామలింగేశ్వర, తారకేశ్వర, రత్నేశ్వర, తదితర అన్ని శివాలయాలు భక్తులతో పోటెత్తాయి.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధమైంది. ఇచ్ఛాపురంలో మున్సిపల్ బాలికోన్నత పాఠశాలలో పదవ నెంబర్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేశారు. గురువారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 వరకు పోలింగ్ ఉంటుందని తహశీల్దార్ వెంకటరావు చెప్పారు. మొత్తం 111 మంది ఓటర్లు ఉన్నారని చెప్పారు. ఈ మేరకు పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికకు సర్వం సిద్ధం



సంతబొమ్మాళి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. గురువారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు స్థానిక మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో పోలింగ్ జరగనుంది. మండలంలో మొత్తం 52 మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. పోలింగ్‌కు సంబంధించి అన్ని సౌకర్యాలు సమకూర్చి సిద్ధం చేసినట్లు అధికారులు తెలిపారు.

## వీరఘట్టంలో చకచకా పారిశుధ్య పనులు

వీరఘట్టం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



మండల కేంద్రం వీరఘట్టంలోని మెయిన్‌రోడ్డులో ఇరువైపులా ఉన్న కాలువల్లో పేరుకుపోయిన చెత్తా చెదరాలను తీయించే పనిలో పంచాయతీ ఈఓ రవి, జూనియర్ అసిస్టెంట్ నరసింగరావులు నిమగ్నమ య్యారు. వీరఘట్టం ప్రధాన రహదారి విస్తరణలో భాగంగా ఇరువైపులా నూతనంగా కాలువలను ఏర్పా టు చేశారు. అయితే ఏర్పాటు చేసిన కొన్ని నెలలకు కాలువలపై గుత్తేదారులు పలకల్ని ఏర్పాటు చేశారు. అయితే అప్పటికే చెత్తా చెదారాలతో కాలువలు నిండిపోయి ఉన్నాయి. ఇవేమీ చూడకుండా కాలువలు శుభ్రపర్చకుండా గుత్తేదారులు వాటిపైనే పలకలు వేసి వమమా అనిపించేవారు. దీని కారణంగా పాలకొండ రోడ్డులోని పెట్రోల్ బంక్ నుంచి వీరఘట్టం ఒట్టిగెడ్డ వంతెన వరకు ఇరువైపులా కాలువలు చెత్తతో పూర్తిగా మూసుకుపోయాయి. దీని కారణంగా ఇళ్లల్లో వాడుక నీరు వెళ్లకపోవడమే కాకుండా, కాలువలు దుర్గంధమయంగా మారాయి. అప్పట్లో గుత్తేదారులు చేయవల్సిన పని నేడు పంచాయతీ అధికారులు చేయవల్సిన పరిస్థితి దాపురించింది. గత రెండు రోజుల నుంచి జెసిబి సాయంతో పలకలను తీసివేసిన వెంటనే కాలువల్లోని పూడికలను తీసి ట్రాక్టర్ల ద్వారా బయటకు పెరుగుతున్నారు. దీంతో ట్రాఫిక్ ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉండడమే కాకుండా షాప్ యజమానులు కూడా ఎటువంటి ఆటంకాలు లేకుండా పనులు జరిపిస్తున్నారు. పంచాయతీ పారిశుధ్య పనులు చేపట్టడంతో వీరఘట్టం పట్టణ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## దశమంతపురం-పెదబుడ్డిడి రహదారిని నిర్మించండి

వీరఘట్టం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



మండలంలోని దశమంతపురం గ్రామం నుంచి జియ్యమ్మవలస మండలం పెదబుడ్డిడి గ్రామం వరకు బిటి రహదారిని నిర్మించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. పరమ అధ్వాన్నంగా నడిచేందుకు వీలులేని విధంగా సుమారు మూడు కిలోమీటర్లు ఉన్న ఈ రహదారి నిర్మిస్తే అనేక గ్రామాల ప్రజలకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుంది. ఈ రహదారిని పూర్తిస్థాయిలో నిర్మాణం చేపడితే వీరఘట్టం మండలంతో పాటు జియ్యమ్మవలస, గరుగుబిల్లి, కురుపాం, గుమ్మలక్ష్మీపురం మండలాల ప్రజలకు ఎంతో ఉపయో గకరంగా ఉంటుంది. ఆయా మండలాలకు వెళ్లాలంటే దూరం కూడా తగ్గి ఎంతో ప్రయోజనకరంగా ఉండి ప్రజలకు ఎంతో మేలు కలుగుతుంది. అంతే కాకుండా ఈ రహదారిని బిటి రహదారిగా నిర్మిస్తే రైతులు తమ పొలాల నుంచి పండించుకునే ఉత్పత్తులు తీసుకు వచ్చేందుకు రవాణా మార్గం కలుగుతుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఇదే విషయాన్ని ఇది వరకు ఉన్నత అధికారులకు తెలియజేశామని, అలాగే ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణకు కూడా విన్నవించడం జరిగిందన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు కల్పించుకుని దశమంతపురం నుంచి పెదబుడ్డిడి వరకు బిటి రహదారిని నిర్మించి ప్రజలకు మేలు చేకూర్చాలని వారంతా ముక్తకంఠంతో కోరుతున్నారు.

## శివాలయాల్లో హెరెత్తిన శివనామస్మరణ

కొత్తూరు, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



మహాశివరాత్రి పర్వదినాన మండలంలోని అన్ని శివాల యాలకు బుధవారం వేకువ జాము నుంచే భక్తులు పోటెత్తారు. ఈ మేరకు పరమ శివునికి భక్తులు భక్తిశ్రద్ధలతో విశేష పూజలు జరిపారు. మహాశివరాత్రి హిందువులు ఆచరించే ముఖ్య పండగ. శివపార్వతుల వివాహం జరిగిన రోజుగా నానుడి. మహాశివరాత్రి పర్వదినాన శివుడు తాండవం చేసే రోజని భక్తుల నమ్మకం.

27-2-25 TERA PAGE 8.qxd:27-2-25 TERA PAGE 8.qxd 1/1/02 5:57 AM Page 1



# 'కన్నప్ప' నుంచి 'శివా శివా' సాంగ్ వైరల్



విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' నుంచి రీసెంట్‌గా వచ్చిన 'శివా శివా శంకరా' అనే పాట సోషల్ మీడియాలో చార్ట్ బస్టర్‌గా నిలిచింది. ఈ శివరాత్రికి అన్ని చోట్లా ఈ పాటే మార్మోగిపోయేలా ఉంది. ఇప్పటికే ఈ పాట సోషల్‌మీడియాలో ఎన్నో రికార్డులు క్రియేట్ చేస్తోంది. ఇప్పటికే ఈ పాటను 80 మిలియన్ల (8 కోట్ల) మంది వీక్షించారు. ఇక ఇన్‌స్టాగ్రాంలో రెండులక్షలకు పైగా రీల్స్ చేశారు. అన్ని వర్గాల ప్రేక్షకుల్ని ఈ పాట ఆకట్టుకుంది. పిల్లల నుండి పెద్దల వరకు అందరూ ఈ ట్రెండ్‌లో చేరి రీల్స్‌తో తమభక్తిని చాటుకుంటున్నారు. ఇక సోషల్ మీడియా మొత్తం శివ నామస్మరణే కనిపిస్తోంది. అంతటా శివా శివా శంకరా' అనే పాటే వినిపిస్తోంది. మహా శివరాత్రి సందర్భంగా ఈ పాట మరింతగా ట్రెండ్ అవుతోంది. ఈ పాట అద్భుతమైన విజయం సాధించడం గురించి నటుడునిర్మాత విష్ణు మంచు మాట్లాడుతూ, 'శివా శివా శంకరా' పాటకు వచ్చిన అద్భుతమైన స్పందన చూసి మేం చాలా సంతోషిస్తున్నాం. ప్రజలు దానిని స్వీకరించిన విధానం, రీల్స్ చేస్తూ తమ తమ భక్తిని ప్రదర్శిస్తుండటం ఆనందంగా ఉంది. ఇంతలా ఈ పాట ట్రెండ్ అవుతుందని మేం ఊహించలేదు. శివరాత్రి వస్తున్నందున ఈ పాట మరింత ఉన్నత స్థాయికి చేరుకుంటుందని అర్థం అవుతోంది' అని అన్నారు. శివభక్తుడైన కన్నప్ప పురాణ కథను అందరి ముందుకు తీసుకురాబోతున్నారు. క్లిష్టమైన కథనాన్ని, అద్భుతమైన విజువల్స్, అసాధారణమైన సమిష్టి తారాగణంతో అద్భుతంగా తెరకెక్కించారు. విష్ణు మంచు కన్నప్ప పాత్రను పోషిస్తుండగా, రుద్రుడిగా ప్రభాస్, మహా శివుడిగా అక్షయ్ కుమార్ కనిపించబోతున్నారు. ఈ చిత్రంలో మోహన్ బాబు, మోహన్‌లాల్, కాజల్ అగర్వాల్ వంటి వారు ముఖ్య పాత్రల్ని పోషించారు. ఈ మూవీకి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు. ఈ మూవీ ఏప్రిల్ 25న గ్రాండ్‌గా రిలీజ్ కాబోతోంది.

# 'సంతాన ప్రాప్తిరస్తు' నుంచి క్యారెక్టర్ పోస్టర్



విక్రాంత్, చాందినీ చౌదరి హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా "సంతాన ప్రాప్తిరస్తు" ఈ సినిమాను మధుర ఎంటర్ టైన్‌మెంట్, నిర్వి ఆర్ట్స్ బ్యానర్స్‌పై మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. అల్లు శిరీష్ హీరోగా "ఏబీసీడీ" సినిమా, రాజ్ తరుణ్‌తో "అహ నా పెళ్లంట" అనే వెబ్ సిరీస్ రూపొందించిన దర్శకుడు సంజీవ్ రెడ్డి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్, ఎక్స్‌ప్రెస్ రాజా, ఏక్ మినీ కథ లాంటి చిత్రాలకు స్క్రీన్ ప్లే అందించిన రచయిత షేక్ దావూద్ జి ఈ సినిమాకు స్క్రీన్ ప్లే రాస్తున్నారు. మ్యూజికల్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్‌గా "సంతాన ప్రాప్తిరస్తు" సినిమా తెరకెక్కుతోంది. "సంతాన ప్రాప్తిరస్తు" సినిమా నుంచి జీవన్ కుమార్ నటించిన ఇంగ్లీష్ రాని ప్రాజెక్ట్ మేనేజర్ విజ్రాన్ కుమార్ క్యారెక్టర్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు. విగ్ పెట్టుకునే విజ్రాన్ కుమార్ ఇంగ్లీష్ రాకున్నా ప్రాజెక్ట్ మేనేజర్‌గా తన టీమ్‌ను ఎలా లీడ్ చేశాడు, ఇలాంటి ప్రాజెక్ట్ మేనేజర్‌తో ఇతర ఎంప్లాయిస్ ఎలాంటి పాట్లు పడ్డారు అనేది ఎంటర్ టైనింగ్‌గా ఉండబోతోంది. ఒక కాంటెంపరరీ ఇష్యూను కథలో చూపిస్తూ వినోదాత్మకంగా "సంతాన ప్రాప్తిరస్తు" సినిమాను రూపొంది స్తున్నారు దర్శకుడు సంజీవ్ రెడ్డి. ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ క్రియేట్ చేస్తున్న ఈ సినిమా త్వరలోనే గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. నటీనటులు: విక్రాంత్, చాందినీ చౌదరి, వెన్నెల కిషోర్, తరుణ్ భాస్కర్, అభినవ్ గోమటం, మురళీధర్ గౌడ్, శ్రీ లక్ష్మి, హర్షవర్ధన్, బిందు చంద్రమౌళి, జీవన్ కుమార్, సత్య కృష్ణ, తాగుబోతు రమేష్, అభయ్ బేతిగంటి, కిరీటి, అనీల్ గీల, సద్దాం తదితరులు

టెక్నికల్ టీమ్:
డైరెక్టర్: సంజీవ్ రెడ్డి,
ప్రొడ్యూసర్స్: మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి
స్టోరీ, స్క్రీన్ ప్లే: సంజీవ్ రెడ్డి, షేక్ దావూద్ జి,
మ్యూజిక్ డైరెక్టర్: సునీల్ కశ్యప్,
ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఎ మధుసూదన్ రెడ్డి,
సినిమాటోగ్రఫీ: మహి రెడ్డి పండుగుల,
డైలాగ్స్: కల్యాణ్ రాఘవ్,
కొరియోగ్రాఫర్: లక్ష్మణ్ కాళహస్తి
కాస్ట్యూమ్ డిజైనర్స్: అశ్వత్ భైరి, కె ప్రతిభ రెడ్డి
ప్రొడక్షన్ డిజైనర్: శివకుమార్ మచ్చ,
పబ్లిసిటీ డిజైన్ మాయాబజార్ డిజిటల్ హౌస్ ఫుల్ డిజిటల్,
పీఆర్ఓ: జీఎస్ కే మీడియా (సురేష్ శ్రీనివాస్).

# 'మిస్టర్ ఎక్స్' యాక్షన్ ప్యాక్డ్ టీజర్ రిలీజ్



ఆర్య, గౌతమ్ కార్తీక్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్న మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా యాక్షన్ థ్రిల్లర్ మిస్టర్ ఎక్స్. ఎఫ్ఐఆర్ సినిమాతో ఆకట్టుకున్న మను ఆనంద్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని ప్రిన్స్ పిక్చర్స్ బ్యానర్‌పై ఎస్ లక్ష్మణ్ కుమార్ నిర్మించారు. తాజాగా మేకర్స్ ఈ సినిమా టీజర్‌ను విడుదల చేశారు. ఈ టీజర్ భారతదేశ సీక్రెట్ సర్వీస్‌లోని హీరోల జీవితాల గురించి ఇంటెన్స్ యాక్షన్‌ప్యాక్డ్ కథనాన్ని అందిస్తుంది. మంజు వారియర్ వాయిస్ ఓవర్ మిస్ అయిన న్యూక్లియర్ డివైజ్ గురించి తెలియజేస్తుంది. మనం దానిని భద్రపరచకపోతే, ఏ క్షణంలోనైనా ఎక్కడైనా ఎటాక్ జరగవచ్చు' అని ఆమె చెప్పడం ఉత్కంఠతని పెంచింది. ఆ డివైజ్ ట్రాక్ చేయడానికి, ఎటాక్‌ని ఆపడానికి ది ఎక్స్ ఫోర్స్ ఆర్య, గౌతమ్ కార్తీక్, శరత్ కుమార్ నేతృత్వంలోని ఎలైట్ గూఢచారుల బృందం తెరపైకి వస్తోంది. అయితే, టీజర్ టీంలో జరిగే ద్రోహాన్ని సూచించడంతో సినిమా డార్క్ సైడ్‌ని ప్రజెంట్ చేస్తోంది. ఇందులో అతుల్య రవి, రైజా విల్సన్, అనఘ హీరోయిన్లుగా నటిస్తున్నారు. దివ్యాంక ఆనంద్ శంకర్, రామ్ హెచ్ పుత్రన్ స్క్రీన్ ప్లే రాశారు. అరుల్ విన్సెంట్ సినిమాటోగ్రఫీ అత్యద్భుతంగా ఉంది, దిబు నినాన్ థామస్ అందించిన బిజిఎం కథనాన్ని ఎలివేట్ చేసి టెన్షన్‌ని పెంచుతుంది. ఎడిటింగ్ ప్రసన్న జికె.ప్రొడక్షన్ వాల్యూస్ అద్భుతంగా వున్నాయి. మిస్టర్ ఎక్స్ తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో పాన్ ఇండియా చిత్రంగా విడుదల కానుంది. తారాగణం: ఆర్య, గౌతమ్ కార్తీక్, శరత్ కుమార్, మంజు వారియర్.

# మార్చి 21న 'టుక్ టుక్'



వైవిధ్యమైన సినిమాలకు, న్యూ కాన్సెప్ట్‌లకు, ప్రేక్షకులకు కొత్త అనుభూతిని పంచే చిత్రాలకు తెలుగులో ఎప్పుడూ ఆదరణ ఉంటుంది. అలాంటి చిత్రాలను చిన్న సినిమా, పెద్ద సినిమా అనే తేడా లేకుండా అఖండ విజయాన్ని అందిస్తుంటారు మన తెలుగు ప్రేక్షకులు. ఇప్పుడు ఈ కోవలోనే ఓ వైవిధ్యమైన కాన్సెప్ట్‌తో, ఫ్రెష్ కంటెంట్ తో రాబోతున్న చిత్రం టుక్ టుక్. హర్ష రోషన్, కార్తికేయ దేవ్, స్టీవెన్ మధు,సాన్వీ మేఘన, నిహాల్ కోధాటి ముఖ్యతారలుగా రూపొందుతున్న ఈ చిత్రానికి సి.సుప్రీత్ కృష్ణ దర్శకుడు. చిత్రవాహిని మరియు ఆర్ వై జి సినిమాస్ పతాకంపై రాహుల్ రెడ్డి, లోక్కు శ్రీ వరుణ్, శ్రీరాముల రెడ్డి, సుప్రీత్ సి కృష్ణలు నిర్మిస్తున్నారు. చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం నిర్మాణానంతర పనులను జరుపుకుంటోంది. కాగా ఈ చిత్రాన్ని మార్చి 21న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నారు మేకర్స్. దీనికి సంబంధించిన పోస్టర్‌ను మహా శివరాత్రి కానుకగా విడుదల చేశారు మేకర్స్. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ, న్యూ ఏజ్ స్టోరీతో రూపొందుతున్న ఈ చిత్రంలో ప్రతి సన్నివేశం ఆడియన్స్‌కు కొత్త అనుభూతిని పంచుతుంది. ముఖ్యంగా ఈ చిత్రంలో ఉండే స్కూటర్ కమ్ ఆటో ఎన్నో మ్యాజికల్ పవర్స్‌ను కలిగి ఉంటుంది. అందరూ ఆ వెహికల్ ప్రేమలో పడిపోతారు. దానికి ఓ మంచి రహస్యం కూడా ఉంటుంది. సినిమాలో ఎంతో ఎంటర్‌టైన్‌మెంట్‌ను కూడా పంచుతుంది. యువతరం నచ్చే అంశాలతో పాటు కుటుంబ ప్రేక్షకులు మెచ్చే భావోద్వేగాలు కూడా ఈ చిత్రంలో ఉన్నాయి. తప్పకుండా ఈ చిత్రం అన్ని వర్గాల ఆదరణ పొందుతుందనే విశ్వాసం వుంది అన్నారు. నిర్మాతలు మాట్లాడుతూ, సుప్రీత్ సి కృష్ణ దర్శకత్వం వహించిన, "టుక్ టుక్" ఒక ఆహ్లాద కరమైన సినిమాటిక్ అనుభూతిని అందించేలా ఉంటుంది. అసలు కథలో ఆ స్కూటర్ కమ్ ఆటో పాత్ర ఏంటి అనేది సినిమాలో ఎంతో ఆసక్తికరంగా ఉంటుంది. ఈ కథ ఒక గ్రామం నేపథ్యంలో కొనసాగుతుంది. తప్పకుండా చిత్రం అందరికి నచ్చుతుంది. ఈ వేసవికి ప్రేక్షకులకు మంచివినోదం అందించండానికి మార్చి 21న మా టుక్ టుక్ రెడీ అవుతోంది. సంతు ఓంకార్ సంగీతం అందించిన ఈ చిత్రానికి హార్థిక్ శ్రీకుమార్ సినిమాటోగ్రఫీ అందించారు.

# '8 వసంతాలు' ఫస్ట్ సింగిల్ లాంచ్



మోస్ట్ సక్సెస్ ఫుల్ పాన్ ఇండియా ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ బిగ్ స్టార్లతో హై బడ్జెట్ ఎంటర్‌టైనర్‌లను నిర్మించడమే కాకుండా కంటెంట్ రిచ్ మూవీలను రూపొందిస్తోంది. ఇంటర్నేషనల్ అవార్డులు గెలుచుకుని విమర్శకుల ప్రశంసలు పొంది 'మను'తో దర్శకుడిగా డెబ్యు చేసి దర్శకుడు ఫణీంద్ర నర్సెట్టితో కాన్సెప్ట్ బేస్డ్ మూవీ '8 వసంతాలు'ను నిర్మిస్తున్నారు. ఎంఏడి ఫేమ్ అనంతిక సనీల్‌కుమార్ ఈ మూవీలో హీరోయన్. ఇందులో ఆమె శుద్ధి అయోధ్య పాత్రలో కనిపించనుంది. ఈ చిత్రం ఫస్ట్ లుక్ పోస్టర్, గ్లింప్స్, టీజర్ ఇప్పటికే మంచి క్రియేట్ చేసింది. మేకర్స్ మ్యూజిక్ ప్రమోషన్స్‌ని కిక్ స్టార్ట్ చేస్తున్నారు. ఈ సినిమాలో ఫస్ట్ సింగిల్ అందమా అందమా మార్చి3న విడుదల కానుంది. స్టార్ కంపోజర్ హేషమ్ అబ్దుల్ వహాబ్ ఈ పాట కోసం బ్లాక్ బస్టర్ ట్యూన్ ని కంపోజ్ చేశారు. వనమాలి రాసిన ఈ పాటని హేషమ్ అబ్దుల్ వహాబ్ ఆవని మల్హార్ పాడారు. సాంగ్ అనౌన్స్ మెంట్ పోస్టర్ లీడ్ పెయిర్ కెమిస్ట్రీ బ్యూటీఫుల్‌గా వుంది. నవీన్ యెర్నేని, వై రవిశంకర్ నిర్మించిన 8 వసంతాలు హార్ట్ వార్మింగ్ మూవీగా రూపొందుతోంది. ఈ చిత్రానికి అరవింద్ మూలే ప్రొడక్షన్ డిజైనర్‌గా, శశాంక్ మాలి ఎడిటర్‌గా, బాబాసాయి కుమార్ మామిడిపల్లి ఎగ్జిక్యూటివ్ నిర్మాత. మేకర్స్ త్వరలో రిలీజ్ డేట్‌ని అనౌన్స్ చేయనున్నారు. నటీనటులు: అనంతిక సనీల్ కుమార్, హను రెడ్డి, రవితేజ దుగ్గిరాల, సంజన, కన్నా, స్వరాజ్ రెబ్బాప్రగడ, సమీరా కిషోర్, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: ఫణీంద్ర నర్సెట్టి, నిర్మాతలు: నవీన్ యెర్నేని, వై రవిశంకర్, బ్యానర్: మైత్రీ మూవీ మేకర్స్, సిఇఒ: చెర్రీ, సంగీతం: హేషమ్ అబ్దుల్ వహాబ్, డీఓపీ: విశ్వనాథ్ రెడ్డి, ప్రొడక్షన్ డిజైనర్: అరవింద్‌మ్యూల్, ఎడిటర్: శశాంక్ మాలి, ఎగ్జిక్యూటివ్‌ప్రొడ్యూసర్: బాబాసాయి కుమార్ మామిడిపల్లి, యాక్షన్ కొరియోగ్రఫీ: వింగ్ చున్ అంజి, పీఆర్వో: వంశీశేఖర్, మార్కెటింగ్: ఫస్ట్‌షో.




# హండ్రెడ్ పర్సెంట్ హిట్ మూవీ 'మజాకా'

పీపుల్స్ స్టార్ సందీప్ కిషన్ ల్యాండ్ మార్క్ 30వ సినిమా 'మజాకా'కి ధమాకా మేకర్ త్రినాధరావు నక్కిన దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఎకె ఎంటర్టైన్మెంట్స్, హాస్య మూవీస్ బ్యానర్స్‌పై రాజేష్ దండా నిర్మిస్తున్నారు. బాలాజీ గుత్తా సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ మాస్ ఎంటర్టైనర్లో రీతు వర్మ హీరోయిన్. మన్మధుడు ఫేమ్ అన్షు, రావు రమేష్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన టీజర్, సాంగ్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ హైలీ ఎంటర్‌టైనింగ్ మూవీ శివరాత్రి కానుకగా ఫిబ్రవరి 26న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సందర్భంగా డైరెక్టర్ త్రినాధరావు నక్కిన విలేక రుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.

**మజాకా ఎలా ఉండబోతోంది?** మజాకా వందశాతం హిట్ ఫిల్మ్. ఆ రేంజ్ ఏమిటనేది ఫస్ట్ షో పడ్డాక డిసైడ్ అవుతుంది. ఇప్పటివరకూ సినిమా చూసిన వారంతా సూపర్ వుంది, హిట్ ఫిల్మ్ అన్నారు.

**మీ గత సినిమాలతో పోల్చుకుంటే ఈ సినిమాకి పబ్లిసిటీ టైం సరిపోలేదనిపిస్తోంది?** టైం తక్కువైన మాట నిజమే. నిర్మాతలు వాళ్ళ బెస్ట్ ఎఫర్ట్ పెట్టారు. శివరాత్రి రిలీజ్ చేయాలని అందరం డే అండ్ నైట్ కష్టపడ్డాం. శివరాత్రి సినిమాకి మంచి డేట్. **ఈ కథ ఎప్పుడు విన్నారు?** ధమాకా సమయంలోనే ప్రసన్న కుమార్ ఈ కథ చెప్పారు. రావు రమేష్‌ని దృష్టిలో పెట్టుకొని చెప్పారు. హీరోగా ఎవరు చేస్తారని అడిగాను. ఈ కథ కొందరి దగ్గరికి వెళ్ళింది. ఫైనల్‌గా రావు రమేష్ కాంబినేషన్‌లోనే వచ్చింది. నిజానికి ఈ కథని సందీప్ కిషన్ ఒప్పుకోవడం చాలా గ్రేట్. **ఈ కథకి బ్రోడాడీ స్ఫూర్తి ఉందా?** లేదండీ. నేను ఆ సినిమా చూశాను. ఆ కథే వేరు ఇది వేరు. **మజాకా కథ ఏమిటి?** సింగిల్ లైన్‌లో చెప్పాలంటే.. ఆడదిక్కులేని ఇద్దరు మగాళ్ళు ఎప్పటికైన ఇంట్లో ఒక ఫ్యామిలీ ఫోటో పెట్టుకోవాలనుకునే వారి తపనే ఈ కథ. దీని కోసం వాళ్ళు పడే బాధలు, ప్రయత్నాలు ఫుల్ ఫన్ జోన్‌లో వుంటాయి. చివరి ఇరవై నిముషాలు చాలా ఎమోషనల్‌గా వుంటుంది. **ప్రసన్న ఈ కథ చెప్పిన తర్వాత మీరు ఎలాంటి మార్పులు చేశారు?** ప్రతి సినిమాకి మార్పులు చేర్పులు వుంటాయి. కానీ ఈ సినిమా వరకూ స్క్రిప్ట్‌లో నేను పెద్దగా ఇన్వాల్ కాలేదు. కంప్లీట్ బైండ్ స్క్రిప్ట్‌తో వచ్చారు ప్రసన్న. అప్పటికే అన్ని మార్పులు చేర్పులు చేసి సీన్స్, విత్ డైలాగ్‌తో వచ్చారు. ప్రసన్న, సాయి కృష్ణ ఇద్దరూ పక్కాగా రాసుకున్నారు. షూటింగ్ సమయంలో డైలాగుల్లో చిన్న చిన్న మార్పులు తప్పితే మజాకా కథ నా దగ్గరికి వచ్చేసరికే కంప్లీట్‌గా వుంది. **రాములమ్మ పాట సెలెక్షన్ మీదేనా?** అవును. నాకు యూట్యూబ్‌లో ప్రైవేట్ ఆల్బమ్ చాలా నచ్చుతున్నాయి. చాలా చక్కగా చేస్తున్నారు. అలా జనాల్లోకి వెళ్ళిన ఓ పాటని మళ్ళీ మన స్టయిల్‌లో వినిపిస్తే బావుంటుందనే ఆలోచనతో ఆ పాటని చేశాం. నిజానికి అలా యూట్యూబ్‌లో హిట్ అయిన ఓ నాలుగు పాటలు ఒక సినిమాలో పెట్టాలనే ఆలోచన కూడా వుంది. మంచి కమర్షియల్ కథ కుదిరితే అలా చేయొచ్చు.




**అన్షు ఛాయిస్ ఎవరిది?** ఆ క్యారెక్టర్‌కి ఆల్రెడీ హీరోయిన్ ఇమేజ్ వున్న ఓ ఆర్టిస్ట్‌తో చేయిస్తే బావుంటుందని అనుకున్నాను. అప్పుడు మన్మధుడులో అన్షు అయితే ఎలా ఉంటుందని ప్రసన్నతో అన్నాను. తర్వాత నిర్మాత రాజేష్ ఆమెని సంప్రదించారు. నేనే ఫోన్ లో మాట్లాడిన ఈ క్యారెక్టర్ గురించి చెప్పాను. ఆమెకు తెలుగు రాదు, అయినప్పటికీ చాలా కష్టపడి నేర్చుకొని ప్రతి డైలాగ్‌కి అర్థం తెలుసుకొని నటించడం చాలా ఆనందంగా అనిపించింది. ఒక అమ్మ క్యారెక్టర్ ఎలా చూడాలని అనుకుంటారో అన్షు క్యారెక్టర్ అలా వుంటుంది. **ఖుషి రిఫరెన్స్ సీన్ సెన్సార్ అయిపోయిందా?** ఆ సీన్ వుంది. కాకపోతే డైలాగ్‌ని సెన్సార్ చేశారు. నిజానికి ఆ డైలాగ్ వుంటే థియేటర్‌లో మరో హై వుండేది. సెన్సార్ వాళ్ళకి కూడా ఆ డైలాగ్ చాలా నచ్చింది. చాలా నవ్వుకున్నారు. కానీ కొన్ని రూల్స్ కారణంగా సెన్సార్ చేయాల్సి వచ్చింది.

**మజాకా మ్యూజిక్ గురించి?** మజాకా స్టోరీ బేస్డ్‌గా చేసిన సాంగ్స్. దానికి తగ్గట్టుగానే డిజైన్ చేశాం. లియోన్ జేమ్స్ మంచి మ్యూజిక్ ఇచ్చాడు.

**మజాకా నిర్మాతల గురించి?** రాజేష్, అనిల్ చాలా సపోర్టివ్ ప్రొడ్యూసర్స్. చాలా ఫ్రీడమ్ ఇచ్చారు. మజాకాకి సీక్వెల్ చేయాలనే ఆలోచన వుంది.

# 'ఎల్2 ఎంపురాన్' నుంచి జెరోమ్ ఫ్లిన్ పాత్ర రివీల్

మోహన్ లాల్, పృథ్వీరాజ్ సుకుమారన్‌ల బ్లాక్‌బస్టర్ కాంబో 'ఎల్2 ఎంపురాన్' అంటూ మార్చి 27న రాబోతోంది. 2019లో ఈ ఇద్దరూ కలిసి చేసిన లూసిఫెర్ ఎంత పెద్ద హిట్ అయిందో అందరికీ తెలిసిందే. ఆ లూసిఫర్‌కు సీక్వెల్ అయిన 'ఎల్2 ఎంపురాన్' ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఇప్పటికే సినిమాకు సంబంధించిన ఒక్కో పాత్రను రివీల్ చేస్తూ అంచనాలు పెంచేస్తున్నారు. ఈ క్రమంలో ప్రముఖ హాలీవుడ్ నటుడు జెరోమ్ ఫ్లిన్ ఈ చిత్రంలో బోరిస్ ఆలివర్ అనే కీలక పాత్రను పోషించినట్లు మేకర్స్ వెల్లడించారు. ఐకానిక్ వెబ్ సిరీస్ గేమ్ ఆఫ్ థ్రోన్స్‌లో బ్రోన్ పాత్రను పోషించిన జెరోమ్ ఫ్లిన్ ప్రపంచ వ్యాప్తంగా మంచి గుర్తింపును సంపాదించుకున్నారు. జాన్ విక్ చాప్టర్ 3, సోల్జర్ సోల్జర్, బ్లాక్ మిర్రర్ వంటి అనేక ప్రాజెక్టుల్లో జెరోమ్ ఫ్లిన్ 'ఎల్2 ఎంపురాన్' చిత్రంలో ఓ కీలక పాత్రను పోషించారు. ఈ మేరకు జెరోమ్ ఫ్లిన్ మాట్లాడుతూ, 'నేను ఈ ప్రాజెక్టులోకి ఎలా వచ్చానో నాకు పూర్తిగా గుర్తులేదు. కానీ నేను యూకే,యూఎస్‌లో గడిపిన దానికంటే పూర్తిగా భిన్నమైన అనుభవాన్ని పొందాను. మాలీవుడ్ కల్చర్‌లో భాగమైనందుకు చాలా సంతోషంగా ఉంది. మాలీవుడ్ సంస్కృతిలో భాగం కావడం, ఇక్కడి రుచుల్ని ఆస్వాదించడం నిజంగా ప్రత్యేకమైంది. నాకు ఇండియాతో ఎంతో అనుబంధం ఉంది. నా యంగ్ ఏజ్‌లో నేను ఎక్కువగా ఇక్కడి ఆధ్యాత్మిక ప్రదేశాల్ని తిరిగాను. ఇండియాలో గడిపిన తరువాత నా జీవితం పూర్తిగా మారిపోయింది. ఈ సినిమాలో నటించడంతో మళ్లీ నేను నా ఇంటికి వచ్చినట్టు అనిపించింది' అని అన్నారు. ఈ చిత్రంలో తన పాత్ర గురించి చెప్పకుండా, ఖురేషి ప్రయాణంలో ఇది ఒక ముఖ్యమైన పాత్ర అని, ప్రేక్షకులు అతని పాత్రను ఇష్టపడతారని ఆశిస్తున్నట్లు జెరోమ్ ఫ్లిన్ పేర్కొన్నారు. పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకత్వం వహించిన ఎల్2 ఎంపురాన్‌లో మోహన్ లాల్, పృథ్వీరాజ్ సుకుమారన్, ఇంద్రజిత్ సుకుమారన్, టొవినో థామస్, మంజు వారియర్, సానియా అయ్యప్పన్, సాయి కుమార్, బైజు సంతోష్ వంటి ప్రముఖులు నటించారు. సుభాస్కరన్, ఆంటోని పెరుంబవూర్ కలిసి లైకా ప్రొడక్షన్స్, ఆశీర్వాద్ సినిమాస్‌పై ఈ చిత్రాన్ని నిర్మించారు. దీపక్ దేవ్ సంగీత దర్శకుడిగా పని చేశారు. జికెఎం తమిళ్ సుకుమరన్ లైకా ప్రొడక్షన్స్ హెడ్‌గా పని చేశారు. 'ఎల్2 ఎంపురాన్' మార్చి 27, 2025న మలయాళం, తెలుగు, తమిళం, హిందీ, కన్నడ భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదలకు సిద్ధమవుతోంది.



# గోల్డెన్ బ్యాట్‌కై బిగ్ ఫైట్

## ఛాంపియన్స్ ట్రోఫీలో హీరోల మధ్య హోరాహోరీ పోరు

### రేసులో శుభ్‌మాన్ గిల్




**న్యూఢిల్లీ:** ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ-2025 టోర్నమెంట్ ముందుకు సాగుతున్న కొద్దీ ఉత్కంఠ పెరుగుతోంది. టోర్నమెంట్ ముందుకు సాగుతున్న కొద్దీ, బ్యాట్స్‌మెన్స్ కూడా తమ ప్రతిభను చూపిస్తున్నారు. ప్రధానంగా గోల్డెన్ బ్యాట్ కోసం హీరోల మధ్య పోటా పోటీగా పోరు తీవ్రంగా సాగుతోంది. బ్యాట్స్‌మెన్స్ మధ్య పరుగుల కోసం పోటీ కనిపిస్తోంది. నలుగురు బ్యాట్స్‌మెన్స్ టోర్నమెంట్‌లో అద్భుతమైన ప్రదర్శన ఇస్తూ గోల్డెన్ బ్యాట్ గెలిచేందుకు దూసుకొస్తున్నారు.

వీరిలో ఇబ్రహీం జద్రాన్ (177 పరుగులు) టామ్ లాథమ్ (173 పరుగులు), బెన్ డకెట్ (165 పరుగులు), శుభ్‌మాన్ గిల్ (147 పరుగులు) టాప్ 4 స్థానాల్లో ఉన్నారు. ఇప్పటివరకు ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ప్రయాణంలో, చాలా మంది బ్యాట్స్‌మెన్స్ సెంచరీల తర్వాత సెంచరీలు చేస్తున్నారు. దీంతో పరుగుల రేసు చాలా ఆసక్తికరంగా మారుతోంది. ఈ టోర్నీలో ఇంత వరకు దాదాపు సగం ప్రయాణాన్ని పూర్తి చేసుకుంది. దీని ఆధారంగా, గోల్డెన్ బ్యాట్ గెలుచుకునే రేసులో నలుగురు బ్యాట్స్‌మెన్స్ ముందుండటం విశేషం. వీరిలో ఇబ్రహీం జద్రాన్ (ఆఫ్ఘనిస్థాన్) 177 పరుగులతో అగ్రస్థానంలో ఉన్నాడు. చాంపియన్‌షిప్‌లో భాగంగా లాహోర్ వేదికగా ఇంగ్లండ్‌తో బుధవారం జరిగిన కీలక మ్యాచ్‌లో ఆఫ్ఘనిస్థాన్ యువ ఓపెనర్ జద్రాన్ 146 బంతుల్లో 12 ఫోర్లు, 6 సిక్సర్ల సాయంతో 177 పరుగులు చేశాడు. ఈ మ్యాచ్‌లో సూపర్ సెంచరీతో అలరించిన జద్రాన్ పలు రికార్డులు సైతం కొల్లగొట్లాడు. ఛాంపియన్స్ ట్రోఫీ చరిత్రలోనే అత్యధిక పరుగులు మిషన్‌గా చరిత్ర సృష్టించాడు. ఇక టామ్ లాథమ్ (న్యూజిలాండ్) 173 పరుగులతో దూసుకుపోతున్నాడు. 2025 ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ సెమీఫైనల్స్‌లో న్యూజిలాండ్ జట్టు తన స్థానాన్ని నిర్ధారించుకుంది. జట్టు స్టార్ బ్యాట్స్‌మన్ టామ్ లాథమ్ ఇందులో భారీ, ప్రత్యేకమైన సహకారాన్ని అందించాడు. ఈ టోర్నమెంట్ తొలి మ్యాచ్‌లోనే లాథమ్ అద్భుతమైన సెంచరీ సాధించాడు. పాకిస్థాన్‌పై సెంచరీ చేసిన తర్వాత, బంగ్లాదేశ్‌తో జరిగిన రెండో మ్యాచ్‌లో లాథమ్ అర్ధశతకం సాధించాడు. ఇప్పటివరకు ఈ టోర్నమెంట్‌లో 2 మ్యాచ్‌ల్లో అత్యధిక పరుగులు (173) చేశాడు.

అతను గోల్డెన్ బ్యాట్ రేసులో ముందున్నాడు. అలాగే ఇంగ్లాండ్ స్టార్ ఓపెనింగ్ బ్యాట్స్‌మన్ బెన్ డకెట్ గత కొంతకాలంగా అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో భారత పర్యటనలో కూడా అతను తన అద్భుతమైన ఫామ్‌ను కొనసాగించాడు. ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో 165 పరుగులు సాధించగలిగాడు. ఈ ఒక్క ఇన్నింగ్స్‌తో బెన్ డకెట్ గోల్డెన్ బ్యాట్ రేసులో తన పేరును చేర్చుకున్నాడు. ఇక భారత క్రికెట్ జట్టు యువ స్టార్ బ్యాట్స్‌మన్ శుభమాన్ గిల్ స్వర్ణ రూపం కనిపిస్తోంది. ఇంగ్లాండ్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో తిరిగి ఫామ్‌ను సాధించిన శుభ్‌మాన్ గిల్ ఛాంపియన్స్ ట్రోఫీలో కూడా అద్భుతంగా రాణిస్తున్నాడు. ఈ టోర్నమెంట్‌లో ఇప్పటివరకు ఆడిన 2 మ్యాచ్‌ల్లో అతను 147 పరుగులు చేశాడు. దీనిలో అతను ఒక సెంచరీ కూడా చేశాడు. గిల్ ఫామ్‌ను పరిశీలిస్తే, ఈ టోర్నమెంట్‌లో గోల్డెన్ బ్యాట్ గెలుచుకునే బలమైన పోటీదారుడు అతనే అని నమ్మవచ్చు.

# ఇంటర్‌నేషనల్ మాస్టర్స్ లీగ్‌లో..

# ఇండియా రెండో విజయం

### మెరిసిన సచిన్, యువరాజ్.. 9 వికెట్ల తేడాతో ఇంగ్లండ్ చిత్తు



**న్యూఢిల్లీ:** ఇంటర్నేషనల్ మాస్టర్స్ లీగ్ టీ20 టోర్నీలో ఇండియా మాస్టర్స్ జట్టు వరుసగా రెండో విజయాన్ని అందుకుంది. ఈ టోర్నీలో భాగంగా బుధవారం ఇంగ్లండ్ మాస్టర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత్ 9 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 132 పరుగులకే పరిమితమైంది. ఇంగ్లండ్ బ్యాటర్లలో డారెన్ మాడీ 25 పరుగులతో టాప్ స్కోరర్గా నిలవగా, టి అంబ్రోస్ (23), స్కోఫీల్డ్ (18), ట్రిమ్లి లెట్(16) రాణించారు. ఇంగ్లండ్ కెప్టెన్ ఇయాన్ మెర్గాన్‌తో సహా మిగిలిన ప్లేయర్లందరూ విఫలమయ్యారు. భారత్ బౌలర్లలో ధవన్ కులకర్ణి అద్భుతమైన ప్రదర్శన కనబరిచాడు. తన నాలుగు ఓవర్ల కోటాలో కులకర్ణి కేవలం 21 పరుగులు మాత్రమే ఇచ్చి 3 వికెట్లు పడగొట్టాడు. అతడితో పాటు, అభిమన్యు మిథున్, నేగి తలా 2 వికెట్లు సాధించారు. అనంతరం 133 పరుగుల లక్ష్యాన్ని భారత్ కేవలం ఒక్క వికెట్ మాత్రమే కోల్పోయి 11.4 ఓవర్లలోనే ఊదిపడేసింది. భారత్ బ్యాటర్లలో గుర్‌క్రీత్ సింగ్ మానన్ (35 బంతుల్లో 10 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 63 నాటౌట్) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అయితే భారత కెప్టెన్ సచిన్ టెండూల్కర్ సైతం మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. సచిన్ క్రీజులో ఉన్నంత సేపు తన ట్రేడ్ మార్క్ షాట్లతో అదరగొట్టాడు. కేవలం 21 బంతులు మాత్రమే ఎదుర్కొన్న లిటిల్ మాస్టర్ 5 ఫోర్లు, 1 సిక్సర్‌తో 34 పరుగులు చేసి ఔటయ్యాడు. అదే విధంగా ఆఖరిలో వచ్చిన యువరాజ్ సింగ్ కూడా తన బ్యాట్‌కు పని చెప్పాడు. యువరాజ్ కేవలం 14 బంతుల్లోనే 4 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 27 పరుగులు చేసి ఆజేయంగా నిలిచాడు. ఇంగ్లండ్ బౌలర్లలో స్కోఫీల్డ్ ఒక్కడే ఓ వికెట్ సాధించాడు. మిగితా బౌలర్లందరూ చేతులేత్తాశారు. ఇక భారత్ తమ తదుపరి మాచ్‌ను మార్చి 1న సౌతాఫ్రికాతో తలపడనుంది.

# టెన్నిస్ టోర్నీలో.. పోరాడి ఓడిన భారత్

### తొలి రౌండ్‌లోనే మానస్, కరణ్, రామ్‌కుమార్ ఔట్



**న్యూఢిల్లీ:** బెంగుళూరు ఏటీపీ టెన్నిస్ టోర్నీలో భారత్ ప్లేయర్లు వైఫల్యం చెందారు. భారత్ ప్లేయర్లు రష్యా, ఆస్ట్రియా, జపాన్‌కు చెందిన ప్లేయర్ల చేతిలో పరాజయం చెందారు. వైల్డ్ కార్డుతో బరిలోకి దిగిన మానస్ ధామ్నె, రామ్‌కుమార్ రామ నాథన్, క్వాలి ఫయర్ హోదాలో అడుగు పెట్టిన కరణ్ సింగ్ బెంగళూరు ఓపెన్ ఏటీపీ-125 చాలెంజర్ టెన్నిస్ టోర్నీలో తొలి రౌండ్‌ను దాటలేకపోయారు. పురుషుల సింగిల్స్ మెయిన్ డ్రా తొలి రౌండ్ మ్యాచ్‌లో మానస్ ధామ్నె 3-6, 6-3, 6-7 (3/7)తో రష్యాకు చెందిన పీటర్ బార్ బిర్యుకోవ్ చేతిలో ఓటమి పాలయ్యాడు. అలాగే భారత్ మరో ప్లేయర్ కరణ్ సింగ్ 4-6, 6-4, 6-7 (3/7)తో ఆస్ట్రియాకు చెందిన జురిజ్ రొడియోనోవ్ చేతిలో పరాజయం చెందాడు. ఇక రామ్‌కుమార్ రామనాథన్ సైతం 6-7 (3/7), 5-7తో జపాన్‌కు చెందిన షింటారో మొచిజుకి చేతిలో పోరాడి ఓడిపోయాడు. అలాగే రొడియోనోవ్‌తో 1 గంట 57 నిమిషాలపాటు జరిగిన మ్యాచ్‌లో కరణ్ 11 ఏస్‌లుసంధించి, 2 డబుల్ ఫాల్ట్‌లు చేశాడు. నిర్ణాయక టైబ్రేక్‌లో కరణ్ ఒత్తిడికి లోను కావడంతో అనూహ్యంగా ఓటమి పాలయ్యాడు. అదేవిధంగా షింటారోతో 1 గంట 48 నిమిషాల పాటు జరిగిన మ్యాచ్‌లో రామ్ 14 ఏస్‌లు సంధించి, ఏడు డబుల్ ఫాల్ట్‌లు చేశాడు.

# విజయంతో ముగించిన భారత్ జట్లు

### అంతర్జాతీయ హాకీ లీగ్‌లో ప్రపంచ నంబర్ 1పై మహిళల సంచలన హ్యాట్రిక్



**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ హాకీ సమాఖ్య (ఎఫ్ఐహెచ్) ప్రొలీగ్ అంచె పోటీలను భారత మహిళల, పురుషుల జట్లు విజయంతో ముగించాయి. భువనేశ్వర్‌లో జరిగిన మ్యాచ్‌లో సలీమా టెటె సారథ్యంలోని భారత మహిళల జట్టు షూటౌట్‌లో 2-1గోల్స్ తేడాతో ప్రస్తుతప్రపంచ చాంపియన్, ఒలింపిక్ చాంపియన్, ప్రపంచ నంబర్వన్ నెదర్లాండ్స్ జట్టును చిత్తుగా ఓడించి హ్యాట్రిక్ విజయాన్ని అందుకుంది. అలాగే హర్మన్‌ప్రీత్ సింగ్ కెప్టెన్సీలోని భారత పురుషుల జట్టు 2-1 గోల్స్ తేడాతో ఇంగ్లండ్ జట్టుపై గెలిచింది. ఇక నెదర్లాండ్స్ మహిళల జట్టుతో జరిగిన మ్యాచ్‌లో 2క్వార్టర్లు ముగిసే సరికి భారత జట్టు 0-2 తో వెనుకబడింది. ఆ తర్వాత 8నిమిషాల వ్యవధిలో టీమిండియా రెండు గోల్స్ చేసి స్కోరును 2-2తో సమంచేసింది. భారత్ తరఫున దీపిక (35వ నిమిషంలో), బల్జీత్ కౌర్ (43వ నిమిషంలో) ఒక్కో గోల్ చేశారు. నెదర్లాండ్స్ జట్టుకు పియెన్ సాండర్స్ (17వ నిమిషంలో), వాన్డెర్ ఫే (28వ నిమిషంలో) ఒక్కో గోల్ అందించారు. నిర్ణీత సమయం ముగిశాక రెండు జట్లు సమంగా నిలువడంతో విజేతను నిర్ణయించేందుకు షూటౌట్ నిర్వహించారు. ఈ షూటౌట్‌లో భారత గోల్‌కీపర్ సవితా పూనియా అడ్డుగోడలా నిలబడి నలుగురు నెదర్లాండ్స్ క్రీడాకారిణుల షాట్లను నిలువరించింది. భారత్ తరఫున దీపిక, ముంతాజ్ సఫల మవ్వగా, బ్యూటీ డుంగ్‌డుంగ్, బల్జీత్ కౌర్ విఫలమయ్యారు.

# ఢిల్లీ క్యాపిటల్స్ సూపర్ విక్టరీ

### మహిళల ప్రీమియర్ లీగ్‌లో 6 వికెట్ల తేడాతో గుజరాత్ జెయింట్స్ ఓటమి

### అదరగొట్టిన షఫాలీ, జోనాసెన్

**న్యూఢిల్లీ:** మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) టి20 క్రికెట్ టోర్నీలో ఢిల్లీ క్యాపిటల్స్ నిలకడైన విజయాలతో దూసుకెళ్తోంది. బెంగుళూరులో జరిగిన పోరులో ఆల్రౌండ్ ప్రదర్శనతో ఢిల్లీ 6 వికెట్ల తేడాతో గుజరాత్ జెయింట్స్‌పై ఘన విజయం సాధించింది. ముందుగా గుజరాత్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 127 పరుగులు చేసింది. భారతి ఫుల్మాలి (29 బంతుల్లో 40 నాటౌట్; 4 ఫోర్లు, 2 సిక్సు) జట్టును ఆదుకుంది. డాటిన్ (24 బంతుల్లో 26; 5 ఫోర్లు) మెరుగ్గా ఆడింది. మరిజాన్ కాప్, శిఖా పాండే, అనాబెల్ సదర్లాండ్ తలా 2 వికెట్లు తీశారు. తర్వాత ఢిల్లీ క్యాపిటల్స్ 15.1 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 131 పరుగులు చేసిగెలిచింది. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ జెస్ జొనాసెన్ (32 బంతుల్లో 61నాటౌట్; 9ఫోర్లు, 2 సిక్సు), షఫాలీ వర్మ (27 బంతుల్లో 44; 5 ఫోర్లు,3సిక్సులు) చెలరేగారు. మొదట బ్యాటింగ్‌కు దిగినగుజరాత్ బ్యాటర్లు మూకుమ్మడిగా చేతులెత్తేశారు. నాలుగో ఓవర్లో హర్లీన్ (5), లిచ్ ఫీల్డ్ (0)లను ఔట్ చేసిన మరిజాన్ కాప్ దెబ్బ తీసింది. మరుసటి ఓవర్లో శిఖాపాండే వరుస బంతుల్లో బెథ్ మూని(10), కాశ్వీ గౌతమ్ (0)లను ఔట్ చేయడంతో 20 పరుగులకే 4 కీలక వికెట్లను కోల్పోయింది. కాసేపటికి కెప్టెన్ ఆష్లీ గార్డనర్ (3), డియాండ్ర డాటిన్‌లు స్వల్ప వ్యవధిలో నిష్క్రమించడంతో 60/6వద్ద గుజరాత్ కుదేలైంది. ఈదశలో లోయర్‌ఆర్డర్ బ్యాటర్ భారతి, తనూజ (16)7వ వికెట్‌కు 51 పరుగులు జోడించడంతో స్కోరు100దాటింది. సులువైనలక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన ఢిల్లీ ఆరంభంలోనే కెప్టెన్ మెగ్లానింగ్ (3) వికెట్‌ను కోల్పోయింది. షఫాలీ జోరుకు గార్డనర్ అడ్డుకట్ట వేయగా, జెమీమా (5),అనాబెల్(1) స్వల్ప వ్యవధిలో నిష్క్రమించినా, 26 బంతుల్లో ఫిఫ్టీ పూర్తిచేసుకున్న జొనాసెన్ మిగతా లాంఛనాన్ని చకచకా పూర్తిచేసింది.





# టాప్ 10 బిలియనీర్ మహిళలు వీరే!



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:** ఒకప్పుడు మహిళలు వంటగదికే పరిమితమయ్యేవారు, కానీ కాలం మారుతున్న కొద్దీ మహిళలు అన్ని రంగాలలో ప్రత్యే కతను చాటుకుంటున్నారు. అలాగే విజయం కూడా సాధిస్తున్నారు. సిటీ ఇండెక్స్ అధ్యయనం ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా అత్యధిక మహిళా బిలియనీర్లు ఉన్న ఐదవ దేశం భారతదేశం. స్వయంనిర్మిత బిలియనీర్లలో భారతదేశం ప్రపంచవ్యాప్తంగా మూడవ స్థానంలో ఉంది. జనవరి 2025 ఫోర్బ్స్ రియల్ టైమ్ బిలియనీర్ల లిస్ట్ ప్రకారం, భారతదేశంలోని టాప్ 10 ధనవంతులైన మహిళలు విభిన్న నేపథ్యాలు ఇంకా పరిశ్రమలలో ముందు న్నారు. వైద్యం, సాంకేతికత, రిటైల్ ఇంకా ఇంజినీరింగ్ వంటి రంగాలలో మహిళలు కీలక పాత్రలు పోషిస్తున్నారు. భారత దేశంలోని అత్యంత ధనవంతులైన మహిళల లిస్టులో సావిత్రి జిందాల్ అగ్రస్థానంలో ఉన్నారు. ఆమె నికర విలువ 34.3 బిలియన్ డాలర్లు. 2005లో ఆమె భర్త మరణించిన తర్వాత ఆమె ఒపి జిందాల్ గ్రూప్‌ను వారసత్వంగా పొందింది. ఝున్‌ఝున్‌వాలా నికర విలువ 8 బిలియన్ డాలర్లు. ఆమె రెండవ స్థానం లో ఉన్నారు. ఆమె సంపద 2022లో ఆమె దివంగత భర్త రాకేష్ ఝున్ ఝున్ వాలా విస్తృతమైన పోర్ట్‌ఫోలియో నుండి వచ్చింది. రేణుక జగ్తియాని రేణుకా జగ్తియాని 5.6 బిలియన్ డాలర్ల నికర విలువతో మూడో స్థానంలో ఉన్నారు. యుఎఇకి చెందిన ల్యాండ్‌మార్క్ గ్రూప్ ఛైర్మన్ అండ్ సిఇఒ, ఆమె రిటైల్ అండ్ హాస్పిటాలిటీ వ్యాపారాలను ప్రపంచవ్యాప్తం గా కొత్త మార్కెట్లకు విస్తరించింది. వినోద్ గుప్తా వినోద్ గుప్తా నికర విలువ 4.7 బిలియన్ డాలర్లు. అతను తన కుమారుడు అనిల్ రాయ్ గుప్తాతో కలిసి హావెల్స్‌ను కూడా నిర్వహిస్తున్నాడు. ఈ కంపెనీ 50కి పైగా దేశాలలో కార్యకలా పాలు నిర్వహిస్తుంది. వివిధ రకాల విద్యుత్ ఉత్పత్తు లను అందిస్తుంది. గోద్రేజ్ కుటుంబంలో భాగం గా స్మితా కృష్ణగోద్రేజ్ నికర విలువ 3.5 బిలియన్ డాలర్లు. గోద్రేజ్ గ్రూప్‌లో 20శాతం వాటా కూడా ఉంది. కిరణ్ మజుందార్ షా ఈమె 1978లో బయోకాన్‌ను స్థాపించారు, ఆమె నికర విలువ 3.4 బిలియన్ డాలర్లు. ఆమె నాయకత్వం బయో కాన్‌ను ఫార్మా స్యూటికల్ పరిశ్రమలో ప్రపంచ లీడర్గా చేసింది. రాధా వెంబు రాధా వెంబు 3.2 బిలియన్ డాలర్ల నికర విలువతో జోహో కార్పొరేషన్‌ను స్థాపించారు.

# బంగారం కొనుగోళ్లలో కొత్త ట్రెండ్..



**ముంబై, ఫిబ్రవరి 26:** భారతదేశంలో బంగారు ఆభరణాలకు డిమాండ్ గత మూడేళ్లుగా క్రమంగా తగ్గుతోంది. 2021లో 610 టన్నుల బంగారం కొనుగోలు జరిగింది. ఇది 2022లో 600 టన్నులకు, 2023లో 575టన్నులకు, ఇప్పుడు 2024లో 563 టన్నులకు పడిపోయిందని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. అంటే 2022తో పోలిస్తే రికార్డు స్థాయిలో 7శాతం తగ్గుదలను గమ నించవచ్చు. దీనికి అతిపెద్ద కారణం బంగారం ధరలో భారీ పెరుగుదల. 2024లో బంగారం ధర 15శాతం పెరిగింది. దీని వలన సామాన్యులకు నగలు కొనడం అనేది ఖరీదైనదిగా మారింది. అలాగే, మొత్తం ధరలో 10 -25శాతం వరకు మేకింగ్ ఛార్జీలు తారెత్తిస్తున్నాయి. ఇవి కూడా జనా లు వీటిపై అనాసక్తి చూపడానికి ప్రధాన కారకంగా మారుతున్నాయి. అదనంగా, కొత్త తరం ఇప్పుడు బంగారాన్ని కుటుంబ వారసత్వ సంపదగా కాకుండా పెట్టుబడి కోణం నుండి మాత్రమే చూడటం ప్రారం భించింది. బంగారం కొనుగోలు బలహీనపడుతోంది. బంగారు కడ్డీలు, కాయిన్‌లకు డిమాండ్ పెద్దగా హెచ్చుతగ్గులకు గురి కాలేదు. కానీ బంగారు ఇటిఎఫ్‌లతో పోలిస్తే అవి బలహీనపడుతున్నాయి. 2021లో 186 టన్నుల బంగారు కడ్డీలు, కాయిన్ల కొనుగోలుజరిగింది. ఇది 2022 నాటికి 173 టన్ను లకు తగ్గింది. అయితే, 2023లో అది 185 టన్ను లకు పెరిగింది. 2024లో అది 239 టన్నులకు చేరు కుంది. అయితే, ఇది స్వల్పకాలిక ధోరణి అని నిపుణులు భావిస్తున్నారు. దీనికి భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు కూడా కారణమవుతున్నాయి. మొత్తానికి బంగారం ధరలు పెరుగుతున్నాయి. బంగారంతో పోలిస్తే బంగారు ఇటిఎఫ్‌లు కొనడానికి, అమ్మడానికి సులభంగా, సౌకర్యవంతంగా ఉండటం వల్ల కూడా ఈపెరుగుదల నమోదయ్యి ఉండవచ్చు.

# వారానికి 47 గంటల పని చాలు: క్యాప్ జెమిని

**ముంబై, ఫిబ్రవరి 26:** చాలా కాలంగా దేశంలోని కార్పొరేట్ ప్రపంచంలో వర్క్ లైఫ్ బ్యాలెన్స్ అనే అంశంపై పెద్ద చర్చ కొనసాగుతోంది. ప్రధానంగా ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుల్లో ఒకరైన నారాయణమూర్తి వారానికి 70 గంటలు పనిచేయాలని సూచించటం, తర్వాత ఎల్ అండ్ టి ఛైర్మన్ 90 గంటలు పనిచేయాలనటంతో దీనిపై దేశవ్యాప్తంగా పెద్ద చర్చ కొనసాగిన సంగతి తెలిసిందే. దేశవ్యాప్తంగా కార్పొరేట్ కంపెనీల ఉన్నత స్థాయి సిబ్బంది లేదా వ్యక్తులు ఎక్కువ గంటల పాటు పని గురించి కామెంట్స్ చేస్తున్న సమయంలో క్యాప్ జెమినీ సీఈవో అశ్విన్ యార్డి దీనిపై స్పందించారు. వారానికి నలభైఏడున్నర గంటల పాటు వర్క్ సరిపోతుం దని పేర్కొన్నారు. ఇదే క్రమంలో ఉద్యోగులకు వారాంతంలో కంపెనీలు పనికి సంబంధించిన ఎలాంటి వర్క్ ఇ-మెయిల్స్ కూడా పంపకూడదని అభిప్రాయ పడ్డారు. తాము రోజుకు తొమ్మిది గంటల చొప్పున వారానికి ఐదు రోజులు మాత్రమే పనిని కలిగి ఉన్నట్లు నాస్కామ్ టెక్నాలజీ అండ్ లీడర్షిప్ ఫోరమ్ సమావేశంలో పేర్కొన్నారు. వాస్తవా నికి ఉద్యోగులు ఎన్ని గంటలు పనిచేయటం ఉత్తమంగా అడిగిన ప్రశ్నకు ఇలా బదులిచ్చారు. ఉద్యోగులకు వారాంతంలో సెలవు ఉన్నప్పుడు పనికి సంబంధించిన మెయిల్స్ పంపటాన్ని పూర్తిగా నిలిపివేయాలని అన్నారు. అయితే ఇదే పద్ధతిని తాను దాదాపు 4 ఏళ్లుగా ఫాలో అవుతున్నానని పేర్కొన్నారు. తాను గడచిన నాలుగేళ్లుగా వారాంతం సెలవు సమయంలో ఆఫీసు నుంచి ఉద్యోగులకు పనికి సంబంధించిన మెయిల్స్ పంపకూడదనే పాలసీని పెట్టుకుని దానిని విధిగా పాటిస్తున్నానని స్పష్టం చేశారు. ఎస్కలేషన్ మెయిల్ వచ్చినప్పటికీ దానిని వారాంతంలో పరిష్కరించలేనప్పుడు ఉద్యోగికి పంపించటంలో ఎలాంటి అర్థం లేదని ఆయన అన్నారు. అయితే తాను అప్పుడప్పుడు వారాం తంలో పని చేస్తానని, కానీ ఇది తన ఉద్యోగు లకు తప్పనిసరిగా వర్తించదని సీఈవో యార్డి అన్నారు. అనవసరమైన ఒత్తిడిని నివారించడానికి తాను వారికి ఇ-మెయిల్ పంపకూడదని ప్రయ త్నించానని, వారాంతంలో పని చేయలేమని తెలిసిన ఉద్యోగికి "దుఃఖం" ఇవ్వడంలో అర్థంలేదని పేర్కొన్నారు. ఐటీఉద్యోగుల జనాభా వివరా లను దృష్టిలో ఉంచుకుని సంస్థలు యువ ఉద్యోగుల అంచనాలకు అనుగుణంగా మారడం చాలా ముఖ్యం అని యార్డి అన్నారు. క్యాప్‌జెమినీ త్రైమాసిక ప్రమోషన్స్, ఆరు వారాల ఉద్యోగుల సర్వేలు, ఉద్యోగుల కెరీర్ మార్గాలను రూపొందిస్తోందని పేర్కొన్నారు.









Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.